RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న   కరీంనగర్   సంపుటి : 17   సంచిక : 85   శనివారం , జూలై 12 , 2025 ,   పేజీలు -20   వెల : 5/-

కర్నాటక ప్రభుత్వం

## కీలక నిర్ణయం

**బెంగళూరు,జులై 11 :** కర్ణాటక ప్రభుత్వం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. కర్ణాటక పబ్లిక్ స్కూల్స్ సహా ప్రభుత్వ పాఠశాలల్లో లోయర్ కిండర్ గార్టెన్ ప్రీ-యూనివర్శిటీ- కోర్సు వరకు చదువుతున్న విద్యార్థు లకు ఉచిత బస్సు సర్వీసును ప్రకటించింది. ఉప ముఖ్యమంత్రి శివకుమార్ ఉచిత బస్సుపై ప్రకటన చేశారు.

మారుమూల, వెనుక బడిన ప్రాంతాల పిల్లలకు ప్రయాణ ఖర్చులను తగ్గించడం, పాఠశాల హాజరును పెంచడం లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. సమయపాలన, మొత్తం విద్యా పనితీరును మెరుగుపరుస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తుందని చెప్పారు.




హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం

## సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుక లకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం

మిగతా 2లో...

యూనివర్సిటీల్లో పెత్తనానికి

## కేంద్రం యత్నం

- రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** హెచ్‌సీయూ పీహెచ్ డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు.

మిగతా 2లో...



## బిసి రిజర్వషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం

మిగతా 2లో...



## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

- పార్టీకి రాజీనామాను ఆమోదిస్తూ నడ్డా ఆదేశాలు

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భాజపా అధిష్ఠానం ఆమోదించింది. జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు రాజాసింగ్

మిగతా 2లో...

ప్రశాంతవాతావరణంలో

## బోనాలు

- ఉజ్జయిని బోనాలపై తలసాని సమీక్ష
- 13న సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** ఆదివారం జరిగే ఉజ్జయిని మహంకాళి బోనాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. భక్తులు కూడా సహకరించి బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. శుక్రవారం మహంకాళి ఆలయ పరిసరాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవారికి ఒడి బియ్యం పోసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయ పరిసరాలు కోలాహలంగా మారాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మీడియాతో మాట్లాడుతూ.. బోనాల ఉత్సవాలు మన అందరి పండుగ. గొప్పగా చేసుకుందాం.

మిగతా 2లో...



## హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి

- 42శాతం బిసి రిజర్వేషన్లతో సామాజనిక న్యాయం
- దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది
- రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ప్రశంసలు

వివరాలు 2లో

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

- రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో

మిగతా 2లో...

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

- కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్



**తిరుమల,తెలంగాణ పత్రిక :** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల

మిగతా 2లో...

మరోమారు కాళేశ్వరం

## కమిషన్ ముందుకు హరీష్ రావు

- కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పలతడక
- విమర్శలు గుప్పించిన మాజీమంత్రి



**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి

మిగతా 2లో...



మాదంతా

## టీమ్ వర్క్

అంతా కలసి ముందుకు సాగుతున్నాం: భట్టి

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** తెలంగాణలో సమర్థంగా ప్రభుత్వ పనితీరు ఉందని, పథకాల అమలు సాగుతోందని తెలంగాణ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సిఎం రేవంత్ సహా మంత్రులంతా టీమ్ వర్క్ చేస్తున్నారని అన్నారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. భారత రాష్ట్ర సమితి నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం. సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి

మిగతా 2లో...



## ఢిల్లీలో వరుసగా రెండోరోజూ ప్రకంపనలు

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది. శుక్రవారం ఢిల్లీ ఎన్‌సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో

మిగతా 2లో...



సత్ఫలితాలు ఇచ్చిన

## బడిబాట

- ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ హర్షం

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బడిబాట కార్యక్రమం సత్ఫలితాన్ని ఇచ్చింది. ఎందరో పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. వివిధ తరగతుల్లో మొత్తం 3.68 లక్షల మంది విద్యార్థులు సర్కారు

మిగతా 2లో...



## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

- హామీని అమలు చేస్తున్న ప్రభుత్వం మాది: పొన్నం

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు- బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. భాజపా బలహీన వర్గాలకు

మిగతా 2లో...

బిసి బిల్లుతో

## కవితకు ఏం సంబంధం

- ఆమె క్రెడిట్ కొట్టే ప్రయత్న మేందో
- ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం



**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు.. బీసీ బిల్లుకు ఏం సంబంధమని ప్రభుత్వ వీప్ ఆది శ్రీనివాస్ సందేహం వ్యక్తం చేశారు. ఈ బిల్లు ఆమోదం పొందడంపై ఆమె హడావుడి చేస్తుందంటూ మండిపడ్డారు. బీసీ బిల్లును సైతం కవిత హైజాక్ చేస్తుందని ఆరోపించారు. అయినా ఈ బిల్లు ఆమోదం పొందడంలో నీ పాత్ర ఏమిటంటూ కల్వకుంట్ల కవితను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. బీసీలపై మొసలి కన్నీరు కార్చడం మానేయాలంటూ ఆమెకు ఆది శ్రీనివాస్ హితవు పలికారు. లేని రంగులు పూసుకుంటే ప్రజలు

మిగతా 2లో...

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



(మొదటి పేజీ తరువాయి)

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం

అయిందని.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నాం.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ-ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

కవిత మాట్లాడా రు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీని కోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందుకు ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంత కుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళు ల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

## బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లపై రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు.కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నారు. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు-కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్లు- చెప్పారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా ఆమోదం

రాజీనామాను ఆమోదించామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటన విడుదల చేశారు. భాజపా రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక విషయంలో అలిగిన రాజాసింగ్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ అందజేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు తనను అనుమతించలేదని, అందుకే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామాను తాజాగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవి సంబంధించిన విషయంలో నొచ్చుకున్న ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఆ సమయంలో రాజాసింగ్ తన రాజీనామా లేఖను రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అందజేశారు. లేఖను స్పీకర్ కు పంపించాలని కూడా సూచించారు. తెలంగాణ బీజేపీలో చాలా లోపాలు ఉన్నాయని.. కొంతకాలం పార్టీలో ఎదగకుండా చేస్తున్నారని ఆయన ఆ సమయంలో వ్యాఖ్యానించారు. అలాగే కొందరు పార్టీ ప్రగతికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తనకు మద్దతు ప్రకటించిన మున్సిపల్ కౌన్సిల్ మెంబర్లను బెదిరించారని ఆయన అప్పట్లో ఆరోపించారు. తనను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేయనివ్వలేదని.. ప్రెసిడెంట్ ను ఎవరిని చేయాలో ముందే నిర్ణయించుకున్నప్పుడు ఎన్నికలు ఎందుకు..? అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు.

## ప్రశాంతవాతావరణంలో బోనాలు

బోనాల సందర్భంగా ఎంతో చరిత్ర కలిగిన మహంకాళి అమ్మవారి దర్శనం, బోనాలు సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటు-న్నాం. 13న తెల్లవారుజాము 3 గంటల నుంచే బోనాలు సమర్పించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు- చేశాం. భక్తులు క్యూ లైన్లలో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకున్నాం. శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా సీసీ కెమెరాలను ఏర్పాటు- చేయడమే కాకుండా, వివిధ ప్రాంతాల నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పిస్తున్నాం. భక్తులకు తాగునీరు అందించేందుకు జీహెచ్ఎంసీ వాటర్ వర్క్స్ అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారని చెప్పారు. ఉజ్జయిని మహంకాళి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆమె పాల్గొన్నారు. బోనాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన తలసాని.. మాజీ ఎమ్మెల్యే ప్రసూనతో మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కాసేపు సరదాగా మాట్లాడారు. సికింద్రాబాద్ మహంకాళి బోనాల జాతరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ మహంకాళి ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. వాహనదారులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు ట్రాఫిక్ పోలీసులు. ట్రాఫిక్ పోలీసులు సూచించిన మార్గంలోనే వాహనదారులు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు పోలీసులు. జులై 13న సీఎం రేవంత్ రెడ్డి మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం పక్షాన జిల్లా కలెక్టర్,దేవాదాయ శాఖ,పోలీస్ , జీహెచ్ ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు- చేసిన ప్రజల సహకారం అవసరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా భక్తులకు ఏర్పాట్లు- చేశామన్నారు. లష్కర్ బోనాలు చారిత్రాత్మక మైనవని చెప్పారు. ప్రజల మంచికోరకు అమ్మవారి ఆశీర్వాదం ఉండాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బోనాల పండగ సందడి కొనసాగుతోంది..రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండగ వైభవంగా జరుపుకుంటారు. ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో బోనాల పండగ తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా జరుపుకుంటారు. నెలరోజుల పాటు- జరిగే ఈ ఉత్సవాలతో నగరంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంటు-ంది. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం జులై 13 నుంచి 15 వరకు సికింద్రాబాద్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలతో పాటు- వైన్స్ లు కూడా క్లోజ్ చేయాలని ఆదేశించారు.

## యూనివర్సిటీల్లో పెత్తనానికి..

రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్సిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్సిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ-సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటుం-బాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్సిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఎఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం దళితులు మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబెడ్ చర్యలే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుశీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్టే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- ఆయన వ్యాఖ్యానించారు.

## హామీని నిలబెట్టుకున్న నేత రేవంత్ రెడ్డి

**42శాతం బిసి రిజర్వేషన్లతో సామాజిక న్యాయం**

**దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది - రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ప్రశంసలు**



**ఖమ్మం,జులై 11:**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకున్న నాయకుడిగా నిలిచారని రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి అన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసలతో ముంచెత్తారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని, సామాజికంగా గొప్ప మార్పునకు నాంది అని అభివర్ణించారు. అలాగే, ఇవ్వాళ నాకు చాలా గర్వంగా ఉంది. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తోంది. రాష్ట్ర ప్రజలందరికీ గర్వపడే రోజులు ఇవని రేణుక పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయం సాధ్యమవుతోందని తెలిపారు. ఎవరెవరో మాటలు చెప్పారు కానీ.. చేసి చూపించింది మాత్రం సీఎం రేవంత్ రెడ్డి అంటూ ఆమె స్పష్టం చేశారు. గురువారం జరిగిన కేబినెట్ తీసుకున్న 42శాతం బీసీ రిజర్వేషన్ నిర్ణయం వల్ల వారికి రాజకీయాల్లోనే కాకుండా.. ఉద్యోగాల్లోనూ మెరుగైన అవకాశాలు లభించనున్నాయని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఒక్క సంతకంతో మహిళల జీవితాలను మార్చారు. ఆయన తీసుకున్న నిర్ణయాలతో భర్తలు కూడా గౌరవం చూపించారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హయంలో బీసీలకు చరిత్ర సృష్టించే నిర్ణయం తీసుకున్నారు. 42 శాతం రిజర్వేషన్ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. నాకు దేశవ్యాప్తంగా మెసేజ్‌లు వస్తున్నాయి. ప్రజలు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు. న్యాయం చేయగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రేణుకా చౌదరి అన్నారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీపై ఆమె విమర్శలు గుప్పించారు. వాళ్ళ పూటకోసారి పార్టీ పేరు మారుస్తుంటారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుందాలి.. ఎందుకంటే వాళ్లు అలాగే ఉన్నప్పుడే మేము అధికారంలో ఉంటాం. బీఆర్ఎస్‌లో గ్రూపులు ఉన్నాయి. ఎమ్మెల్సీ కవిత గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని వ్యాఖ్యానించారు. ఇన్ని సంవత్సరాలు నాయకులు చెప్పినవి సొల్లు కబుర్లే.. కానీ ఇప్పుడు రాష్ట్రానికి అసలైన సీఎం లభించడమే గొప్ప విషయం. రేవంత్ రెడ్డి చేసిన నిర్ణయం దేశానికి మార్గం చూపుతుంది. చేతి గుర్తు అన్నది దేశాన్ని ముందుకు నడిపే సత్తా ఉన్న చిహ్నం అని అన్నారు.

## టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్తులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమతస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని.. తెలంగాణ రాష్ట్రంలో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు.

## సత్ఫలితాలు ఇచ్చిన

బదులిచ్చారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'మన తెలంగాణ'తో పాటు- వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలను జత చేసి ఆయన ఎక్స్ వేదికగా తన సంతోషాన్ని తెలియజేశారు. పదేళ్ల చీకట్లను పారదోలి... ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోచ్ఛారణలతో పవిత్రతను సంతరించుకున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్దలవుతున్నాయి. పాఠశాలల్లో కనిపిస్తోన్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్ గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం.

## మాదంతా టీమ్ వర్క్

పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ- పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీ-వల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం

వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నాం. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు- డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశాం. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదు. కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుంది. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయి.

ఢిల్లీలో వరుసగా రెండోరోజూ ప్రకంపనలు

న్యూఢిల్లీ,జులై 11(ఆర్‌ఎన్‌ఎ):ఢిల్లీలో మరోసారి భూకంపం వచ్చింది.శుక్రవారం ఢిల్లీ ఎన్ సీఆర్ లో భూప్రకంపనలు సంభవించాయి. దీంతో జనం ఇండ్లలోంచి బయటికి పరుగులు పెట్టారు. భూకంప హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా 10 కిలోమీటర్ల లోతులో సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనాలను భయభ్రాంతులకు గురి చేసింది.ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివాని, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు-అధికారులు అంచనా వేశారు.

## ఢిల్లీలో వరుసగా రెండోరోజూ ప్రకంపనలు



సంభవించిందని నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ (ఎన్‌సీఎస్) తెలిపింది. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.ఈ వారంలో ఈ ప్రాంతాన్ని తాకిన రెండవ భూకంపం ఇది. గురువారం కూడా దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం జనాలను భయభ్రాంతులకు గురి చేసింది.ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గురుగ్రామ్, భివాని, ఝజ్జర్, బహదూర్‌గఢ్ సహా అనేక నగరాల్లో భూకంప ప్రకంపనలు సంభవించాయి. భూకంపం హర్యానాలోని ఝజ్జర్ కేంద్రంగా భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.1గా నమోదైనట్లు- అధికారులు అంచనా వేశారు.

## బిసి బిల్లుతో కవితకు ఏం సంబంధం



నమ్ముతారనేది వారి భ్రమని వ్యంగ్యంగా అన్నారు. కవిత పై డియర్ డాడీ అంటూ ఒక లేఖ రాసింది.. డాడీ మీరు ఇంటికి పరిమితం అయ్యారని కవిత అంటు-ందని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆది శ్రీనివాస్ శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందడం ద్వారా బీసీలు అందరూ సంబరపడి పండగ చేసుకుంటు-ంటే కవిత ఏదో కష్టపడినట్లు-గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం పొందడం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన జరిగిందని గుర్తు చేశారు. ఆర్డినెన్స్ తీసుకు రావడం బీసీల విజయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లోని బీసీ నేతలంతా.. కాంగ్రెస్ పార్టీని అభినందించాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు- ఆయన మంత్రి వర్గం కష్ట పడుతుందన్నారు.ప్రతిపక్ష నేతగా ఉండి కూడా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని గతంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం నెరవేరుస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బీసీ సంఘాలన్నీ మద్దతుగా ఉంటాయని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన బిల్లు.. కేబినెట్‌లో ఆమోదం పొందిన జులై 10వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు అని ఆది శ్రీనివాస్ అభివర్ణించారు. అలాగే రాష్ట్రంలో శాస్త్రీయంగా కుల గణన జరిగిందన్నారు. బీసీ బిడ్డ కాకపోయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆ యా వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతున్నారని ప్రశంసించారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీ క్యాంపెనర్‌గా పని చేస్తున్నారన్నారు. ఈ బిల్లును అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి సైతం పంపించామని గుర్తు చేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉంటే.. దానిని 21 శాతానికి దింపిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే చెల్లిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

## మరోమారు కాళేశ్వరం కమిషన్

సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్ల పంపిణీ చేయాలని అప్పుడే అడిగామని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశ్వత ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీకే ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు.సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీని కలిశారని చెప్పుకొచ్చారు. మాజీ మంత్రి హరీశ్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణాజలాలని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీల చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టులను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మిడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రప్రభుత్వాన్ని తప్పబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

# పేదవారి కళను నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

■ మంత్రి ధనసరి సీతక్క





**ఏటూరునాగారం(ములుగు) జులై11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.
శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని తెలిపారు.
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపిడిఓ రామకృష్ణ, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

■ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ టౌన్,రాపాక శంకర్, జూలై11(తెలంగాణ పత్రిక):** పచ్చదనంతోనే పర్యావరణాన్ని పరిరక్షించడం సాధ్యపడుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ట్యాంక్ బండ్(చెరువు గట్టు), మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తనాజీ వాకడేతో కలిసి ఆయన మొక్కలు నాటి నీరు పోశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతున్నదని, దీని ప్రభావం ప్రజల ఆరోగ్యంపై పడకుండా విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనాన్ని పెంచడం ద్వారానే కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.ప్రకృతి రక్షణతోనే మానవాళికి మనుగడ అని, వీటి పరిరక్షణ ప్రజల జీవన విధానం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్, అటవీశాఖ రేంజర్ బుర్ర లత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వరలక్ష్మి,ఎంపీవో శ్రీధర్, ఉప తహసీల్దార్ టి.సమ్మయ్య, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ ప్రీతి,మానకొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్,
ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి నరేశ్, బండి మల్లేశం,రామిడి తిరుపతి, కోంద్ర సురేష్, ఎండీ ఇర్ఫాన్, మడుపు ప్రేమ్ కుమార్, చెలిగంటి సంపత్, కనకం కుమార్, సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక "పోరు" పై కాంగ్రెస్ ఫోకస్ మోగనున్న ఎన్నికల నగారా



**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక పోరుకు ఎన్నికల నగారా మోగనున్న నేపథ్యంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లను అమలు చేయాలనీ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించడమే ఇందుకు నిదర్శనం. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల బహుజన సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ స్థానిక ఎన్నికల్లో వందకు వంద శాతం సీట్లను కైవసం చేసుకోవాలనే సంకల్పంతో అధికార కాంగ్రెసు పార్టీ స్థానిక సమరానికి సమాయాత్త%శీ% అవుతూ సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయాలని అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు, 614 మండల పరిషత్తులు, 33 జిల్లా పరిషత్తులుండగా గత ఏడాదిన్నర నుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. బీసీ కులగణన, ఎస్సి వర్గీకరణ వలన ఆలస్యమవుతున్నదని అధికార పార్టీ చెబుతుండడం ఒక కారణంకాగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెడుతూనే సీయం రేవంత్ సర్కార్ ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాల అమలును పార్టీ క్యాడర్ గ్రామస్థాయిలో ప్రచారం చేయడం లేదని ఆశించిన ఫలితాలు ప్రజలనుండి రావడం లేదన్న భావనకు వచ్చిన కాంగ్రెసు హైకమాండ్ పార్టీని సంస్థాగతంగా బలోపేతంపై దృష్టి సారించి నూతన కమిటీల ఎన్నిక ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. జులై నెలాకరు లోగా గ్రామ, మండల, నియోజకవర్గ జిల్లా, పార్టీ అన్ని అనుబంధ సంఘాలను పటిష్టం చేసి ఆయా కమిటీల ద్వారా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో పాటు, ఏడాది పాలనలో 58 వేల కొలవుల భర్తీ, పేదలకు సన్నబియ్యం పథకం, కొత్త రేషన్ కార్డులు, రైతు బుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 5 వందల బోనస్ దేశంలోని ఏ రాష్ట్రం చేయని
సాహసం తెలంగాణ కాంగ్రెసు ప్రభుత్వం బీసి కులగణను చేపట్టి అసెంబ్లీలో ఆమోదించడం ఎస్సి వర్గీకరణ బిల్లును సైతం ప్రవేశపెట్టడం లాంటివి, అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని నూతన కమిటీల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక పోరుకు సిద్ధం కావాలనే సంకేతాలను పార్టీ క్యాడర్ కు ఇప్పటికే ఇచ్చింది.గ్రామ, మండల కమిటి అధ్యక్షులకు ఐదుగురి పేర్లను పరిశీలించాలని, నియోజకవర్గ బ్లాక్, జిల్లా అధ్యక్షుల నియామకానికి మూడు పేర్లను సూచించాలని పరిశీలకులను హైకమాండ్ ఆదేశించింది. స్థానిక ఎన్నికలతో పాటు, పార్టీ సంస్థాగత ఎన్నికల్లో సైతం బీసి లకు 42 శాతం పదవులను కట్టబెట్టాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సైతం అవకాశాలు కల్పించాలని భావించి ఆ దిశగా పార్టీ నూతన కమిటీల ఎన్నిక ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేవిధంగా పార్టీ క్యాడర్ ను సమాతుల్యం చేస్తూనే పథకాల అమలును అధికారులు సైతం నిర్లక్ష్యం చేయకూడదని, సియం ఇప్పటికే మంత్రులకు, ఎం.ఎల్.ఏ లను సైతం ఆదేశించారు. మొదటగా పార్టీ గుర్తులతో జరగాల్సిన ఎం.పి.టి.సి, జడ్.పి.టి.సి ఎన్నికలను నిర్వహించాలని మెజారిటీ సీట్లను కైవసం చేసుకొని పంచాయతీ ఎన్నికలకు పావాలని ప్రభుత్వం భావిస్తుంది.ఇందులో భాగంగానే ఇటీవల రాష్టంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం వేగగవంతం చేసించింది. త్వరలోనేనూతన రేషన్ కార్డులను పంచనుంది. స్థానిక ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు విషయంలో న్యాయ పరమైన చిక్కులు లేకుండా 2018 లో గత బి అర్ ఎస్ పంచాయతీ రాజ్ ఆర్డినేన్స్ ను సవరించనుంది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇప్పటికే ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసేందే. కాగా రేవంత్ సర్కార్ ఈ నెల 10 న జరిగిన మంత్రి వర్గంలో బీసీ లకు 42 శాతం ఆమోదించడం ఎలాగైనా దీని అమలుకు శ్రీకారం చుట్టడంతో బహుజన వర్గాలు హర్షిస్తున్నాయి.సోమిడీ ఆంజన్ రావు
సీనియర్ జర్నలిస్ట్ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు

# కాంగ్రెస్ పార్టీ తో సామాజిక న్యాయం



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జులై 11 :** తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబురాలు నిర్వహించారు.స్థానిక ఇందిరా భవన్ లో టపాసులు పేల్చి, నినాదాలు చేస్తూ, ఇందిరా భవన్ నుండి స్థానిక తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీ గా తరలివెళ్ళి సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం తోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని,ఎన్నికల ప్రణాళిక లో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర పైకి తీసుకు వచ్చామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతో పాటు శాసన మండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపినారు.బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారనీ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు 9 వ షెడ్యూల్ లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రం పై ఉండగా, చలనం లేదు.ఏ బిల్లు పై అయినా మూడు నెలల్లోపు నిర్ణయం చెప్పాలనీ సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పిన నేటికి కేంద్ర ప్రభుత్వం తన వైఖరి ప్రకటించలేదన్నారు.చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కృషి చేయాలి.బీసీ రిజర్వేషన్ పెంపు పైభారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుంది.రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించేలా ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదు అని స్పష్టం చేశారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు కాగా, తెలంగాన రాష్ట్ర ఏర్పాటు అనంతరం 22 శాతం కుదించబడింది.గత ప్రభుత్వం జగిత్యాల మండల పరిషత్ అధ్యక్ష పదవి బలహీన వర్గాలకు కేటాయించినా చట్టంలోని సాంకేతిక లోపాలు సవరించలేదు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, చట్టంలో మార్పులు చేసి,
బలహీన పార్టీ హక్కులు కాపాడామని స్పష్టం చేశారు.ప్రపంచంలో అగ్రగామిగా నిలువడానికి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగమీ కారణం.
రాజ్యాంగ విలువలను కాపాడినవారే నిజమైన భారత పౌరులు.రాజ్యాంగాన్ని కాపాడితేనే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది.బలహీన వర్గాల ప్రజలకు జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టామని,బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కట్టుబడి ఉన్నామని, రాహుల్ గాంధీ
ఆలోచన విధానం అందరికీ ఆదర్శం.బీసీ లకు
42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆటంకాలు సృష్టిస్తే బలహీన వర్గాల ద్రోహి గా మిగిలి పోతారు.సామాజిక న్యాయం సాధన దిశగా నా వంతు గా కృషి చేస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# కెవిపిఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా శివకుమార్



**సంగారెడ్డి జూలై 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం.** కుల వ్యతిరేక పోరాట సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా సంగారెడ్డి పట్టణం అస్తాబల్ కూ చెందిన శివకుమార్ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు స్కైలాబ్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డిలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. శివకుమార్ మాట్లాడుతూ తనను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షునిగా నియమించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నా యొక్క పదవి అధ్యక్షునిగా నియమించినందుకు స్కైలాబ్ బాబు గారికి అభినందనలు తెలిపారు. అలాగే జిల్లా అధ్యక్షుడి పదవికి ఇచ్చినందుకు నాపై భారం ఎక్కువ పెరిగిందని అలాంటప్పుడు కుల వ్యతిరేక పోరాట సంఘం నుండి నా వంతు కృషి నేను చేస్తానని ఆయన తెలిపారు.

# మత్తడి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, జూలై,11, తెలంగాణ పత్రిక :** వేములవాడ పట్టణం లో తూర్పువాడ మున్నూరుకాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని అమ్మవారిని వేడుకున్నారు. వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొద్దిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు ఉన్నారు.

# శ్రీ గ్రీన్ వుడ్ హైస్కూల్లో ఘనంగా బోనాల పండుగ వేడుకలు





**రాయికల్ జూలై 11(తెలంగాణ ప్రతిక):** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీను వుడ్ హైస్కూల్లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ వేడుకలను నిర్వహించుకున్నారు. పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు. తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నుత్యలతో పిల్లలు అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసం సమయంలో బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. పండుగ సందర్భంగా మొదటి మరియు చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పండుగను దేవతకు ఒక ప్రతిరూపంగా భావిస్తారు. బోనం వండి అమ్మవారికి నైవేద్యం పెడతారు. ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు, బెల్లం కలిపి వండిన బియ్యాన్ని వండుతారు, దీనిని వేప ఆకులు, పసుపు మరియు సింధూరంతో అలంకరిస్తారు. మహిళలు ఈ కుండలను తలపై మోసుకుని దేవాలయాలలో అమ్మ దేవతకు గాజులు మరియు చీరతో సహా బోనం నైవేద్యం పెడతారు. బోనాలు అంటే కాళిని మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, డొక్కలమ్మ, పెదమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ, మారెమ్మ, నూకలమ్మ మొదలైన వివిధ రూపాల్లో పూజించడం.అని వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్స్ యజ్ఞశ్రీ,అనిత హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# మత్తడి పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ జులై 11 తెలంగాణ దినపత్రిక :** వేములవాడ పట్టణం తూర్పువాడ మున్నూరుకాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్న సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. వారి వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొందిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు ఉన్నారు.

# హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆషాడ మాస వనభోజనాలు



**వేములవాడ జూలై 11 తెలంగాణ దినపత్రిక :** హెల్పింగ్ హాండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఎల్లమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని సామూహిక వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అలాగే మహిళలు గోరింటాకు పెట్టుకొని వేడుకను నిర్వహించుకున్నారు యూత్ అధ్యక్షులు కావల్ల మహేష్ మాట్లాడుతూ ఆ చల్లని తల్లి ఆశీస్సులు అందరిపై ఉండి అందరూ సుఖశాంతులతో వెలగాలని కోరుకున్న అన్నారు ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు రేగురి రాము, ప్రధాన కార్యదర్శి రేగూరి లక్ష్మణ్, కోశాధికారి మచ్చ నరేష్ రైటర్ మచ్చ వెంకటేష్ మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు

# నిజామాబాద్ లో భారీగా అల్ప్రాజోలం పట్టివేత




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11 :** నిజామాబాద్ నగరంలో భారీగా అల్ప్రాజోలం, సీహెచ్ వోడీని ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు.ఎక్సైజ్ సీఐ స్వప్న తెలిపిన వివరాల ప్రకారం.. కల్తీ కల్లు తయారు చేసేందుకు మత్తు పదార్థాలు తరలిస్తున్నారనే పక్కా సమాచారంతో శుక్రవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు.చికి వద్ద సుమారు కిలో వరకు అల్ప్రాజోలం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలను పరీక్షల నిమిత్తం పంపించామని చెప్పారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## పోతురాజుల విన్యాసాలు.. శివసత్తుల పూనకాలు



వేములవాడ జూలై 11 తెలంగాణ దినపత్రిక :బచ్ పన్ స్కూల్లో అంగరంగ వైభవంగా ఆషాఢ మాస బోనాల కార్యక్రమం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడమే కార్యక్రమం ఉద్దేశంపాఠశాల కరస్పాండెంట్ నేదురి అనిల్‌తెల ంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసి వాటి గొప్పతనాన్ని వివరించడమే లక్ష్యంగా ఈరోజు శుక్రవారం వేములవాడ పట్టణంలోని బచ్ పన్ స్కూల్లో ఆషాడమాస బోనాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ నేదురి అనిల్ మాట్లాడారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాల మధ్య డప్పుచప్పుల్లతో బోనాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం వద్దకు ర్యాలీగా తరలివెళ్లి అమ్మవారికి ఎంతో ప్రీతికరమైన నైవేద్యాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోతురాజులు, శివసత్తులు, అమ్మవారి వేషాలంకరణలో పాల్గొనడం అక్కడున్నటువంటి ఎంతోమందిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం ఎస్ఐ సుధీర్ రావు

రాయికల్ జూలై 11(తెలంగాణ ప్రతిక): సైనిక గ్రూప్ ఫౌండర్ ఆదేశాల మేరకు ప్రతి జిల్లాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా రాయికల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సుధీర్ రావు చేతుల మీదుగా సైనిక గ్రూప్ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.త్వరలో జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో గంజాయి, మత్తు పదార్థాల పైన బెట్టింగ్ యాప్స్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, పంచతి నరేష్, మహమ్మద్ అస్లాం, కొడిమ్యాల శేఖర్, తోట హరీష్, పంచతి రాజేందర్, పంచతి రాజశేఖరు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు" క్రమశిక్షణ,అంకితభావంతో విద్యభ్యాసించాలి

- వీడీసీ చైర్మన్ ఆనంద్



ఎల్లారెడ్డి, జూలై11(తెలంగాణ ప్రతిక):సదాశివనగర్ మండలంలోని పద్మాజీవాడి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ...తమ గ్రామ పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీకి విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాలకు,గ్రామానికి గర్వించదగ్గ విషయమని అన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి,విద్యార్థులకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,వీడిసి కార్యదర్శి ఎల్లగౌడ్,ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్వతగిరి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



వర్ధన్నపేట, జూలై 11 (తెలంగాణ ప్రతిక) :శుక్రవారం ఉదయం 11:30 సమయాన నెక్కొండ మండలంలోని పనికర గ్రామం అవతల ఉన్న ఒంటరిగా ఉన్న మహిళ ఇంటిలోకి వెళ్లి మెడపై కత్తి పెట్టి ఆమె చెవికున్న కమ్మలు మరియు ఇంట్లో బీరువా తీసి బంగారం నగదు ఎత్తుకెళ్లినారు. ఇద్దరు దుండగులు ముఖానికి మాస్క్ ధరించి మరియు చేతులకు గ్లౌజ్ పెట్టుకొని వచ్చారు, పర్వతగిరి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండగలరని పోలీసు వారి విజ్ఞప్తి.

## కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- వేములవాడ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో



వేములవాడ, జూలై,11, తెలంగాణ ప్రతిక :కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజన్న గుడిలో కోడెల మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ బండి సంజయ్ మరింత ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆయురారోగ్యాలతోటి ప్రజలకు సేవలు చేయాలని కోరుకున్నారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మ సేవకులు కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన బండి సంజయ్ ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకున్నారు వారు కష్టపడ్డ తీరును గుర్తుంచుకొని వారి పార్లమెంట్ పరిధిలోని బీద విద్యార్థులందరికీ సైకిళ్ళు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గానికి త్వరలో సైకిల్ పంపిణీ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అభయ అరణ్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 11 (తెలంగాణ ప్రతిక) :యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ,రాయగిరి లోని అభయ అరణ్యం లో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభయారణ్యంలో ఉన్న పార్కును సందర్శించారు.అక్కడే ఉన్నటువంటి బండరాళ్లపై గీసిన చిత్రాలను పరిశీలించారు.అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.

# భక్తి పారవశ్యంగా ప్రగతి బోనాల జాతర

- గోరింటాకు వేడుకలతో కలకలలాడిన ప్రాంగణం





రాయికల్ జూలై 11(తెలంగాణ ప్రతిక):తెలంగాణ రాష్ట్రం బోనాలకు ప్రతీక అని మరియు ఈ పండుగకు చాలా విశిష్టత ఉన్నదని ప్రగతి విద్యాసంస్థ అధినేత బాలె శేఖర్ అన్నారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినటువంటి ప్రగతి బోనాల జాతర కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి, అమ్మవారి చిత్రపటానికి పూల మాల వేసి ఉత్సవాలను రెట్టింపు ఉత్సాహంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండగ అత్యంత ప్రీతికరమైనదని, తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటులేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామమని తెలుపుతూ,మహిళలకు అత్యంత ఆరాధ్యమైన పండగ బోనాల పండుగ అని, బోనాలకు ఎత్తుకోవడం ద్వారా ఇండ్లల్లో ఆయురారోగ్యాలతో పాటు శుభఫలాలు సిద్ధిస్తాయని ఒక ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సుమారు 300 మంది విద్యార్థినిలు సంప్రదాయబద్ధమైన దుస్తుల్లో విచ్చేసి,బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేషధారణ,శివసత్తుల విన్యాసాలు, పెద్దపులుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి.అనంతరం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు

- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ ప్రతిక ) జూలై 11: వినాయక్ నగర్ లక్ష్మి సిల్క్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతలకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఆశాడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్ధలతో బోనం చేసి అమ్మవారిని కొలిస్తే స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వస్తుందని భక్తులందరు నమ్మకంగా భావిస్తారని అన్నారు.

అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు.నగర ప్రజలందరు అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేసారు.మహాలక్ష్మీనగర్ వాసులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా పండుగను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు.ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, డప్పుల శబ్దంతో, పాటలతో, కోలాటాలతో ప్రదర్శనలు ఇస్తూ సంబరాలను మరింత భక్తిమయంగా, శోభాయమానంగా మార్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య %ఽ% లింగం, లక్ష్మి సిల్క్స్ షాపింగ్ మాల్ అధినేత శీతల్ గారు మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ,పార్టీ రాజు, అల్లాడి రాజు, భోగ గంగాధర్, ఆనంద్,శివునూరి భాస్కర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రించడంలో యువత తమ వంతు కృషి చేయాలి

- కాగజ్నగర్ డిఎస్పి రామానుజం
- సిర్పూర్ (టి) లో మండల స్థాయి వాలీబాల్
- పోటీలను ప్రారంభించిన కాగజ్నగర్ డిఎస్పి రామానుజం





తెలంగాణ ప్రతిక (ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి):మాదక ద్రవ్యాల నియంత్రణలో యువత తమ వంతు కృషి చేయాలని డి.ఎస్.పి రామానుజంఅన్నారు.కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు, సిర్పూర్ (టీ) మండలంలోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్, సిర్పూర్ టి ప్రాంగణంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలను కాగజ్ నగర్ డీఎస్పీ రామానుజం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ...క్రీడలతో శారీరకంగా, మానసికంగా అభివృద్ధి సాధించవచ్చని, క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తి, ఏకత్వం , క్రమశిక్షణ పెంపొందుతాయని పేర్కొన్నారు. యువత తప్పుదారి పడకుండా, మంచిదారిలో ఉండేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు విద్యార్థులు,యువత, ప్రజలు కృషి చేయాలని అన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలను వాడినట్లు లేదా సరఫరా చేసినట్లు తెలిస్తే వెంటనే 1908 లేదా 87126 70551 నెంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ పోటీల్లో మండలంలోని పలు గ్రామాల నుండి మొత్తం 12 వాలీబాల్ బృందాలు పాల్గొన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిర్పూర్ (టి) ఎస్.ఐ కమలాకర్, పాఠశాల సిబ్బంది, స్థానిక అధికారులు,పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# ముస్తాబాద్ పీ.హెచ్.సీలో ప్రపంచ జనాభా దినోత్సవం

- జనాభా నియంత్రణ తో సహజ వనరుల సంరక్షణ
- ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా





ముస్తాబాద్ ప్రతినిధి జూలై 11(తెలంగాణ ప్రతిక) :జనాభా నియంత్రణ తో సహజ వనరుల సంరక్షణ సాధ్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ మండలం పోత్గల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న జనాభా నియంత్రణకు యూఎన్ డీపీ ఆధ్వర్యంలో 1989లో పలు కార్యక్రమాలకు నాంది పలికారని గుర్తు చేశారు. టోటల్ ఫెర్టిలిటీ రేట్ (టీఎఫ్ఆర్) 2.1 కంటే తక్కువ ఉండాలని వెల్లడించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో (టీఎఫ్ఆర్)1.6 శాతం ఉందని వివరించారు.జనాభా నియంత్రణతో సహజ వనరుల పై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వనరుల సంరక్షణ తో భవిష్యత్ తరాలకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు.వైద్యులు, ఆరోగ్య సిబ్బంది అవగాహన శిబిరాలు నిర్వహించి,కుటుంబ నియంత్రణ తో లాభాలు, లైంగిక విద్య, మహిళలు, విద్యార్థులకు రుతుక్రమ సమయంలో పరిశుభ్రత, వ్యాధుల పై వివరించాలని తెలిపారు.అర్హులైన పురుషులు, మహిళలకు సిరిసిల్ల, వేములవాడ ఆసుపత్రులలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తారని వెల్లడించారు. అనంతరం ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పెంచలయ్య, వైద్యులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ చేశారు. కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్న జంటలు, ఒకరే సంతానం ఉన్న దంపతులను అభినందించారు.అనంతరం ర్యాలీ ని కలెక్టర్ ప్రారంభించారు. పిహెచ్సీ లో తనిఖీ చేసి అన్ని వార్డుల్లో తిరిగి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్య సిబ్బంది నుండి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రజిత, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



కథలాపూర్ తెలంగాణ ప్రతిక జూలై 11 :కథలాపూర్ మండలంలోని గ్రామాలు పోతారం గ్రామంలో శుక్రవారం రోజున బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మాత్యులు, కరీంనగరం పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరారు. అనంతరం పోతారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ హై స్కూల్, ప్రాథమిక పాఠశాలలో కేక్ కోసి, అరటి పళ్ళు, కంపాస్ బాక్సులు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి గ్రామ సీనియర్ నాయకులు రాజం, లక్క నాయక్, మాజీ సర్పంచ్ ధర్మపురి జలందర్, నరేందర్, నరేష్, అశోక్, శ్రీధర్ ,మహిపాల్, వేణు ,రాజు ,గంగాధర్ ,కొండయ్య నరేష్, రామ్ , లక్ష్మణ్ ,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా మీద ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల సమస్యలపై లేదా

- సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కౌశిక్ రెడ్డి..
- చెక్కులు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం కేసీఆర్ శిష్యరికమా?
- చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో రాని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుంది.
- అర్హులైన వారికి దఫల వారిగా ఇందిరమ్మ ఇళ్లు..లబ్ధిదారులకు అండగా ఉంటాం.
- 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది.
- పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా నియోజకవర్గంలో ఇవ్వకుండా ఇప్పుడు ధర్నాలా?
- నేర చరిత్ర కలిగిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.క్యాడర్ కు ప్రణవ్ సూచన.




**హుజురాబాద్ జూలై 11 (తెలంగాణ పత్రిక) :**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలో చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎం చెక్కులు అందజేయనున్నామని అందులో భాగంగా హుజురాబాద్ మండలంలో 16 లక్షలకు పైచిలుకు విలువగల 39 చెక్కులను పంపిణీ చేశామని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదించామని హుజురాబాద్ నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,గతంలో కూడా ఇదేవిధంగా గడువు ముగిసిన చెక్కులను మరల రీవాలిడేషన్ చేసి ఇచ్చారని,ఏడు నెలల క్రితం చెక్కులను ప్రభుత్వం అందిస్తే ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ఇదేనా కేసీఆర్ శిష్యరికం అని ప్రశ్నించారు.అంతలా ఇబ్బంది ఉంటే చెక్కులు పంచకుండా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తారని అన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో అధికారులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సోషల్ మీడియాలో రిల్స్ చేయడం మీద ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని,దఫలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కేటాయిస్తామని,సాంకేతిక కారణాల వలన ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామని,త్వరలో అసంపూర్తిగా నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాంములకు,అవినీతి బెదిరింపులతోనే కాలం వెల్లదీశారని అన్నారు.పదేళ్లలో ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా,రెండేళ్లు ఎమ్మెల్సీగా,విప్ గా ఉండి కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంచే సోయి కౌశిక్ రెడ్డికి లేక ఇప్పుడు ధర్నాలు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని,అందుకే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు.కౌశిక్ రెడ్డి పై కావాలని ఎవరు కేసులు పెట్టలేదని తాను చేసిన దౌర్జన్యాలతో పాటు తననడవడిక సరిగా లేదని కేసులు నమోదయాయని అన్నారు.నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారని,ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా అని ఆయన ప్రశ్నించారు?.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదు అయ్యాయని,కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు.ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకుంటే ఊళ్ళలో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇల్లందుకుంట మండల కేంద్రంలో చెక్కులు అందజేసిన ప్రణవ్..ఇల్లందుకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్ధిదారులకు 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని,అర్హులైన అందరికి ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు.

# ఘనంగా వీణవంక లో కేంద్ర మంత్రి బండి సంజయ్ బర్త్డే వేడుకలు

**వీణవంక ప్రతినిధి, జులై 11( తెలంగాణ పత్రిక) :**భారతీయ జనతా పార్టీవీణవంక అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రం లో బస్టాండ్ చౌరస్తాలో కేకులు కటింగ్ చేసి సీట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ ఎల్లవేళలా ఆయురారోగ్యంతో ప్రజాసేవలో ఎప్పటికి ఉండాలని భారతీయ జనతా పార్టీ వీణవంక శాఖ తరపున కోరుకుంటున్నామని అన్నారు.ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తయారై ఏబీవీపీ లీడర్గా ఎదిగి ఒక బ్యాంకు డైరెక్టర్గా రాజకీయ జీవితం ప్రారంభించి మెంబర్



అఫ్ పార్లమెంటరీగా కేంద్ర మంత్రిగా ప్రజల కు సేవలు అందిస్తున్న పేద విద్యార్థులకు సైకిల్స్ మోడీ కిట్టు ఓ వినూత్న ఆలోచనతో ఆయనే పుట్టినరోజు కానుకగా చేయడం కరీంనగర్ పార్లమెంటు పేద ప్రజలకు సంతోషకరమైన విషయముగా పేద ప్రజలు భావిస్తున్నారు.ఇలాంటి నాయకుడు కరీంనగర్ పార్లమెంట్లో ఉండడం పేద ప్రజలు ఆనందానికి హద్దులు లేవు ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, అది రెడ్డి,వెంకటేష్, వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్, లింగారెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ఉడుత కుమార్, రవీందర్, దసరాపు రాజు, అశోక్, రాకేష్, దామోదర్, ఓదెలు, స్వామి, వీరాస్వామి, తిరుపతి రెడ్డి, నాగరాజు,రవీందర్ రెడ్డి, రాజయ్య, అరవింద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంభిరావుపేటలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 11 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా గంభీరావుపేట మండల కేంద్రంలో అతి పురాతనమైన విశిష్టత కలిగిన రామాలయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ తో పాటు టపాసులు పేల్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ జనం కోసం జనంలో నుంచి వచ్చిన జన హృదయ నేత జనం కోసం ప్రాణాలు అర్పించే యోధుడు కరీంనగర్ కాషాయ దళపతి కరీంనగర్ ఛత్రపతి బడుగు



బలహీన వర్గాల ఆశాజ్యోతి కేంద్ర హెూం శాఖసహాయమంత్రి మాన్యశ్రీ బండి సంజయ్ కుమార్ నిబద్ధతను కొనియాడారు బండి సంజయ్ మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయువు ఆరోగ్యలతోటి ప్రజలకు సేవ చేయాలని కోరుతూ హిందూ సనాతన ధర్మ సేవకులు కార్పొరేట్ స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన గొప్ప వారు కష్టపడ్డ తీరును గుర్తుంచుకొని వారి పార్లమెంట్ పరిధిలోని బీద విద్యార్థులందరికీ సైకిల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు త్వరలోనే సైకిళ్ల పంపిణీ ఉంటుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీద ప్రసాద్ రెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిత్ హుస్సేన్, సీనియర్ నాయకులు గంట అశోక్, లక్ష్మీపురం రాజు గౌడ్, దేవేందర్ గౌడ్, ఆంజనేయులు, డాక్టర్ సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు మోహన్, నర్సింలు, ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, కార్యదర్శులు మహేష్ యాదవ్, తోక స్వామి, దుర్గేష్ యాదవ్, కోశాధికారి గుర్రం నాగరాజు గౌడ్, దేవేందర్ యాదవ్, డి నర్సింలు, బోయాన్నగారి శ్రీనివాస్, ప్రసాద్, నరేష్, డి రాజు, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా లబ్దిదారులకు డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక, మట్టి సమస్య రాకుండా చర్యలు
- ముస్తాబాద్ , గూడెం, కొండాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 11(తెలంగాణ పత్రిక) :**పారదర్శకంగా లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో ముస్తాబాద్ , గూడెం, కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల లాటరీ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ 94 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు.ఇండ్లు లేని నిరుపేదలకు నేడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు ప్రొసీడింగ్స్ అందిస్తామని,ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.కొండాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద రోడ్డు,ప్లంబింగ్ పనులు నిర్మించాల్సి ఉందని వీటి నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు కలెక్టరేట్ నిధుల నుంచి మంజూరు చేసి నెల రోజుల లోపు పూర్తి చేస్తామని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పనకు ఇసుక, మోరం (మట్టి) సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా లబ్ధిదారులు పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ సంబంధిత లబ్దిదారులకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో సాండ్ ట్యాక్సీ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.200 మంది యువకులకు వాహనాలు అందించే వారి ద్వారా ఇసుక మట్టి తరలింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.అనంతరం గూడెం గ్రామం పరిధిలోని నూతనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తాలారీ రాణి పీడీ,హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి ఎంపి భారతి, తాసిల్దార్ సురేష్, ఎంపీడీవో సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ వారికి శాఖంభరి అలంకరణ

**మఠంపల్లి, జూలై 11(తెలంగాణ పత్రిక ) :**సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లో వేంచేసి ఉన్న గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం ఆషాడమాసం సందర్భంగా అమ్మ వారికి దేవాలయ పూజారి గురుస్వామి కంటు వీరయ్య స్వామి వారికీ శాఖంబరి అలంకరణ చేయడం జరిగింది.ఈకార్యక్రమానికి కంటు వీరయ్య, రామనర్సమ్మ దంపతుల కుమారుడు కంటు గోపి ముదిరాజ్ అన్నదాన కార్యక్రమానికి ధాతగా వ్యవహారించాడు.ఈకార్యక్రమంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ



అ వ ౦ ్మ వా రి దేవాలయ ట్రస్ట్ చ ౖ ౦ ్మ న్ జిల్లా బో ౦ ు న ద ౕ న ౦ ద రా వ ు య ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 11 :**కథలాపూర్ మండల కేంద్రంతో పాటు 18 గ్రామాల్లో శుక్రవారం రోజున బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ శాఖ సహాయ మాత్యులు, కరినగరం పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసి సంజయ్ కుమార్ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని కోరారు. అనంతరం కేకు కోసి మితాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కథలాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు మల్యాల మారుతి, కోడిపెల్లి గోపాల్ రెడ్డి,కంటే సత్యనారాయణ,గాంధారి శ్రీనివాస్,రాచమడుగు వెంకటేశ్వరావు,సునీల్,కాసోజి ప్రతాప్,మహేష్,జలందర్ శ్రీకర్,ప్రమోద్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్జెన్ గా డాక్టర్.పెంచలయ్య కి ప్రశంస పత్రం అందించిన జిల్లా కలెక్టర్



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 11(తెలంగాణ పత్రిక :**అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రముఖ ప్రభుత్వ సర్జన్ డా. పెంచలయ్య కి ఉత్తమ సర్జన్ గా ప్రశంసా పత్రం అందజేశారు.గత సంవత్సరం జిల్లాలో అత్యధిక ఆపరేషన్లు చేసినందుకు ఈ పురస్కారం లభించింది.ఇదే పురస్కారాన్ని గతంలో ఐదు సార్లు వివిధ ప్రాంతాల్లో అందుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.రజిత,పోగ్రాం ఆఫీసర్లు డా.ఏంజెలీనా,డా.అనిత,డా.సంపత్,డా.గీతాంజలి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**వేములవాడ జులై 11 తెలంగాణ దినపత్రిక :**కేంద్రమంత్రి బండి సంజయ్ గారి జన్మదినం సందర్భంగా వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజన్న గుడిలో కోడెల మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగింది మరియు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ బండి సంజయ్ గారు మరింత ఉన్నతమైన పదవులను అధిరోహించాలని ఆయురారోగ్యాలతోటి ప్రజలకు సేవలు చేయాలని కోరుకున్నారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మ సేవకులు కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగిన బండి సంజయ్ గారు ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర ప్రజలకు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకున్నారు వారు కష్టపడ్డ తీరును గుర్తుంచుకొని వారి పార్లమెంట్ పరిధిలోని బీద విద్యార్థులందరికీ సైకిళ్ళు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గానికి త్వరలో సైకిళ్ల పంపిణీ ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు నాయకులు పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మహిళల సంపూర్ణ అక్షరాస్యతతో ప్రపంచానికి వెలుగులు

- వీణవంక ఏపిఎం కొమురయ్య



**వీణవంక ప్రతినిధి, జులై 11( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా వడ్లకొండ అనిల్ కళా బృందం వారి చే మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వ పథకాల పై అవగాహన, వారిలో ఉత్సాహం నింపడానికి కళాజాత ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏపీఎం కొమురయ్య మాట్లాడు తూ... మహిళా సంఘం సభ్యులు అందరూ అక్షరాష్యులు కావాలని, ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 10 వ తరగతి పాస్ అయిన వాళ్ళు, ఇంటర్ ఫెయిల్ అయిన వాళ్ళందరూ ఇంటర్ మీడియట్ చదవడానికి అడ్మిషన్ పొందాలని మహిళా సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీసీ లు, వివో ఏ లు మరియు వీణవంక మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మల్లారెడ్డిపల్లిలో పాఠశాల విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ



**వీణవంక ప్రతినిధి, జులై 11( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ టై బెల్ట్ ల పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగంపేట చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకతతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రాగి జావా,మధ్యాహ్న భోజనం లాంటి అనేకరకాల వనరులు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. గ్రామస్తులందరూ ఆలోచించి పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, అనిల్ కుమార్,విమల అంగన్వాడి టీచర్ శ్రీవాణి,మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు నర్సమ్మ,,తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక బస్టాండ్ సాక్షిగా ఆగని అక్రమ ఇసుక దందా





**వీణవంక ప్రతినిధి, జులై 11( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండలం నడిబొడ్డున బస్టాండ్ సాక్షిగా గురువారం ఉదయం ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణాను ఇష్ట రాజ్యాంగ కొనసాగిస్తున్నారు. మండలం లో కోర్కాల్ మానేరు నుండి అక్రమంగా ఇసుక రవాణా కొనసాగిస్తూ, ఆన్లైన్లో వీణవంక వరకు ఒక్క ఇసుక ట్రిప్పుకి రెండువేల కు లభిస్తుండగా, అక్రమ ఇసుక రవాణా దారులు మూడు వేల రూపాయలు వసూలు చేస్తూ, గృహ నిర్మాణ యజమానులను నుండి అత్యధికంగా వసూలు చేస్తూ, వారిని మానసిక వేదనకు గురి చేస్తున్నారు. రెడ్డిపల్లి గ్రామంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన, అక్రమ దందా ఎలా కొనసాగుతుందని, మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, ఇప్పటికైనా అధికారులు మేల్కొని, అక్రమ ఇసుక రవాణాపై ఉక్కు పాదం మోపాలని, మండల ప్రజలు కోరుతున్నారు.

## అక్కన్నపేట్ మండల కేంద్రంలో గిరిజన బాలికల గురుకుల

- పాఠశాలకు కేటాయించిన 7 ఎకరాల భూమిని మంత్రి పొన్నం ప్రభాకర్ గారి చేరువతో కొందరు అక్రమనకు పాల్పడుతున్నారు మంత్రిగారు మా గిరిజనులపై ఇంత వివక్ష ఎందుకు అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి డిమాండ్



**అక్కంపేట మండల్..11. తెలంగాణ పత్రిక :**ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకులు కేటాయించిన భూమి మోకపై వెళ్లి స్థలాన్ని పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో రామంచ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కానీ గత ప్రభుత్వం తేదీ 20/01/2024 రోజున సర్వేనెంబర్ 387/1 లోగల భూమిని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను నిర్మాణం కొరకు పంచనామా ఇవ్వడం జరిగింది కానీ ఈ ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కి మా గిరిజనులపై మంత్రిగారి ప్రేమ ఈరకంగా చూయించడం జరుగుతుంది అయ్యా మంత్రిగారు మాకు న్యాయం చేయకపోయినా పర్వాలేదు కానీ మాకు అన్యాయం చేయడానికి ప్రయత్నం చేయకండి రానున్న రోజుల్లో గత ప్రభుత్వానికి పట్టిన గతే మీకు పడుతుందని ఈ సందర్భంగా చెప్పడం జరుగుతుంది మీరు గెలిచిన తర్వాత మా గిరిజన తండాలలో ఏ అభివృద్ధి చేశారో ఒక్క మాటలో చెప్పగలుగుతారా మంత్రి పొన్నం గారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాల్ రావు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేష్ వీరాచారి మడక రవికుమార్ మోహన్ నాయక్ సలింద్ర తిరుపతి రైనా నాయక్ బాబురావు రాజు జీల కనకయ్య ఐలయ్య కుమార్ సత్తయ్య సంతోష్ ప్రభాకర్ రెడ్డి చుక్కారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## " విద్యతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు"




**ఎల్లారెడ్డి, జులై11(తెలంగాణ పత్రిక):** సదాశివనగర్ మండలం కల్వరాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థిని సిహెచ్ దివ్య బాసరలో ట్రిబుల్ ఐటీ సీటు సంపాదించిన సందర్భంగా వారి తల్లిదండ్రులు రాజమణి-రాములు పాఠశాల నూతన విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన టీషర్టులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేయాలని సూచించారు. విద్యతోనే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్న విషయాన్ని మరచిపోకూడదని తెలిపారు. కార్యక్రమంలో కల్వరాల్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జెకె రాజిరెడ్డి,కోశాధికారి రాజులు పాల్గొని విద్యార్థిని దివ్యను అభినందించారు.

## బోనాల మహోత్సవ వేడుకలకు హాజరైన చల్మెడ



**వేములవాడ, జూలై,11, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలోని మత్తడి పోచమ్మ తల్లికి తూర్పు వాడకట్టు మున్నూరు కాపు కులస్తులు ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. ఆలాగే రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించగా ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవ ర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి కూడా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తూర్పు వాడకట్టు మున్నూరు కాపు కులస్తులు పాడిపంట, వ్యాపారాలు, వారి కుటుంబాలు చల్లగా ఉండాలని అమ్మవారికి బోనాల సమర్పించు కోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, నాయకులు కొండ కనుకయ్య, కొండ నర్సయ్య, నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, లైశెట్టి మల్లేశం, గోసుకుల రవి, మల్లారం తిరుపతి, హింగే కుమార్, రవిచంద్ర గౌడ్, పోతు అనిల్ కుమార్, సందీప్, రాకేష్, సాయి పటేల్, ఉమర్, వేణు, నాగరాజు, బోనాల మహోత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలో చీడపీడల నివారణ కొరకు తగు చర్యలు తీసుకోవాలి

**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 11 :**కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలో క్షేత్ర పర్యటనలో భాగంగా పత్తి పంటను ఏఈఓ సుష్మ శ్రీ సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పత్తి పంటలో పొగాకు లద్దె పురుగు గమనించడం జరిగింది అది ఆశించిన మొక్క ఆకులు జల్లెడలాగా రంధ్రాలు చేయబడి మొక్క పెరిగిన కొద్దీ కాయలకు ప్రవేశించి పువ్వును కాయలను తినడం ద్వారా పంటకు నష్టం చేకూరుస్తాయి దీని నివారణకు బియ్యం ఉనుక , బెల్లం, కార్బరిల్ మరియు నీటిలో కలిపిన విషపు గుళికలను సాయంత్రం వేళలో చేనుల్లో వేసుకోవాలి. అదేవిధంగా వేప నూనెను 100 మిల్లీలీటర్స్ లీటర్ వాటర్ చొప్పున కలుపుకొని ఆకులపై పిచికారి చేసుకోవాలి పురుగు ఉద్రుక్తి ఎక్కువగా ఉన్నచో క్లోరాంతరనీప్రోల్ అనే మందును 60 ఎం.ఎల్ ను రెండు వందల లీటర్ల నీటితో కలిపి ఎకరానికి పిచికారి చేసుకున్నచో ఈ పురుగు ఉద్రుక్తి తగ్గించుకోవచ్చు కార్యక్రమంలో ఏఈఓ సుష్మ శ్రీ, రైతులు చందన ,మల్లవ్వ ఇతర రైతులు పాల్గొనడం జరిగింది

# బిజెపి పాలనలో ప్రమాదంలో పౌర హక్కులు

- రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి పౌరుడు పూనుకోవాలి
- ప్రజాస్వామ్య పరిరక్షణకు కామ్రేడ్ ఓంకార్ ఉద్యమాలు ఆదర్శం
- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్
- "పౌర హక్కుల పరిరక్షణ- ఓంకార్ పాత్ర" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం



**నర్సంపేట జులై 11 తెలంగాణ పత్రిక :**కేంద్ర బిజెపి పాలనలో భారత రాజ్యాంగానికి ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందని వాటి రక్షణ కోసం ప్రతి పౌరుడు కామ్రేడ్ ఓంకార్ త్యాగస్ఫూర్తితో ఉద్యమించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ సిపిఐ జిల్లా నాయకుడు అక్క పెల్లి రమేష్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఎలకంటి రాజేందర్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లేపల్లి ప్రణయ్ దీప్ టీజెఎస్ జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ డిబిఆర్ఎస్ అందే రవి లు పిలుపునిచ్చారు.

ఎంసిపిఐ(యు) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాల్లో భాగంగా పౌర హక్కుల పరిరక్షణ ఓంకార్ పాత్ర అనే అంశంపై వామపక్ష కమ్యూనిస్టు సామాజిక ప్రజా సంఘాల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని స్థానిక నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వక్తలు ప్రసంగిస్తూ కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఈడి సిబిఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను అక్రమంగా జైలులో పెట్టుతున్నదని అర్బన్ నక్సలైట్లని టెర్రరిస్టులని రకరకాల పేర్లతో నిర్బంధం ప్రయోగిస్తూ మావోయిస్టుల పేరుతో బూటకపు ఎన్కౌంటర్లతో అడవిలో మూలవాసులైన ఆదివాసీలను కాల్చి చంపుతున్నారని అటవీ సంపద కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెడుటకు దోచిపెడుటకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని మూడవ భాగంలో ఆర్టికల్స్ 14 నుంచి 24 లో పొందుపరచబడిన స్వేచ్ఛ సమానత్వ మత విద్య సాంస్కృతిక రాజ్యాంగ ప్రాథమిక హక్కులను కాలరాస్తూ పౌరులుగా స్వేచ్ఛగా జీవించలేని స్థితికి నెట్టివేస్తున్నారని 1975 ఎమర్జెన్సీ కంటే భిన్నంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తూ ప్రజాస్వామిక పత్రిక స్వేచ్ఛను సైతం హరించి వేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆనాడు కామ్రేడ్ ఓంకార్ పౌర హక్కులు శాంతిభద్ర సమస్యలపై అసెంబ్లీలో సుమారు రెండు గంటలకు పైగా మాట్లాడి ప్రజా పోరాటాల పరిరక్షణకై హక్కులకై గలమెత్తి చట్టసభలకు వన్నె తెచ్చి నేటి తరానికి ఆదర్శంగా నిలిచారని బూటకపు ఎన్కౌంటర్లకు వ్యతిరేకంగా భార్గవ కమిషన్ వేయించి సాక్షులను ప్రవేశపెట్టి పాలకవర్గాల గుట్టు రట్టు చేసిన గొప్ప యోధుడు కామ్రేడ్ ఓంకార్ గారని ఆయన పౌర హక్కుల రక్షణ కోసం చేసిన కృషి నేటికీ ఎంతో అనుసరణీయమని ఈ క్రమంలో ప్రమాదంలో ఉన్న పౌర హక్కులను కాపాడుకునేందుకు వామపక్ష కమ్యూనిస్టు సామాజిక శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని ఆ దిశలో ప్రతి పౌరుడు ఉద్యమాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా నాయకులు కుసుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానంద%శీ% కలకోట్ల యాదగిరి దామ సాంబయ్య ఏఐఎఫ్టీఎస్ డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు కర్నే సాంబయ్య సింగరబోయిన కట్టయ్య జి అశోక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల ఘనత కాంగ్రెస్ దే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డిలో సంబరాలు

**సంగారెడ్డి జూలై 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి .టీ .మాణిక్యం :**బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని పాత బస్టాండ్ వద్ద శుక్రవారం సంబరాలు నిర్వహించారు. సంగారెడ్డి పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ కార్యకర్తలు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో పాటు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తో పాజి అనంత కిషన్ పాల్గొన్నారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు మంచి అవకాశం అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్ అన్నారు. సంగారెడ్డిలో శుక్రవారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రిజర్వేషన్లను ఇప్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలిచి విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి సీఎం ఉన్నంతవరకు ఇక



10 సంవత్సరాలు ఎలాంటి ఢోకా ఉండదని కాంగ్రెస్ పార్టీ నమ్ముకుని ఉన్న ప్రజలకు మేలు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కూన సంతోష్, మునిపల్లి సత్యనారాయణ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

# ఇదేమి లెక్క తాసిల్దార్ సారు

- అక్రమ మట్టి తవ్వకాలపై నిఘా ఏది
- ప్రభుత్వ పనుల అనుమతులతో మట్టి దొంగిలింప
- మట్టి మాఫియా తో మీ ముల్లాఖాత్ తో ఎంత సారు
- కార్యాలయానికి కొద్దిపాటి దూరంలో అక్రమ రవాణా
- మీడియా సమాచారం ఇచ్చిన స్పందించకపోవడం ఏమిటి
- అనధికారికంగా కొనసాగుతున్న వాటిపై చర్యలు శూన్యమెన





**అశ్వారావుపేట జూలై 11 (తెలంగాణ పత్రిక) :**మండలంలో కొందరు మట్టి మాఫియా లీడర్లు ప్రభుత్వ పనుల అనుమతులు వెనక అక్రమంగా తవ్వకాలు జరిపి యదేచ్ఛగా భవన నిర్మాణ పనులకు అధిక సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటువంటి సందర్భంలో మీడియా మిత్రులు స్థానిక తాసిల్దార్ కు శర్వాణి ద్వారా సమాచారం ఇవ్వటంతో మా దృష్టికి రాలేదు మేము పరిశీలన చేస్తాము మా సిబ్బందిని పంపిస్తాము అనటం కొంత అనుమానించాల్సి పరిస్థితి ఏర్పడింది రెవెన్యూ కార్యాలయానికి కొద్దిపాటి దూరంలోని ప్రభుత్వ అవసరాల నిమిత్తం ఆర్ అండ్ బి శాఖ అనుమతులు తీసుకోవడం దాని మాటన భారీ సంఖ్యలో మట్టిని తరలించడం వంటి సందర్భాలను చూస్తుంటే కొందరు రెవెన్యూ అధికారులతో మట్టి మాఫియా ఒప్పందాలను కుదుర్చుకొని ఇటువంటి కార్యక్రమాన్ని యదేచుగా కొనసాగిస్తున్నారని కార్యాలయానికి వెళ్లే సామాన్యులకు సైతం కనిపిస్తున్న అక్రమ మట్టి తవ్వకాల దృశ్యాలను రెవెన్యూ సిబ్బందికి కనిపించడం లేదా! అంటూ మండల ప్రజలు అధికారులు తీరును తప్పుపడుతున్నారు పట్టణంలోని ఆర్ అండ్ బి శాఖ సెంట్రల్ లైటింగ్ పనులు నిమిత్తం గత కొన్ని రోజుల క్రితం స్థానిక రెవెన్యూ కార్యాలయంలోని తాసిల్దార్ అనుమతులకు దరఖాస్తులు చేసుకోవడం వాటి ఆధారంగా మట్టి మాఫియా పట్టణంలోని పలు భవంతుల కు మట్టిని తరలించేందుకు ఇంటి యాజమాన్యంతో బంధాలను కుదుర్చుకోవడం ఆర్ ఎం బి శాఖ ముసుగులో కార్యాలయం కొద్దిపాటి దూరంలో మట్టిని తరలించి సొమ్ము చేసుకోవడం జరుగుతున్న అధికార యంత్రాంగం పట్టీ పట్టనట్లుగా వ్యవహరించడం పై గత కొద్ది రోజులుగా స్థానిక ఎమ్మార్వో మట్టి మాఫియా పై నిఘా పెడతం! అరికడటం! ఎవరిని ఉపేక్షించేది లేదంటూ చెప్పిన కొన్ని రోజులకే మాఫియా రెచ్చిపోవడం దీని వెనుక అంతర్గత రహస్యం ఏమిటో తెలియని పరిస్థితిలో ఉందంటూ దమ్మపేట ప్రజలు అధికారుల తీరును తప్పుపడుతున్నారు. భవంతులే కాదు నర్సరీలకు సైతం మట్టి తరలింపు !దమ్మపేట పట్టణంలోని కొందరు బడా బాబులు బహుళ భవంతులు నిర్మాణానికి (బేస్ మెంట్) మట్టిని ప్రధానంగా వాడటం కోసం స్థానిక మట్టి మాఫియా తో ఓ ఒప్పందాన్ని కుదుర్చుకొని వందల సంఖ్య ట్రాక్టర్లతో మట్టిని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నానికి పాల్పడుతుంటారు ఇటువంటి సందర్భంలో రెవెన్యూ అధికారులకు ఆయా పనిని బట్టి ముడుపులు కేటాయించడం అటువైపు వారు రాకుండా చూసేందుకు ఇంటి యజమాని మరియు మట్టి మాఫియా ఒప్పందాన్ని కుదిర్చి వారికి సకల సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ ఉంటారు. అంతేకాకుండా దమ్మపేట మండల పల్లి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా మొక్కల నర్సరీ లో ఉండటం వాటికి ప్రధానంగా ఎర్రమట్టి వాడకం అధికంగా ఉండటంతో మట్టి మాఫియా అర్ధరాత్రి 11 గంటల నుండి తెల్లవారి ఏడు గంటల వరకు నిత్యం ప్రధాన రహదారిపై అక్రమంగా రవాణా జరిపిస్తున్న రెవెన్యూ అధికారులు స్థానికులై ఉండి కూడా కొందరు అంటి అంటున్నట్లుగా ముట్టి ముట్టనట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. మందలపల్లి దమ్మపేట ప్రాంతాల్లో ఉన్న నర్సరీ యాజమాన్యం రెవెన్యూ శాఖకు నెల నెల ముడుపులు భారీ స్థాయిలో అందించటం వారికి అవసరాలకు తగ్గట్లు మొక్కలను సైతం సరఫరా చేయటం వంటి కార్యక్రమాలు కొనసాగించడంతో ఇటువంటి అక్రమ రవాణా మట్టి తవ్వకాలపై నిషేధిత చర్యలు సూన్యమేనని తేటతెల్లమవుతుంది. విషయంపై స్థానిక రెవెన్యూ తాసిల్దార్ భగవాన్ రెడ్డిని చరవాణి ద్వారా వివరణ కోరగా దమ్మపేట పట్టణంలోని ఆర్ అండ్ బి పనులు జరగటం వాస్తవమేనని వాటికోసం ప్రభుత్వ అధికారి ఏ .ఈ. గత కొన్ని రోజుల క్రితం మట్టి అవసరం నిమిత్తం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అయినప్పటికీ చరవాణి ద్వారా మీడియా సోదరులు ఇప్పుడే కదా! తెలిపింది మా సిబ్బందిని పంపిస్తాము. మీరు ఎందుకు తొందర పడుతున్నారు అంటూ జవాబు చెప్పటమే కాకుండా సంఘటన స్థలాన్ని మీరు చూసినట్లయితే అట్టే ప్రదేశాన్ని మాకు వివరించగలరని తెలపడం జరిగింది.

## వేములవాడ రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైభవంగా ఆషాడ మాసం బోనాలు

**వేములవాడ, జూలై,11, తెలంగాణ పత్రిక :**శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యం లో ఈ రోజున శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించారు ముందుగా ఉద్యోగులు ఆలయంలో కోడె మొక్కు, స్వామి వారికి అభిషేక నిర్వహించిన తరువాత ఉప్పు గడ్డ విధి లోని యూనియన్ ఆఫీస్ నందు బోనం , పుణ్యాఃవచనము,అర్చకులచే గ్రామ దేవత, శీతల దేవత పూజ చేసి ఊరేగింపు గా వెళ్లిగా శ్రీ బద్దీ పోచమ్మ ఆమ్మవారి కి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్జీఓ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు గజ్వేల్లి రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శిలు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ హార్మిందర్ సింగ్,రాగి శ్రీనివాస్, కరీంనగర్ టీఎన్జీఓ అధ్యక్షుడు దారం శ్రీనివాస్, కార్యదర్శి సంగెం లక్షన్ రావు గంగారపు రమేష్ ,సిరిసిల్ల జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు



ఎల్సాని ప్రవీణ్ కుమార్,కార్యదర్శి సుదర్శన్ శివసాయి ,జగిత్యాల టీఎన్జీఓ అధ్యక్షుడు నాగేందర్ రెడీ ,కార్యదర్శి అమరెందర్ రెడ్డి ,లతో రాజన్న ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ కార్యదర్శి పురాణం వంశీ గౌరవ అధ్యక్షుడు అప్పాల కిషన్ చంద్, ఈ ఈ రాజేష్ ,డీఈ రఘునందన్ ,రాంకిషన్ రావు,ఏఈఓ లు శ్రవణ్ కుమార్, శ్రీమతి ౦కుమారి,బి.శ్రీనివాస్, లతోపాటుగా పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ ,పూజిత శ్రీరాములు, యాదగిరిగుట్ట ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. బోనాల కార్యక్రమంలో ప్రతాప రామ కృష్ణ , చల్మెడ లక్ష్మీ నరసింహా రావు , ఏన ౦గు మనోహర్ రెడ్డి, ఇతర ప్రవ ఌ ఖులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు

**కామారెడ్డి టౌన్, జులై 11 ( తెలంగాణ పత్రిక) :**సామాన్యుడి చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం అలాంటి సమాచార హక్కు చట్టానికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రింది స్థాయి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పలు మండలాలలో సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు ఒకవేళ పట్టించుకోవలసి వచ్చిన సరియైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తూ దరఖాస్తులుదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. సామాన్య జనానికి సమాచార హక్కు చట్టం అనేది ఒక అస్త్రంగా ఉపయోగపడుతుంది కానీ జిల్లావ్యాప్తంగా పలు మండలాలలో ఈ చట్టానికి లోబడి చాలామంది అధికారులు సరిగా పనిచేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయి. ఇంకా లోతుగా పరిశీలించి చూస్తే అసలు సమాచార చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులను క్రింది స్థాయి అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దరఖాస్తుదారులకు సరియైన సమాచారం అందించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి చాలా రోజుల తర్వాత సమాచార కమిషనర్ ను నియమించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో కూడా సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన




దరఖాస్తులు పేరుకుపోయి ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వడం లేదని కొందరు దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా కూడా క్రింది స్థాయి ఉద్యోగులలో మార్పు రావడం లేదు. కొన్ని కార్యాలయాలలో మీరు అడిగిన సమాచారం అందించడానికి పెన్ డ్రైవ్ పంపించండి అని అధికారులు అడుగుతున్నారు వారు అడిగిన పెన్ డ్రైవ్ పంపించిన తర్వాత కూడా సమాచారం అందించకుండా ఆలస్యం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉన్న ఒకే ఒక్క అవకాశం సమాచార హక్కు చట్టం అలాంటి సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టకుండా సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్.టి.ఐ యాక్టివిస్టులు కోరుతున్నారు. ప్రజల కోసం తీసుకువచ్చిన చట్టాలను ప్రజలకు అందకుండా కొందరు అధికారులు పక్కదోవ పట్టించడ%శీ% సరియైన పద్ధతి కాదు అంటూ అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జిల్లావ్యాప్తంగా సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టకుండా అమలు పరచాలని ఉన్నతాధికారులను ఆర్టిఐ ఆక్టివిస్టులు కోరుతున్నారు. కామారెడ్డికి చెందిన ఆర్టీఐ యాక్టివిస్ట్ పెద్ద కొడపగల్ మండలానికి చెందిన ఒక గ్రామ పంచాయతీ కి సమాచారం కోసం దరఖాస్తు చేసి దాదాపు 45 రోజులు కావస్తున్న అధికారులు అడిగినటువంటి పెన్ డ్రైవ్ అందించినా కానీ అతడికి సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయాడు. ఇట్టి విషయంలో 2 సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన క్రింది స్థాయి ఉద్యోగులు స్పందించక పోవడం గమనార్హం.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

- ఫీజు బకాయిలు విడుదల పై మాట తప్పిన ప్రభుత్వం....
- విద్యార్థుల ఇబ్బందులు, బడ్జెట్ కళాశాలల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చాలి: ఏఐఎస్ఎఫ్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11 :** ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద,మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని,2022-23 ,2023-24,2024-25 విద్యాసంవత్సరాలకు సంబంధించి మొత్తం 3 విద్యాసంవత్సరాల నిధులు మొత్తం పెండింగ్ లో ఉన్నాయని,దాదాపు 6వేల కోట్ల పై ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, విద్యాసంవత్సరం పూర్తి అయ్యాక



ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక పోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు నాన ఇబ్బందులు పడుతున్నారని,అనేక కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని అనడంతో తల్లితండ్రులు అప్పులు చేసి మరీ ఫీజు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ తమ అధికారంలో రాగానే ఫీజు విడుదల చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదలపై సీఎం.రేవంత్ రెడ్డి కూడా మాట తప్పుతున్నారని,ఒకసారి సెటిల్మెంట్ రూపంలో ఫీజు బకాయిల విడుదల అని సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తే పరీక్షలు నిర వ్యహిస్తేనే విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పరని,కనీసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్లో ఉన్న చలన్ల నిధులు అయిన విడుదల చేస్తే కొద్ది ఉపశమనం కలుగుతుంది.అని అదే విధంగా బడ్జెట్ కళాశాలలు సైతం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటూ కిరాయిలు కట్టలేక,బోధన బోధనేతర సిబ్బంది కి సకాలంలో జీతాలు ఇవ్వలేనీ పరిస్థితి ఉందని, ప్రభుత్వం ఓట్ల కోరకు రైతులకు రైతు భరోసా పైసలు ఇచ్చి విద్యార్థుల ఫేస్బుక్ విడుదల చేయకపోతే విద్యార్థులు తల్లిదండ్రుల ఓట్లు ఎలా పడతాయని? ప్రజాప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అయిందని,పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సకాలంలో విడుదల చేయాలని,పది రోజుల్లో ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు నవీన్ కృష్ణ,సంతోష్,టోకు,రమేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు

- వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

**వేములవాడ, జూలై,11, తెలంగాణ పత్రిక :**ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షుతన నిన్నటి రోజు ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన సందర్భంగా గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళ భరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో. వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి, సంబరాలు నిర్వహించడం జరిగింది. సామాజిక న్యాయం




కోసం బిసి రిజర్వేషన్లు అంశానికి ముందడుగు వేసి అందరిని భుజం తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ కి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రభుత్వ విప్ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి ,సోమినేని కరుణాకర్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశు రాములు,చెరుకు శంకర్ , వేముల రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్ ,జాగిరి సురేష్, తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామల రాజు,రాకేష్, గణేష్ , ఈర్య నాయక్ , దేవరాజు , సుధీర్,రాజు నాయక్,మండల ముఖ్య నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు. .కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 11 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ చారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహా ఏర్పాటు కొరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు చందనం గోపాల్ చారి, ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి, ఉపాధ్యక్షులు రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రసాద్, కోశాధికారి ఆంజనేయులుమాజీ జెడ్పిటిసి మల్లు గారి నరసయ్య గౌడ్, జాతీయ యాదవ సంఘం హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్, బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి,
గ్రామ ప్రజలు రాచర్ల పార్థసారథి శర్మ, హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం విశ్వబ్రాహ్మణ కృషి ఎంతో ఉన్నది ప్రొఫెసర్ జయశంకర్ నాడు తెలంగాణ కోసం దిశా నిర్దేశం చేస్తూ వెనుకుండి నడిపించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన విద్యార్థి



శ్రీకాంత్ చారి అంటూ గుర్తు చేశారు గంభీరావుపేటలో నేడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహా ఏర్పాటుకు భూమి పూజ చేయడం మంచి శుభ పరిణామం అన్నారు ఈకార్యక్రమంలో మండల మనమయ సంఘ సభ్యులు ప్రభాకర్, శ్రీనివాస్ , పండరి, లింగం, సతీష్, నర్సింలు, లక్ష్మీనారాయణ, భాస్కర్ శ్రీనివాస్, రాజారామ్ బాల కిష్టయ్య, నరేష్, బ్రహ్మాచారి, రాజారాం మండలం మనుమయ సంఘ సభ్యులతో పాటు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైభవంగా ఆషాడ మాసం బోనాలు

**వేములవాడ జూలై 11 తెలంగాణ దినపత్రిక :**శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యం లో ఈ రోజున శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించారు ముందుగా ఉద్యోగులు ఆలయంలో కోడె మ్రొక్కు మరియు స్వామి వారికి అభిషేక నిర్వహించిన తరువాత ఉప్పు గడ్డ విధి లోని యూనియన్ ఆఫీస్ నందు బోనం , పుణ్యాఃవచనము, మరియు అర్చకులచే గ్రామ దేవత, శీతల దేవత పూజ చేసి ఊరేగింపు గా వెళ్లిగా శ్రీ బద్దీ పోచమ్మ అమ్మవారి కి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి ఎన్జీఓ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు గజ్వేల్లి రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శిలు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ హార్మిందర్ సింగ్,రాగి శ్రీనివాస్, కరీంనగర్ టీఎన్జీఓ అధ్యక్షుడు దారం శ్రీనివాస్, కార్యదర్శి సంగెం లక్షన్ రావు గంగారపు రమేష్ ,సిరిసిల్ల జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు ఎల్సాని ప్రవీణ్ కుమార్,కార్యదర్శి సుదర్శన్ శివసాయి ,జగిత్యాల టీఎన్జీఓ అధ్యక్షుడు నాగేందర్ రెడీ ,కార్యదర్శి అమరెందర్ రెడ్డి ,లతో రాజన్న ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్ కార్యదర్శి పురాణం వంశీ గౌరవ అధ్యక్షుడు అప్పాల



కిషన్ చంద్, ఈ ఈ రాజేష్ ,డీఈ రఘునందన్ ,రాంకిషన్ రావు,ఏఈఓ లు శ్రవణ్ కుమార్, శ్రీమతి జయకుమారి,బి.శ్రీనివాస్, లతోపాటుగా పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ ,పూజిత శ్రీరాములు మరియు యాదగిరిగుట్ట ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.రాజన్న ఆలయ యూనియన్ బోనాల కార్యక్రమంలో
పాల్గొని పూజలు నిర్వహించిన వేములవాడ బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చెలమేడ లక్ష్మీ నరసింహా రావు ఏనుగు మనోహర్ రెడ్డి నరాల శేఖర్,నిమ్మశెట్టి విజయ్
మాజీ బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ప్రతాప రామకృష్ణ, మరియు స్థానిక మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధైత కుమార్ లు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కావాల్సింది ఆర్డినెన్సు తో కాదు

- చట్టబద్ధతతో కూడిన రిజర్వేషన్ లు కావాలి
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజేశ్వరరావు



**వర్ధన్నపేట, జూలై 11 (తెలంగాణ పత్రిక) :**పర్వతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ బీసీలకు కాంగ్రెస్ ఘురానా మోసం రాష్ట్రపతికి బిల్లు పంపి రాష్ట్రంలో ఆర్డినెన్స్ డ్రామా చేస్తుందని ఆరోపించారు. బీసీలకు 42% కోటపై ఆర్డినెన్స్ కు రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం చట్టపరంగా వీలుకాదని తెలిసి సీఎం రేవంత్ చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాట తప్పడం సీఎం రేవంత్ కు అలవాటేనని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం బీసీలకు 42 శాతం కోట ఇవ్వాల్సిందే అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు నాలుగు వేల పెన్షన్ ఇస్తామని మహిళలకు 2500 ఇస్తామని తులం బంగారం ఇస్తామని ఎలా హామీ ఇచ్చి తుంగలదొక్కారన్నారు అదేవిధంగా నేడు బీసీలను కూడా మాయమాటలతో తుంగలో తొక్కుతున్నారు అన్నారు.అవసరమైతే ముఖ్యమంత్రి ,తన సహచర మంత్రులను తీసుకొని ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆమరణ నిరాహార దీక్ష చేయాలి తన ప్రాణాలైనా అర్పిస్తా కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు ఇవ్వాల్సిందే అని కేంద్రప్రభుత్వం దగ్గర ఫైట్ చేసి రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్డ్ లో పెట్టాలి అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు

## జగిత్యాల జిల్లా పట్టణంలో పోలీసుల స్పెషల్ డ్రైవ్

- నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు రోడ్డు ఎక్కితే వదిలేదు లేదు జగిత్యాల సీఐ కరుణాకర్
- ట్రాఫిక్ రూల్స్ పాటించాలని రాంగ్ రూట్ ప్రయాణం చేయవద్దని హెచ్చరిక జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం






**(తెలంగాణ దినపత్రిక ప్రతినిధి జగిత్యాల ) 11-07-2025 :**జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,డీఎస్పీ జగిత్యాల సూచనలతో శుక్రవారం పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేషం.నెంబర్ ప్లేట్ బండి పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధిస్తూ వాహన దారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు.ఇకపైన జగిత్యాలలో వాహందా రులందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్ ని క్రమం తప్పకుండా పాటించాలని సూచించారు.

## ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జులై 11 :**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో శుక్రవారం స్థానిక బిజెపి మండలపార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ,కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల పార్టీ ఆఫీసులో రక్తదాన శిబిరం నిర్వహించి, మండల కేంద్రంలోని శ్రీ రామాలయ దేవాలయం లో పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అందరు కలిసి బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక మండేపల్లి చౌరస్తాలో బండి సంజయ్ ఫ్లెక్సీ ముందర కేక్ కట్ చేసి,పార్టీ కార్యాలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకుడు ఆడెపు రవి,బిజెపి మండల జనరల్ సెక్రెటరీ ఇటుకల రాజు,కోసిని వినయ్, రెడ్డి మల్ల ఆశీర్వాదం, చిలువేరి ప్రశాంత్,పోకల శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మేకల సురేష్,జంగం కిషన్, నాగుల బొజ్జ,బలగం భాస్కర్, రెడ్డి మల్ల అమరగుండ సురేష్,జలపతి మధుసూదన్,మహిళ పార్టీ నాయకురాలు కోడం భవిత,కటకం పల్లవి,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- పార్టీ కార్యకర్తలు సమిష్టితో పనిచేయాలి..
- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..



**చిగురుమామిడి,జులై11 (తెలంగాణ పత్రిక):**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు సమిష్టితో పనిచేసి మండలంలో పార్టీ సత్తా చూపించాలని మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య అన్నారు. మండ లంలోని బొమ్మనపల్లి లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని గ్రామశాఖ అధ్యక్షులతో వారికి దిశా నిర్దేశం చేశారు.ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్,యాల్ల జనార్ధన్ రెడ్డి,బుర్ర తిరుపతి గౌడ్,గీట్ల తిరుపతి రెడ్డి,బోయిని రమేష్, ఎస్ కే సిరాజ్ పాషా,సన్నీళ్ల మల్లేశం,కలువల సంపత్ రెడ్డి, ఏంద్ర నారాయణ,కొమ్ము కొమురయ్య,రావుల వెంకన్న,పిల్లి వేణు,కత్తుల రమేష్,బిల్లా వెంకట్ రెడ్డి,తోడేటి శ్రీనివాస్, శ్యామకూర సంపత్ రెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత మరియు నగదు రహిత లావాదేవీల అవగాహన సదస్సు



**మల్లాపూర్ జూలై 11 (తెలంగాణ పత్రిక) :**కే డి సి సి బ్యాంక్ బ్రాంచ్ మల్లాపూర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లాపూర్ స్కూల్ పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. బ్రాంచ్ మేనేజర్ భూక్య ప్రవీణ్ మాట్లాడుతూ బ్యాంకు నుండి జరిగే ఆర్థిక లావాదేవుల గురించి మరియు నేటి సమాజంలో సైబర్ క్రైమ్ దాడుల నుండి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది . మరియు బ్యాంకు ద్వారా డిపాజిట్స్ మరియు లోన్స్ గురించి తెలపడం జరిగింది మరియు ఇన్సూరెన్స్ స్కీమ్స్ గురించి తెలపడం జరిగింది .. మరియు పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మల్లాపూర్ సంఘ సెక్రెటరీ పాదం భూమేష్ బ్యాంక్ సిబ్బంది శ్రావణ్ , రంజిత్ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# వృక్షాలే మన జీవనాధారం

- వన మహోత్సవంలో మొక్కలు నాటి సంరక్షించాలి
- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జులై 11 :పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . వన మహోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని శిల్పా గార్డెన్స్ లోశేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ శషిరేఖ తో, యూబీడి అధికారులతో, స్థానిక అసోసియేషన్ సభ్యులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి శిల్పా గార్డెన్స్ లోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్లకార్డులతో ర్యాలీ చేపట్టారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, చెట్ల యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్సవాన్ని చేపడుతున్నామని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయో డైవం సిటీ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ అమృత, మేనేజర్ యూసుఫ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, యూబీడి సూపెర్వైసోర్ గోపాల్, శిల్పా గార్డెన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హరి కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గోపాల్, ట్రెజరర్ గణేష్, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, మెంబర్స్ రామ్ కిషోర్, సురేష్, యూ.ర్ రావు, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా గోరింటాకు మహోత్సవం



మల్లాపూర్ : జూలై 11 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండలంలోని పాతదాంరాజ్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని గోరింటాకు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు చేతులకు గోరింటాకు పెట్టుకుని సందడి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రతీ ఏటా ఈ సంప్రదాయాన్ని మహిళలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భవాని అనురాధ, అరుణ్, జెమ్లానాయక్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మానుకోట జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఈరోజు మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం వడ్డెర గూడెం మీరా% మానుకోట జిల్లా అధికార ప్రతినిధి, గూడూరు మండల ఇన్చార్జి మిడతపల్లి యాకయ్య మాదిగ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని అన్నారు. ఈనెల 13వ తారీకు ఆదివారం రోజున మందకృష్ణ మాదిగ మానుకోట జిల్లా సభకు విచ్చేయుచున్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు అందరూ మానుకోట సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి, జిల్లా నాయకులు బుడిగే శ్రీరాములు, వెంకటనారాయణ, దేవేందర్, చంద్రయ్య, మల్లయ్య, బతుకమ్మ, ఐలమ్మ, నరసమ్మ, వడ్డెర గూడెం గ్రామానికి చెందిన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ ఎలక్షన్స్‌ను ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాల







ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో జూలై 11 (తెలంగాణ పత్రిక) :మామిల్లగూడెం : శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం శాఖలో మాక్ ఎలక్షన్స్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఆచరణలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటర్లుగా, అభ్యర్థులుగా, పోలింగ్ అధికారులుగా పాలు పంచుకొని ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు. అభ్యర్థులు ప్రచారం చేస్తూ తమ లక్ష్యాలు, అభిప్రాయాలను తెలియజేసారు. చివరికి ఓటింగ్ ప్రక్రియ అనంతరం విజేతను ప్రకటించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీ విద్య గారు మాట్లాడుతూ, “ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత మరియు ప్రజాస్వామ్య విలువలపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది,” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజిమ్ చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, డీన్ ఉమ, పిఈటీ కృష్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఓడితల ప్రణవ్



జమ్మికుంట జూలై 11 (తెలంగాణ పత్రిక) :శుక్రవారం రోజు జమ్మికుంట పట్టణంలో పలు కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వోడతల ప్రణవ్ బాబు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హుజురాబాద్ వారి వెంట జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి,సుంకరి రమేష్, పుల్లూరి సదానందం, ఎర్రం సతీష్ రెడ్డి, బొంగోని వీరన్న, రావికంటి రాజు, కుదాడి రాజయ్య, రామ్ రెడ్డి అజయ్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# రామంచలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

- రెండు రోజులపాటు పెద్ద ఎత్తున సాగిన వేడుకలు..
- దర్గా నిర్వాహకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు..






చిగురుమామిడి,జూలై 11 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా :చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో రెండు రోజులపాటు ఉర్సుఉత్సవాలను దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. జిల్లాలోనే రెండో అతి పెద్దదిగా పేరొందిన ఈ దర్గాను ఉర్సు ఉత్సవాలకు విద్యుత్ బల్బులతో,పూలమాలలతో అద్భుతంగా ముస్తాబు చేశారు. దర్గాలో ఈనెల 10న రాత్రి నుండి 11న తెల్లవారుజాము వరకు నగ్రా వేణుగోపాల్ రెడ్డి ఇంటి నుండి గంధం తీసుకొని ప్రత్యేక పార్థనలు చేస్తూ ర్యాలీగా దర్గా వద్దకు చేరుకున్నారు. ఈ ర్యాలీలో మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా పలు ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా వద్ద పెద్ద ఎత్తున హాజరైన భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమంతోపాటు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కరీం ఖాన్ తెలిపారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని,భక్తులకు అన్నదానం సైతం ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు నిర్వహకుడు కరీంఖాన్ వివరించారు. సందల్ ఊరేగింపులో పలు ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రెండు రోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మహమ్మద్ కరీం ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరీద్ బాబా, జిలాని, అఫ్జల్ ఖాన్,లడ్డు, షారుక్,ఇమ్రాన్,నవీన్, మహమ్మద్ నవాజ్, అజీజ్ ఖాన్, సిద్ధంకి రాయమల్లు,ఖాతా తిరుపతి,రాచకొండ సంపత్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీసు శాఖ ఆధ్వర్యంలో మొబైల్ హాస్పిటల్

- అంబులెన్సు సేవలు ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్
- ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 11 (తెలంగాణ పత్రిక) : కొత్తగూడెం : చర్ల మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభించడం జరిగింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో పాటు, జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించడం జరిగింది. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం, కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని, కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం, భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు. ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ. శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహనా ర్యాలీ

- సరైన సమయంలో గర్భధారణ, గర్భముల మధ్య అంతరము తల్లి బిడ్డలకు క్షేమదాయకం



జమ్మికుంట జూలై 11 (తెలంగాణ పత్రిక) :ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం,ఒక్కరు ముద్దు ఇద్దరు వద్దు,బాల్య వివాహాలు నరకానికి వాకిళ్లు పరిమిత కుటుంబం అపరిమిత ఆనందం,మేమిద్దరం మాకు ఇద్దరు, అపరిమిత కుటుంబం మానవ ప్రగతికి అవరోధం,అధిక జనాభా అనర్థాలకు మూలం వంటి నినాదాలతో ప్రపంచ జనాభా దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ మాట్లాడుతూ ప్రతి ఏటా జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు అని ఇది ప్రపంచ జనాభాలో పెరుగుతున్న సవాళ్లు, ప్రభావాలపై అవగాహన పెంచడానికి ఉద్దేశించిన ప్రపంచ కార్యక్రమం. పెరుగుతున్న జనాభా చాలా ఆందోళన కలిగించే విషయంగా అందుకే ప్రపంచ జనాభాకు సంబంధించిన కుటుంబ నియంత్రణ, లింగ సమానత్వం, పేదరికం, మాతృ ఆరోగ్యం, మానవ హక్కులు వంటి జనాభా సమస్యలపై ప్రజలకు అవగాహన పెంచడమే ప్రపంచ జనాభా దినోత్సవ లక్ష్యం. సామాజిక, ఆర్థిక, పర్యావరణ సమస్యలను విశ్లేషించడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటారు. అధిక జనాభాతో పలు సమస్యలు వస్తున్నాయని ఒక దేశ ప్రగతి అభ్యున్నతి ఆ దేశ జనాభా పై ఆధారపడి ఉంటుంది అని కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత: విద్యను ప్రోత్సహించడం వంటి సేవలకు ప్రాముఖ్యతను అందించడం జనాభా పెరుగుదలను నియంత్రించడానికి ముఖ్యమైనవని అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన ర్యాలీ లో వైద్యులు డాక్టర్ చందన, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్స్ రత్నకుమారి,అరుణ, కుసుమకుమారి, సదానందం, సాయికుమార్ నర్సింగ్ ఆఫీసర్,ఆరోగ్యశాఖ సిబ్బంది నరేందర్,సరళ,మంజుల, పర్వీన్,సావిత్రి,రజిత,సంధ్య వాణి,రాధా మరియు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా రోడ్డుమీద ఆగి ఉన్న స్కూల్ బస్సు పట్టించుకునే నాథుడే లేడా

- అధికారుల నిర్లక్ష్యమా యాజమాన్యం నిర్లక్ష్యమా
- బిఆర్ఎస్వి యువ నాయకులు వోల్లాల శ్రీకాంత్..




వీణవంక ప్రతినిధి, జులై 11( తెలంగాణ పత్రిక) :వీణవంక మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో సీబీఎస్సీ కాకతీయ విద్యాసంస్థల బస్సు నడిరోడ్డుపై గత మూడు రోజుల నుండి ఎవరు పట్టించుకోవడంలేదని దీన్ని వెంటనే సంబంధిత అధికారి బస్సును సీజ్ చేయవలసిందిగా బిఆర్ఎస్వి హుజురాబాద్ నియోజకవర్గం సీనియర్ నాయకులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...అధికారుల నిర్లక్ష్యమా! యజమాన్య నిర్లక్ష్యమా! పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న సీబీఎస్సీ పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న విద్యను వ్యాపారం చేస్తూ, ధనార్ధనయ ధ్యేయంగా పనిచేస్తున్న కాకతీయ విద్యాసంస్థల యజమాన్యంపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అలాగే మిగిలిన బస్సులను కూడా పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి టీ ఎస్ 02టీ 2721 బస్సును వెంటనే సీజ్ చేయాలని కోరుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న యజమాన్య నిర్లక్ష్యంపై సంబంధిత అధికారి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని డిమాండ్ చేశారు.

## అనేక రోడ్డు ప్రమాదాలు జరిగిన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయలేకపోవడానికి కారణాలు ఏంటి

- ఎన్‌ఎచ్ అండర్ బ్రిడ్జిల వద్ద లైట్లు ఎందుకు ఏర్పాటు చేయట్లేదని సీరియస్ అధికారులపై మండిపడ్డ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్




తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 11 :- ఇచ్చొడ, నెరడిగొండ, బోథ్, గుడిహత్నూర్ లలో సెంట్రల్ లైటింగ్ల నిర్మాణాలపై ప్రతిపాదనలు పంపిన పురోగతిపై ఆరా (బీఎస్ఎన్ల్) సిగ్నల్ రాక అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అధ్యక్షతన ఆదిలాబాద్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి అభివృద్ధి సమన్వయ మరియు మానిటరింగ్ కమిటీ (దిశ) సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గారు మాట్లాడుతూ (పిఎంఈజీపీ) లో అమాయకమైన లబ్ధిదారులకు సిబిల్ లేక నష్టం జరుగుతుందని వారికి సిబిల్ లేకుండా లోన్లు అందజేసి ఉపాధి కల్పించాలని అన్నారు. అదేవిధంగా ఇచ్చొడ మరియు బోథ్ మార్కెట్ యార్డులో నూతన గోడౌన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని వాటి పురోగతిపై ఆరా తీశారు. నేషనల్ హైవే అధికారిపై తీవ్రంగా మండిపడ్డారు. దేవపూర్ ఎక్స్ రోడ్డు నుంచి నేషనల్ హైవే రోడ్లు ఉన్నయని అనేకమైన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న కూడా ఒక్కదగ్గర కూడా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయట్లేదని మండిపడ్డారు. పలు చోట్ల ఉన్న అండర్ బ్రిడ్జిల వద్ద ఒక్కదగ్గర కూడా లైట్లు లేవని రాత్రి పూట వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని మండిపడ్డారు. అదేవిధంగా (బీఎస్ఎన్ల్)శాఖ అధికారులకు సూచనలు చేస్తూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నెట్వర్క్ వచ్చేలా చర్యలు చేపట్టాలని ఎక్కడ కూడా సిగ్నల్ రావట్లేదని అత్యవసర పరిస్థితుల్లో సిగ్నల్ రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అనేక సార్లు తన దగ్గరకు వచ్చి వాపోయారని అన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

- ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11 :** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోటగిరి శ్రీనివాస్ గారి అధ్యక్షతన ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య,రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్,బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్,స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు.15వ తేదీన హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని,33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు.ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు,వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే,ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తో పాటు,రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ...అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్,ప్రణీల్ చందర్,సుర్వి యాద దేవిరవిందర్ సుప్ప ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న సిద్దగోని శ్రీనివాస్ వల్లూరి వీరేష్,నవీన్,సాగర్, రాజేష్,మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు, ఖాతాదారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బ్యాంక్ మేనేజర్

- యూనియన్ బ్యాంకు ఎదుట రైతులు, ఖాతాదారులు ఆందోళన



**తెలంగాణ పత్రిక చారకొండ :**-చారకొండ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ లోని రైతులు, ఖాతాదారుల పట్ల బ్యాంకు మేనేజర్ రమేష్ నిర్లక్ష్యం వహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని నిరసిస్తూ యూనియన్ బ్యాంక్ ఎదుట రైతులు, ఖాతాదారులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు, ఖాతాదారులు మాట్లాడుతూ బ్యాంకు అధికారులు బ్యాంకులో నెట్ వర్క్ రావడం లేదని మధ్యాహ్నం రెండు గంటల నుంచి బ్యాంకుకు తాళం వేశారని అన్నారు. ఉదయం రైతుల నుంచి క్రాపు లోన్లు కట్టించుకుని డాక్యుమెంట్లు తీసుకోవడం లేదని అన్నారు. బ్యాంకులో ఏదైనా సమస్య గురించి మేనేజర్ రమేష్ ను అడిగితే సమాధానం చెప్పకుండా రైతులు, ఖాతాదారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పంట రుణాలు, గోల్డ్ రుణాల కోసం బ్యాంక్ చుట్టూ తిరుగుతున్న రుణాలను సకాలంలో ఇవ్వడం లేదని చెప్పారు. బ్యాంకు ముందు రైతులు, ఖాతాదారులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఏఎస్ఐ అంజయ్య సిబ్బందితో వచ్చి ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి నచ్చచెప్పి బ్యాంకు మేనేజర్ రమేష్ తో రైతులు, ఖాతాదారులతో మాట్లాడివ్వడంతో ఖాతాదారులు, రైతులు ఆందోళనను విరమించారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతులు, ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు, ఖాతాదారులు కోరుతున్నారు.

# నిరంతర ప్రజాసేవకుడు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు



**భీమదేవరపల్లి మండల ప్రతినిధి: జూలై 11, (తెలంగాణ పత్రిక) :**భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు. మండల కేంద్రం ముల్కనూర్ లో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం ముల్కనూర్ సుధాకర్ మెమోరియల్ హాస్పటల్ లో పేషంట్ లకు డాక్టర్ సుధాకర్ తో పండ్లను పంచడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ స్కూలు చిన్నారులకు కూడా పండ్లను పంచడం జరిగింది. అధ్యక్షులు శ్రీరామ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో నిరంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకోసం పని చేసే బిడ్డా ప్రజలకోసం కొట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటం చేస్తూనేజన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కానుకగా కేంద్రమంత్రి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 10.వ.తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందించే సైకిళ్లను భీమదేవరపల్లి మండలంలోని .హైస్కూళ్లలో ఎంఈఓ ద్వారా పంపించిన జాబితా ఆధారంగా ఆయా హాస్కూల్ లలోని టెన్త్ విద్యార్థులందరికీ సైకిళ్లను నెలలోపుగా ఆయా పాఠశాలలోనే ఎంఈఓ మరియు హెచ్ఎం తో కలిసి అందించనున్నామని తెలిపారు అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1-6 తరగతి పిల్లలకు మోడీ కిట్టు సైతం త్వరలో కేంద్రం మంత్రి అందించనున్నారని తెలియజేశారు అభివృద్ధే లక్ష్యంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించేందుకు పరితపించే గొప్ప నాయకుడు బండి సంజయన్న ఆయన జన్మదినమే సామాజిక కార్యక్రమాలకు పెద్దపీట అని కొనియాడారుఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్ జిల్లా నాయకులు ఊస కోయిల కిషన్, దొంగల వేణు, పోడేటి బిక్షపతి, మండల నాయకులు ములుగు సంపత్, దొంగల రాణా ప్రతాప్, బండారి కరుణాకర్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి,కంకల సదానందం, బొజ్జపురి పృథ్వీరాజ్,లక్కిరెడ్డి మల్లారెడ్డి, మహిళా నాయకురాలు అంబీర్ కవిత, చరిష్మా, మరియు అలుగు భాస్కర్, కాలేరు వికాస్, ముందేడ్ల విజయ్, గుములాపురం మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

- పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన పోలీసు కమిషనర్







**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11:** ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్నటువంటి నేరాల నియంత్రణకు మరియు కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐపీఎస్., ఈ సందర్భంగా తెలియజేశారు.నేడు నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో నిర్వహిస్తున్నటువంటి పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణలో భాగముగా నేడు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో గల కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి అనగా ఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము మరియు గోప్యత పాటించాలని అటువంటి విషయాలను క్షుణ్ణంగా వివరించడం జరిగింది.నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి మరియు నేర స్థలానికి జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏ ఏ పద్ధతులని వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించె వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను మరియు కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది. ఇట్టి శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్ స్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి మరియు సంబంధిత అధికారికి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలి అని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని హితవు పలికారు.ఈ సందర్భంగా నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి మరియు ట్రైనింగ్ సి టి సి ఎ సి పి శ్రీ మస్తాన్ అలీ, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన

- ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**హుస్నాబాద్, జులై 11 (తెలంగాణ పత్రిక):**హుస్నాబాద్ పట్టణంలోని రాజరాజేశ్వరీ ఫంక్షన్ హాల్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో "మెగా రక్తదాన శిబిరం" లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ విశ్వాస్ " సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, రక్తదాన శిబిరంలో 52 మంది రక్తదాతలు సహృదయంతో రక్తం ఇచ్చి ఆపదలో ఉన్న వారికి ప్రాణాదాతలుగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. గతంలో 10-15 సార్లు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి గొప్ప మనసును చాటుకున్న వారు రక్తదానం చేయడం చాలా అన్ని దానలో కెల్లా రక్తదానం చేయడం గొప్ప విషయమని వారిని అభినందించారు. కేంద్ర మంత్రి జన్మదిన సందర్భంగా పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు 20, 000 సైకిల్స్ ఉచితంగా పంపిణీ చేసి, పేద విద్యార్థులకు బాసటగా నిలిచారని కొనియాడారు. రాబోయే కాలంలో విద్యార్థులకు మోదీ కిట్ ఇవ్వనున్నట్లు సంజయ్ అన్న గారు తెలిపారు. ఏ పేదవారికి ఆపద ఉన్న సంజయన్న వైపు ప్రజలు చూస్తారని, సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కుమార్ ఎదగడం మా లాంటి నాయకులకు గర్వకారణం, అలాగే గొప్ప విషయమని ఆనందం వ్యక్తం చేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో, సుఖసంతోషాలు ,ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బాణాల జయలక్ష్మి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోల్లపెల్లి వీరాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు బొంగోని శ్రీధర్ గౌడ్, బొమ్మగాని సదానందం, బొనగిరి రవి,పూదరి కిష్టయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, బొల్లి శ్రీనివాస్,పోలోజు రవీందర్, కాదాసు దీపికా, లావుద్య శారద, పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శులు వేల్పుల నాగార్జున్, వడ్డెపల్లి లక్ష్మయ్య, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ,మండల అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఇటిక్యాల కుమారస్వామి,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రైనా నాయక్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కోంకటి కిశోర్, మాజీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బోడిగె వెంకటేష్, మాజీ కార్యదర్శి అశాడపు శ్రీనివాస్,బీజేవైయం పట్టణ ప్రధాన కార్యదర్శి దొంతరబోయిన సాంబరాజు, ఉపాధ్యక్షులు బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి విశ్వనాథుల యాదగిరి, బూత్ అధ్యక్షులు బుర్ర రాజు,పోగుల శేఖర్, బొనగిరి రాజేష్, వరికోలు నాగరాజు, మోర రమేష్, నమిలికొండ శ్రీనివాస్, నాయకులు పచ్చిమట్ల రాంబాబు, వొద్దుల అశోక్ , భూక్యా నవీన్ నాయక్, బీసా శ్రీకాంత్, అవదూర్తి వేణు గోపాల్, మాచర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ





**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 11 (తెలంగాణ పత్రిక):** ఈ రోజుల్లో యువత పుట్టినరోజు, పెళ్లిరోజు పార్టీల పేరుతో ఆడంబరాలకు పోయి వృధా ఖర్చు చేస్తున్న తరుణంలో ఇలాంటి పాశ్చాత్య సంస్కృతికి తాను వ్యతిరేకం అని నిరూపించింది మండలంలోని బామ్ని (కే) గ్రామానికి చెందిన విద్యార్థిని కామటి హాసిని. శుక్రవారం తన పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని రామకృష్ణ విద్యా శాఖలో చదువుతున్న విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేసి తన సేవా దృక్పథాన్ని చాటి తోటి వారికి ఆదర్శంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ గంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణతో పాటు సేవా భవ దృక్పధాన్ని అలవర్చుకోవడం ఎంతో అభినందనీయమని ఆమెను కొనియాడారు. రానున్న రోజులలో విద్యార్థులు పుట్టినరోజు వేడుకలకు డబ్బులు వృధా ఖర్చు పెట్టే బదులు హాసిని చేసిన ఆలోచనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు కామటి కవిత, వినోద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతగా, వేగంగా పనులను పూర్తి చేయాలి

- అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 11 (తెలంగాణ పత్రిక):** నాణ్యతగా, వేగంగా పనులను పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శుక్రవారం హుస్నాబాద్ మునిసిపాలిటీకి సంబంధించిన టియుఎఫ్ఐడిసి పనులపై సమీక్షా సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ సిద్ధిపేట ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయంలో హుస్నాబాద్ మునిసిపల్ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్), డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) మరియు కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సందర్భంగా అదనపు కలెక్టర్ వివిధ పనుల పురోగతిని పరిశీలించారు. పనుల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు, వేగంగా పూర్తి చేయాల్సిందిగా అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఆదేశించారు. ప్రజలకు ప్రయోజనం కలగాలంటే సకాలంలో ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# బేతిగల్ అంగన్వాడీ -2 లో కూలిన ప్రహరీ గోడ

- భయాందోళనలో పిల్లలు పట్టించుకోని అధికారులు



**వీణవంక ప్రతినిధి, జులై 11( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం బేతిగల్ గ్రామంలోని బస్టాండ్ సమీపాన ఉన్న అంగన్వాడి 2 లో ప్రహరీ గోడ కూలిపోవడంతో అంగన్వాడి పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా డ్రైనేజీ పక్కన నిర్మించిన గోడను నామమాత్రంగా నిర్మించడంతో, మురికి కాలువ అంచును నిర్మించిన గోడ, ప్రతి వర్షాకాలం పాక్షికంగా దెబ్బతిని, ఇటీవల కురిసిన వర్షాలకు ప్రమాదవశాత్తు కూలి, డ్రైనేజీలో పడడం జరిగింది. డ్రైనేజీ కాలువ ప్రక్కనే ఐదు ఫీట్ల లోతు ఉండడంవల్ల, అంగన్వాడికి పిల్లలకు ప్రమాదకరంగా మారింది. అంతేకాక ప్రక్కన నిర్మించినటువంటి మరుగుదొడ్ల గోడలకు బీటలు రావడంతో, ముందస్తు జాగ్రత్తతో, వాటిని వాడడం మానివేసి తాళం వేయడం జరిగింది. అంగన్వాడి పిల్లలకు ప్రహరీ లేక రక్షణ కరువైందని, నిత్యం భయభ్రాంతులతో పిల్లలతో గడుపుతున్నారు. ప్రభుత్వం వెంటనే మేల్కొని, ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డిని కలిసిన పంబళ్ళ దుర్గాప్రసాద్



**సంగారెడ్డి జూలై 11 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం :**హైదరాబాదులో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి గారిని మరియు సభ్యులు కలవడం జరిగినది. భూ సమస్యలపై చైర్మన్ కోదండరామిరెడ్డికి మరియు ఎక్స్ ఎం ఎల్ సి భూమిని శ్రీని గారినినికలసి వినతి పత్రం సమర్పించారు. ఇందుకు సంబంధించి ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబళ్ల దుర్గ ప్రసాద్ మరియు జిల్లా నాయకులు కె రవీందర్, జై గోపాల్, జై మోహన్ రాజ్ గార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తంబళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. జిల్లాలోని భూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా. ఆయన స్పందిస్తూ త్వరలోనే జిల్లాలో పర్యటించి సమస్యలు పరిష్కారానికి ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలపడం జరిగినది. జిల్లాలో ఎక్కడ చూసినా భూమి సమస్యలు ఉన్నాయి కాబట్టి అట్టి సమస్యలను పరిష్కార కోసం చైర్మన్ దగ్గరికి రావడం జరిగినది, జిల్లా మండలంలో గాని జిల్లా కలెక్టర్ ఆఫీసులలో గాని పనులు కావడం లేదు కానీ అందువల్ల చైర్మన్ కోదండరామిరెడ్డి గారిని కలవడం జరిగినదని పంబల దుర్గ ప్రసాద్ తెలిపారు.

# అ జనగామ వేణుగోపాలరావు అసెంబ్లీ జాయిం కన్వీనర్



**అక్కన్నపేట. తెలంగాణ పత్రిక :**అక్కన్నపేట. మండల్.. జిల్లా సిద్దిపేట్ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, ఎంపి బండి సంజయ్ అన్నదాన కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేశారు. వారి భాషలో బండి సంజయ్ క్షేమం గురించి వారి దైవాలకు ప్రత్యేక గీతాలు ఆలపించారు. ఈ గ్రామాలలో బిజెపి కేంద్ర సహాయ మంత్రి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది

## కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**గంగాధర మండలం (తెలంగాణ పత్రిక జులై 11) :**గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు గంగడి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి మరియు దూలం కళ్యాణ్ ఆద్వర్యం లో ఉచిత నేత్ర వైద్య శిబిరం మరియు రక్త దానం చెట్లు నాటడం జరిగింది అనంతరం కొండయ్యాపల్లి మరియు ర్యాలపల్లి లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజల ప్రశాంత్ దళిత మొర్చ జిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్ మల్యాల ఆంజనేయులు దాసరి, జాతరగొండ మహేష్, కాంపెల్లి తిరుపతి, సర్వ్ శ్రీనివాస్, దాసరి రాజు, మల్యాల పోషయ్య, నాగుల వెంకటేష్, రెగుల భార్గవ్, గుంటుకు మల్లన్న, సుమన్, అనిల్, నరేష్,దూలం సత్తయ్య, ప్రశాంత్,లింగ చారి, విజయ్, శ్రీధర్, గర్వందుల తిరుపతి, విజయ్ మరియు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బీసీ బిల్లు రిజర్వేషన్ క్యాబినెట్ లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం..ప్రణవ్

- **ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు**
- **హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు**



**హుజురాబాద్ జూలై 11 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఇల్లంద కుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి,ముక్యంగా బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందుకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 13 14 తేదీల్లో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- **షేక్ మీర్ యూసుఫ్ అలీ,ఎండి సలీం ఆవాజ్ జిల్లా నాయకులు**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 11 (తెలంగాణ పత్రిక) :**భువనగిరి పట్టణం లోని సుందరయ్య భవనంలో ఈ నెల 13 14న గద్వాల పట్టణంలో జరిగే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం రోజున కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లానాయకులు షేక్ మీర్ యూసుఫ్ అలీ ఎండి సలీంలు మాట్లాడుతూ..రాష్ట్రంలో మైనార్టీల పేదరికం, నిరక్షరాస్యత,నిరుద్యోగం,వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక,ప్రజాస్వామ్య, పరిరక్షణ,రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ అని అన్నారు బిజెపి పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్లతో మైనార్టీల ఇండ్లు కూల్చివేస్తున్నారనీ,విద్వేష,విష బీజాలు ప్రజల మదిలో నాటుతూ మరోవైపు రాజ్యాంగంపై దాడి చేస్తూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.ఈ నేపథ్యంలో మైనార్టీల వాస్తవ జీవితాలను, వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించి మతోన్మాద శక్తులు సృష్టించిన అపోహలు, అపార్థాలని దూరం చేసి మైనార్టీలపై జరుగుతున్న అసత్య,విద్వేశ ప్రచారాలను ఎండగడుతూ ప్రజలలో చైతన్యం కలిగించి లౌకికవాదాన్ని,మత సామరస్య విధానాలను ముందుకు తీసుకెళ్లి దేశ ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించ వలసిన బాధ్యతను ఆవాజ్ గుర్తించింది.ఈ విషయాల పై తెలంగాణ మూడవ రాష్ట్ర మహాసభలలో అనేక విషయాలను చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను నిర్ణయించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్ షేక్ ముక్తార్ హుస్సేన్ ఇక్బాల్ ఎండి సైఫ్ ఎండి సాజిద్ ఎండి నిహాల్ ఎండి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదామును పరిశీలించిన అధికారులు



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూలై 11 (తెలంగాణ పత్రిక):**రాష్ట్రంలోని అన్ని ఈవిఎం గోదాముల తనికిలో బాగంగా శుక్రవారం హైదరాబాద్ నుండి అదనపు చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ మరియు ఈవిఎం నోడల్ ఆఫీసర్ హరిసింగ్, ఈవిఎం కన్సల్టెన్సీ ఆఫీసర్ ప్రసాద్ కలెక్టర్ పక్కన గల ఈవిఎం గోదామును జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి పరిశీలించారు. లాగ్ బుక్ ను పరిశీలన చేసి అందులో సంతకం చేశారు. సెక్యూరిటీ మరియు సిసి కెమెరా మానిటరింగ్ రూమ్ పని తీరును పరిశీలించారు. ఈవిఎం గోదాం చుట్టు 24/7 గట్టి బందోబస్తుతో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. రెవెన్యూ అధికారులు తరచు పర్యవేక్షణ చెయ్యాలని సూచించారు.

## రెండు ట్రాక్టర్ ల బ్యాటరీలు చోరి



**మంగపేట,జూలై 11(తెలంగాణ పత్రిక) :**ములుగు జిల్లా మంగపేట మండలం లో రైతులు పొలాల్లో పెట్టిన ట్రాక్టర్ బ్యాటరీ లు దొంగతనానికి గురవుతున్నాయి అని తిమ్మంపేట గ్రామానికి చెందిన రైతు ఎగ్గడి అర్జున్ అన్నారు.తిమ్మంపేట గ్రామానికి చెందిన ఆక ఓంకార్, మంచాల సతీష్ గ్రామ శివారులో ఆరు మోరిలవద్ద పొలంలో పెట్టిన ట్రక్టర్ బ్యాటరీలు బుధవారం రాత్రి చోరీకి గురైనాయని సుమారు ఒక్కో బ్యాటరీ15000 వేల వరకు ఉంటాయని బాధితులు వాపోయారు.ఈ గ్రామం లో నే కాకుండా మండలంలో మరికొన్ని గ్రామాలలో కూడ బ్యాటరీలు చోరీకి గురైనట్లు తెలుస్తుందని అన్నారు.నాట్ల సీజన్ కావడం తో భారీగా నష్టపోవడం జరుగుతుంది అని,పోలీసులు చోరీలు జరగకుండా చూడాలని వారు కోరారు.

## ఆటవీ ప్రాంతంలో కోటి రూపాయల వ్యయంతో మొబైల్ హాస్పిటల్ అంబులెన్స్ సేవలు ప్రారంభోత్సవం

- **ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**
- **ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్**





**చర్ల జులై 11(తెలంగాణ పత్రిక) :**చర్ల మండల సమీపంలో ఉన్న చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో శుక్రవారం మొబైల్ హాస్పిటల్, అంబులెన్స్ సేవలను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ లు పాల్గొన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించారు. చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తెలిపారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం, కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని, ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని, ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందవలసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయమని



అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన యాంపురం, భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు. ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటీ రోడ్డును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, చర్ల సీఐ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ శ్రీనివాస్, ఎస్ఐలు నర్సిరెడ్డి, కేశవలు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- **10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు**
- **కోటి రూపాయల నిధులతో సిసి రోడ్ల నిర్మాణాలు**
- **ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి సంపక్తి భోజనం నాకు సంతృప్తినిచింది.**
- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**





**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 11 ( తెలంగాణ పత్రిక ) :**తెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కదంబాపూర్, తొగరాయి గ్రామాలలో కోటి 5 లక్షల రూపాయలతో సిసి రోడ్లు డ్రైనేజీలా నిర్మాణాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టారు. తొగర్రాయి గ్రామంలో సమ్మక్క సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రహరీ, ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కదంబ పూర్ లో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభించారు.

అనంతరం కదాంబాపూర్ తొగర్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలోవారు మాట్లాడుతూ, పేదలకు ఇల్లు, రేషన్ కార్డులు అందించి మహిళలను మహారాణులు గా మార్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రెండు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల రేషన్ కార్డుల మంజూరి పత్రాలను అందించారు.రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి రూ. 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు రూ. 500 ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి 10 సంక్షేమ కార్యక్రమాలను ఇప్పటివరకు నెరవేర్చమని అర్హులైన ప్రతి కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కె దక్కుతుందన్నారు. అలాగే గ్రామాల్లో అనేక అభివృద్ధి పథకాలను, రోడ్లు, డ్రైనేజీలు రవాణా వంటి మౌలిక సదుపాయాలను చేపట్టడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం గ్రామాలలో మానేరు పరివాగ ప్రాంతం నుండి ఇసుక, మట్టిని అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మానేరు పరివాహక ప్రాంతం నుండి ఇసుకను లారీల ద్వారా విక్రయించకుండా





కేవలం గ్రామాలలో ట్రాక్టర్ ద్వారా నియోజకవర్గంలో ఉదయం 6 గంటల నుండి సాయంకాలం 6 గంటల వరకు సరఫరా చేసే విధంగా సౌకర్యాన్ని కల్పించామని ప్రజలకు విడతల వారీగా ఇచ్చిన హామీలన్నీ అమలు పరుస్తామని ఎంతమంది ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటే అంతమందికి అందించేందుకు కృషి చేస్తామని రైతులకు ఎలాంటి కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తున్నామని రైతు బీమా రైతు భరోసాను అందిస్తున్నామని తెలిపారు. ప్రజలకు తాను తమ నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఏ సమయంలోనైనా ప్రజల కోసమే సేవ చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. గర్రెపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని రాబోవు రోజులో ప్రతి మహిళకు సంవత్సరానికి రెండు చీరలు అందించేందుకు కృషి చేస్తున్నామని గతంలో మహిళ గ్రూపులకు కొనసాగించిన పావలా వడ్డీ రుణాలు గ్రూపు సభ్యులలో మరణించిన వారికి బీమా సౌకర్యాలను తిరిగి కల్పిస్తున్నామని ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరమునర కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని పేర్కొన్నారు. త్వరలో మహిళలతో పెద్దపల్లి హెడ్ కోటర్ లో మంత్రి సీతక్కతో మహిళలకు సంబంధించిన వివిధ అంశాలపై సమావేశాన్ని ఏర్పాటు కు కృషి చేస్తానని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుందని. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు సాయిరి మహేందర్, దన్ నాయక్ దామోదర్ రావు,, సుల్తానాబాద్ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, కల్లేపల్లి జానీ, ధన నాయక్ శ్రీనివాసరావు, పన్నాల రాములు, అమీరి శెట్టి రాజలింగం, సంతోష్ రావు, ఉస్తేం గణేష్, ఉప్పు సంపత్, ముద్దసాని సురేష్ రెడ్డి, మూల సత్యం గౌడ్, గోస్కుల సదయ్య, కొమురయ్య, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఏ ఈ సచిన్, గద్దం అనిల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్ లో గోరింటాకు సంబరాలు

**వెల్గటూర్ జూలై 10(తెలంగాణ పత్రిక) :**వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో ఆషాడ మాసం సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బిడారి సతీష్ మాట్లాడుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు సమాజంలో జరిగే ప్రతి విషయం తెలియజేప్పాలని సదుద్దేశంతో ప్రతీ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. పూర్వకాలంలో గోరింటాకు ధరించడం వల్ల వర్షాకాలంలో సంభవించే క్రిములు, చిన్న చిన్న బ్యాక్టీరియాలు మన చేతి పైకి రాకుండా గోరింటాకు అడ్డుకుంటుందని తెలిపారు. ఈ





కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.జ్యోతి,రాజేష్,శ్రావణి, అంజలి, సమత,కార్తిక, కళ్యాణి, రజిత, శిరీష. జీ, స్వప్న, సువర్ణ, అనుష, సాహితీ, మంజు భార్గవి, మల్లేశ్వరి, ఆండాళ్, మమత ,శిరీష .సంధ్య, రజిత,మానస, వనిత విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

- **మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్**



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:-** జులై 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని రాయపురపు సారయ్య డీలర్, కనికరపు భాగ్యమ్మ, ఆలకుంట మల్లమ్మ అనువారలు. అనారోగ్యాల కారణాలతో మృతి చెందగా, వారి స్వగృహాలకు వెళ్లి, వారి చిత్రపటాలకు పూలమాలలతో నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అన్ని విధాలుగా ఆదుకుంటామని, అధైర్య పడవద్దని గుండె ధైర్యాన్ని ఇచ్చి, ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మండల కాంగ్రెస్ నాయకులు రూపురెడ్డి వెంకట రెడ్డి, పానుగంటి వీరస్వామి గౌడ్, రాసమల్ల రాములు, గోపగాని శ్రీను, మండల శ్రీను, ఎలమందల సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధియే ప్రభుత్వ లక్ష్యం

- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**గంగాధర జూలై 11 (తెలంగాణ పత్రిక) :**గంగాధర మండలం పలు గ్రామాల్లో రూ. 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది అని గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో పల్లెల్లో అభివృద్ధి జరగక వెనుక బడ్డాయి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల అభివృద్ధి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది అని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం అని పేర్కొన్నారు.ఒద్యారం ప్రభుత్వ పాఠశాలకు 43 ఇంచుల టీవీ, వాటర్ ప్యూరిఫైయర్, బీరువా, విద్యార్థులకు షూలు, స్పోర్ట్స్ డ్రెస్ అందజేసిన మాజీ సర్పంచ్ మునుకుంట్ల సంపత్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న , అజయ్ రావు,రోమల రమేష్, సాయి గౌడ్, గుజ్జల బాపు రెడ్డి, పడిత పల్లి కిషన్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# గిరిజనుల బాధలను అర్థం చేసుకున్న నాయకుడు బండి సంజయ్

- గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు
- తిరుపతి నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు




**హుస్నాబాద్, జూలై 11 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ మండల కేంద్రంలోని అక్కన్నపేట చౌరస్తా వద్ద. భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో భారీ ఎత్తున గిరిజన బిడ్డల సాంప్రదాయ పద్ధతిలో కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ మాట్లాడుతూ పేదల పెన్నిధి గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిన నాయకుడు బండి సంజయ్ అనే గిరిజనుల బాధలు తెలుసుకుని తాగునీటి కష్టాలు తీర్చడానికి ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు బోర్లు వేయించి విద్యుత్ దీపాలు లేకుంటే తండాలలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడానికి కృషి చేశారని అన్నారు జన్మదిన వేడుకలను గిరిజన సంఘాలు నాయకులు., బంజారా ఆడబిడ్డలు., ఆడపడుచుల సమక్షంలో చాలా అంగరంగ వైభవంగా., ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. రాజకీయ రంగంలో మనం అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలి అని తెలియజేశారు. అదే విధంగా అతని కృషి ఒక కచ్చితమైన పట్టుదల., కృషి తో మన కూడా అతని వలే ముందుకు సాగాలి అని గుర్తు చేశారు. ఒక మంచి మనసున్న సాదారణ వ్యక్తి సంజయ్ అని., పేద కుటుంబ నుండి వచ్చిన తను., పేద ప్రజల కష్ట సుఖాలు అని తెలిసిన వ్యక్తి కాబట్టి ఈ రోజు తనను గొప్ప విజయంతో గెలిపిలించిన కరీంనగర్ పార్లమెంట్ ప్రజల కోసం అనుక్షణం పరితపిస్తూ.. జిల్లా.,మండల., గ్రామలు అన్ని తండాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ., అభివృద్ధి పనులను చేస్తూ నీళ్ళ కొరత., ఐ మాక్స్ లైట్ల., వాటర్ ప్లాంట్ పెడుతూ ప్రజల కష్టాలను తీరుస్తూన్న గొప్ప నాయకుడు అని కొనియాడారు. అందుకు నిదర్శనం మొన్న దేశ వ్యాప్తంగా ఎవరు ఊహించిని. , చేయనటువంటి ఎంతో గొప్ప కార్యం. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ,సరస్వతి శిశు మందిరలలో చదువుతున్న సుమారు 20 వేల పేద పిల్లలకు సైకిల్ పంపిణీ చేసి చదువుకోవడానికి మారుమూల ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థుల కష్టాలను తీర్చిన గొప్ప నాయకుడు., మంచి మనసున్న నాయకుడని., ఇలాంటి నాయకుని సమక్షంలో ఒక కార్యకర్త.,ఒక నాయకుడిగా పని చేయడం చాలా చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,లక్కిరెడ్డి తిరుమల రెడ్డి. నియోజకవర్గాల నాయకులు అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, జాయింట్ కన్వీనర్ వేణుగోపాల్ రావు., హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్.,మాజీ హైకోర్టు అడ్వకేట్ రవికుమార్ , అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి., హుస్నాబాద్ మండల అధ్యక్షులు భూక్య సంపత్ నాయక్ గిరిజన మోర్చా నాయకులు: మాజీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు: నునావత్ మోహన్ నాయక్., బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ ముడావత్ సంతోష్ చౌహాన్., మాజీ మండల గిరిజన మోర్చా అధ్యక్షులు లావుడియా రైనా నాయక్, అనిల్ నాయక్ రాజన్ నాయక్., భూక్య ప్రవీణ్ నాయక్., ఇస్లావత్ తిరుపతి., మండల మండల బిసి మోర్చా నాయకులు: సంతోష్ గండిపల్లి., కొలిపాక కిరణ్ మరియు బంజారా నాయకులు , బంజారా ఆడబిడ్డలు.తదితరులు పాల్గొన్నారు.

# మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్య

- మాజీ ఎంపీ నామ అభినందనలు
- గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి ఎంపీ నామ



**తెలంగాణ పత్రిక జులై 11 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉన్న యువకుడిగా సూర్యను అభివర్ణించారు. సూర్య విద్యార్హతలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి అన్నారు. తన లాగే ఓ సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన సూర్య చిన్న వయసులోనే గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి, ఉప సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించటం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని, గతంలో పదిహేడవ లోక్ సభ లో ఎంపీ గా ఉన్నప్పుడు సూర్య దిశా కమిటీ సభ్యునిగా మందలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేసారని గుర్తు చేసుకున్నారు. గారపాటి సూర్య విద్యపై ఉన్న శ్రద్ధ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతోనే ఈ స్థాయికి ఎదగగలిగారని నామ అన్నారు. తన విద్యను సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతున్న సూర్య ఇప్పటికే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కంప్యూటర్స్ లో రెండు, ఎలక్ట్రానిక్స్, న్యాయశాస్త్రం లో ఒక్కోటి చొప్పున నాలుగు డిగ్రీలు పూర్తిచేసి ప్రస్తుతం న్యాయశాస్త్రంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధనలు కొనసాగిస్తున్నానని నామకు తెలిపారు. నామ మాట్లాడుతూ...ఈవిధంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన యువత విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఈస్థాయికి ఎదగడం అందరికి ప్రేరణనిచ్చే విషయం అని నామ అన్నారు. ఉమ్మడి జిల్లాలో యువతకు సూర్య ఒక మార్గదర్శకంగా నిలవాలన్నారు. సూర్య మాట్లాడుతూ... తనకి ఈ గుర్తింపు కేవలం తన వ్యక్తిగత శ్రమ వల్ల మాత్రమే కాదు, తన కుటుంబం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల మద్దతుతో సాధ్యమైందన్నారు. తనకి మార్గదర్శకుడిగా ఉన్న నామ తో భవిష్యత్ లో సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనుకుంటున్నాను అని చెప్పారు. గారపాటి సూర్య ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యతో పాటు తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎందరో అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన చదువు ద్వారా సుదూర గమ్యాలను చేరగలమన్న సందేశాన్ని సూర్య విజయగాథ అందిస్తున్నది, నామ ఆశీస్సులతో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్ల మండలం పూసగుప్ప గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మితమైన మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలు ప్రారంభించిన

- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్
- కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం
- వెంకట్రావు ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం ఆర్ సి జూలై 11 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.చర్ల మండలంలోని చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో ఈ రోజు మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభించడం జరిగింది.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో పాటు, జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు.స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించడం జరిగింది.చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం,కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని,కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని మరియు ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు.ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.సరిహద్దు చత్తీస్గఢ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం,భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు.ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్,చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ . శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం పై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జూలై 11 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన, ఆర్థిక శాస్త్ర విభాగ అధ్యాపకులు శ్రీ బి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సదస్సును ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రపంచ దేశాలలో భారతదేశము ఎక్కువ జనాభా ఉన్నప్పటికిని అత్యధిక యువకులు అత్యధిక వనరులు గల దేశంగా కొనియాడారు. భారతదేశంలోనీ యువకులంతా నైపుణ్యాన్ని పెంచుకున్నట్లయితే ప్రపంచంలోనే దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తాయని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్.వై. ఆంజనేయులు, ఎన్ఎస్-ఎస్ పిఓ పాక ధర్మపురి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ వి వాణి టాస్క్ కన్వీనర్ డాక్టర్ జె శ్రావణ్ కుమార్, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కె.వి.బిక్షమయ్య, కామర్స్ అధ్యాపకులు మనోహర్ వృక్షశాస్త్ర అధ్యాపకులు సుచరణ్ కంప్యూటర్ అధ్యాపకులు శైలజ మరియు కృష్ణ ప్రసాద్ మహేష్ తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్



**గరిడేపల్లి , జులై 11 (తెలంగాణ పత్రిక ):**పేదలకు అండగా ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని ఉత్తమ్ సార్ చొరవతో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఎల్లవుల సందీప్ డాక్టర్ దగ్గర ఉండి గరిడేపల్లి మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ లచ్చతండా గ్రామంలో వాంకుడోత్ మగ్రు కు డాక్టర్ సందీప్ దగ్గర ఉండి వెన్నుపూస సర్జరీ చేపించి దగ్గర ఉండి సీఎం రిలీఫ్ చెక్కును ఇప్పించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా, సంబంధించిన 60,000 రూపాయల చెక్ ను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కొరకు వైద్య పరంగా ఆపదలో ఉంటానంటూ అన్నారు

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**మంగపేట,జులై,11(తెలంగాణ పత్రిక) :**మంగపేట మండలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం నాడు జరిగింది. ములుగు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో గోస్కోల చంద్రమౌళి అధ్యక్షతన అధ్యక్షులుగా బర్ల సంజీవరెడ్డి (శ్రీ సంజీవని మెడికల్స్), ప్రధాన కార్యదర్శిగా సామల సాంబశివరావు (శ్రీ అపోలో మెడికల్ మంగపేట), కోశాధికారిగా వాలాద్రి శ్రీనివాసరెడ్డి (శ్రీసాయి అపోలో రాజపేట) ని మండలంలో ఉన్నటువంటి 22 మెడికల్ షాపుల యజమానులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి మెడికల్ షాప్ యజమానులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ నూతన కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.

# రాజన్న ఆలయంలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు



**వేములవాడ జూలై 11 తెలంగాణ దినపత్రిక :**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ప్రసిద్ధి గాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించాయి. భద్రతా దృష్ట్యా ఈ తనిఖీలను చేపట్టిన అధికారులు, ఆలయ ప్రాంగణం మొత్తం యాంత్రికంగా తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్ బృందం ఆలయ ద్వారాలు, హుండీలు, పరిసర ప్రాంతాలు, భక్తుల రద్దీ ప్రాంతాలను జాగ్రత్తగా పరిశీలించింది.

# ఆర్ అండ్ బి సంస్థ 3 కోట్లు మంజూరు




**ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 11 :**మండల పరిధిలో గత మూడేళ్ల కిందట మూడు కోట్లు ఆర్ అండ్ బి సంస్థ మంజూరు చేసింది. సుమారుగా 300 మీటర్లు ఈ రోడ్డు పొడవు పక్కన డ్రైనేజీ నిర్మించాలని చెప్పింది. కాంట్రాక్టర్స్ ఎవరు ముందుకు రావట్లేదని ఆర్ అండ్ బి సంస్థ వెల్లడించింది. త్వరగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆ సంస్థ చెబుతుంది ప్రజలు కూడా రోడ్డు పనులు,డ్రైనేజీలు,వీధి దీపాలు అమర్చాలని కోరుతున్నారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మహంకాళి అమ్మ బోనాలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 11 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున కుమ్మరి సంఘం కుల బాంధవులు శ్రీ మహంకాళి దేవికి బోనాలు సమర్పించారు పిల్లా జెల్లా సల్లంగా ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో ఊరేగింపుగా మహంకాళి దేవాలయం వరకు కన్నుల పండుగగా బోనాల ఊరేగింపు కొనసాగింది ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం అధ్యక్షులు కార్యవర్గంతో పాటు మహిళలు కుల బాంధవులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**గంగాధర జులై 11 (తెలంగాణ పత్రిక) :**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను గంగడి కృష్ణ రెడ్డి, దూలం కళ్యాణ్ ఆధ్వర్యం లో గంగాధర మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దూలం కళ్యాణ్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో బిజెపి కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజల ప్రశాంత్, దళిత మొర్చ జిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్ మల్యాల, కాంపెల్లి తిరుపతి, జాతరగొండ మహేష్, ఆంజనేయులు దాసరి, సర్వు శ్రీనివాస్,రెగుల భార్గవ్ మల్యాల పోషయ్య, నాగుల వెంకటేష్, గుంటుకు మల్లన్న, సుమన్, అనిల్, నరేష్,దూలం సత్తయ్య, ప్రశాంత్,లింగ చారి, విజయ్, శ్రీధర్, గర్వందుల తిరుపతి, విజయ్ మరియు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కొత్తగూడెం పట్టణంలో ఘనంగా కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్. జన్మదిన వేడుకలు

■ పాల్గొని కేక్ కట్ చేసిన. బిజెపి భద్రాద్రి జిల్లా అధ్యక్షులు. బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కొత్తగూడెం ఆర్ సి జూలై 11 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం పట్టణ కమిటీ, ప్రధాన కార్యదర్శులు,గుంపుల మహేష్, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీజేపీ కార్యకర్తల గుండె చప్పుడు బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ గత 30 సంవత్సరాల నుండి బండి సంజయ్ తోటి ఉన్న అనుబంధాన్ని కార్యకర్తలకు వివరించారు నిబద్ధతతో పార్టీకి పనిచేస్తే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని దానికి ఉదాహరణ బండి సంజయ్ ని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు, ఈ సందర్భంగా మిఠాయిలు పంచి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో, పార్లమెంట్ కో- కన్వీనర్ జల్లారపు శ్రీనివాస్,సీనియర్ నాయకులు గుమలాపురం సత్యనారాయణ,జిల్లా నాయకులు ఆగుళ్ల వీరేశలింగం,పట్టణ ఉపాధ్యక్షుడు బానోత్ రాంబాబు నాయక్,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గూడా విజయ, ఆకుల కృష్ణ,గోపి,రాజు,సుజాత, చంద్రశేఖర్, రమేష్ మరియు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో వరి పంటకు తెగుళ్ల బెడద తగ్గించడం కోసం పి ఎస్ బీ వాడకంపై రైతులకు అవగాహన



■ వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,11 (తెలంగాణ పత్రిక):**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామంలో శుక్రవారం పీ ఎస్ బి వాడకంపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలంలో వరి పంటకు తెగుళ్ల బెడద తగ్గించడం కోసం పి ఎస్ బీ వాడకంపై రైతులకు అవగాహన కల్పించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్ అలీ తెలిపారు. పిఎస్ బీ వాడకం వల్ల వరి పంట తెగుళ్ల నివారణతో పాటు, అధిక పిలకలు వచ్చి దిగుబడి పెరుగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు సాదాల నర్సింలు, నరేశ్, అంజయ్య పాల్గొన్నారు.

## బుక్యా రమేష్ తండ్రి సేవ్య దశదినకర్మలో పాల్గొన్న



■ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు

**కొత్తగూడెం ఆర్ సి జూలై 11 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. తో గూడెం గ్రామంలో. ఇటీవల మరణించిన సేవియా కుటుంబాన్ని. పరామర్శించిన. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వర్మ రాఘవేందర్ రావు,ఇటీవల అనారోగ్యంతో మరణించిన భూక్య రమేష్ తండ్రి సేవియా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్రనాయకులువనమారాఘవేందర్ వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం రమేష్ కు ధైర్యం చెప్పారు రమేష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తుల వీరయ్య,పాల్వంచ పార్టీ రూరల్ అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి,పాల్వంచ పట్టణ మహిళ అధ్యక్షురాలు బట్టు మంజుల, డిష్ నాయుడు,దంతెలబోర వీరాజు తెలంగాణ సురేష్ నవభారత్ వీరన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఊరికి దారేది నడి రోడ్డుపైనే సముద్రాన్ని తలపిస్తున్న వర్షపు నీరు గ్రామ పంచాయతీ అధికారులకు బాధ్యత లేదా



**ఏటూరునాగారం(ములుగు) జులై11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కోయగూడా ఎల్లాపూర్ ప్రధాన రహదారి సముద్రాన్ని తలపించేలా నిలిచిన వర్షపు నీరు చోద్యం చూస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది రెండువైపులా ఎవరు ఇంటి ముందు వాళ్ళు మట్టి ఎత్తుగా పోసుకోవడం వలన రోడ్డు లోతుగా ఉండి భారీగా వర్షపు నీరు నిలిచి కనీసం అడుగు పెట్టాలంటే ఇబ్బందిగా,అంత బురద మయంగా మారిందని బటాచారులు ,ద్విచక్ర వాహనదారులు అంటున్నారు.గడిచిన సంవత్సరం లో ఇదే పరిస్థితి నెలకొన్నప్పుడు పోలీసుల సాయంతో జేసీబీని తీసుకొచ్చి ఎత్తు,పల్లాళ్ళు ఉన్నచోట కాలువను తీయించి నీటిని బయటకు పంపించారు. విద్యార్థులు సైతం పాఠశాలకు వెళ్ళేసమయంలో బురద నీటిలో నడవాలంటే ఇబ్బంది పడుతున్నారని, ఇంత జరుగుతున్నా స్పందించని గ్రామ పంచాయతీ వారని గ్రామస్తులు బాధను చెప్పుకుంటున్నారు.తక్షణమే అధికారికంగా గ్రామ పంచాయతీ వాళ్ళు స్పందించి బురద నీటిని తొలగించి రాకపోకలను సజావుగా కొనసాగించాలని కోరుతున్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ పాత 23 వ వార్డు.. ప్రస్తుత 55 వ డివిజన్.. కూలీ లైన్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ ను తక్షణమే నిర్మించాలని



■ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్.. గౌరవ సుజాత మేడం ఆహ్వానించి న

■ మాజీ కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి

**కొత్తగూడెం ఆర్ సి జూలై 11 (తెలంగాణ పత్రిక ) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 24వ. వార్డులో డ్వాక్రా సంఘాల సమావేశాలకు సమాఖ్య మీటింగులకు చిన్న చిన్న ఫంక్షన్లకు, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా 40 లక్షలతో మంజూరైన కమ్యూనిటీ హాలు శంకుస్థాపన చేసి సంవత్సరం గడుస్తున్న పనులు ప్రారంభం కాలేదని దారి సరిగా లేదని ట్రాక్టర్లు, వాహనాలు, జెసిబిలు, లోపలికి వెళ్ళటానికి పనులు చేయడానికి ఇబ్బందిగా ఉందని కాంట్రాక్టర్ వివరించడం జరిగింది. దీనికి ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ హాల్ కు పక్కనే ఉన్న కాలువ పైస్లాబ్ నిర్మాణం చేసి దారి పెద్దగా ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే బాగుంటుందని కమిషనర్,కి మాజీ కౌన్సిలర్ వై .శ్రీనివాసరెడ్డి వివరించగా.. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అన్ని విధాల సహకరిస్తామని, త్వరగా నిర్మాణం పూర్తి చేపిస్తామని హామీ ఇచ్చారు,కమిషనర్,తో పాటుగా మున్సిపల్ డి. ఈ ,ఏఈలు, వర్క్ ఇన్స్పెక్టర్లు వార్డు పెద్దలు మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ శంకుస్థాపన

■ ఆరు సంవత్సరాలు అయినా భవన నిర్మాణానికి విద్యకు నోర్చుకోలేదు

■ జిల్లా కలెక్టర్ కి విన్నవించిన పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్



**చర్ల జులై 11 (తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల శంకుస్థాపన జరిగి 6 సంవత్సరాలు గడిచినా భవన నిర్మానానికి, విద్యా ప్రారంభంకుఇప్పటికీ నోచుకోలేదని, ఏజెన్సీ విద్యారంగ ఇబ్బందుల గురించి జిల్లా కలెక్టర్ కి పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ విన్నవించారు. అనంతరం చర్ల మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ కి డిగ్రీ కాలేజ్ బిల్డింగ్ పై వినతిపత్రం సమర్పించారు. ఈ ముసలి సతీష్ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం అందులో చర్ల మండలం భద్రాచలం నియోజకవర్గానికి సెంటర్ పాయింట్ గా ఉంటుందని, చర్ల మండలంలో ఎన్నో ఏళ్లు పోరాడితే కానీ 2019లో డిగ్రీ కాలేజీ శంకుస్థాపన జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు దానికి నిధులు మంజూరు చేయలేదని, బిల్డింగును కట్టలేదని, ప్రారంబ ానికి నోచుకోలేదన్నారు. పేరుకు మాత్రం ఏజెన్సీలో విద్యారంగా అభివృద్ధి అని పెద్దపెద్ద ప్రకటనలు చేసిన పాలకులు ఏజెన్సీని విస్మరించాలన్న విషయం కండ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందని ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ అన్నారు. చర్ల మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమని ఈ ప్రాంతాల నుంచి రవాణా సౌకర్యాలు ఎక్కువగా ఉండవని కావున ఇంటర్మీడియట్, 10వ తరగతిలోనే విద్యార్థులు విద్యను మధ్యలోనే ఆపివేస్తున్నారని, చర్లలో డిగ్రీ కాలేజీ నడిపిస్తే విద్యార్థులు చదువులు చదువుకోడానికి అవకాశం ఉంటుందని అన్నారు. కోట్ల రూపాయలు పేపర్ ప్రకటనలకు విడుదల చేసిన ఆచరణలో శూన్యమేనని ఆయన తెలియజేశారు. జిల్లా ప్రథమ పౌరులుగా చొరవచూపి రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరుల భవిష్యత్తు కోసం ఇక్కడ ఏర్పాటు అయిన డిగ్రీ కాలేజ్ ని తక్షణమే పునర్నిర్మాణం చేపట్టాలని, కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేస్తారని, ఏజెనీ ్లో ఉన్న విద్యార్థులకు పై విద్య అభ్యసించే విధంగా చూస్తారని పీవైఎల్ గా కోరుతు న్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ స్పం దించి ఈ సమస్యను తక్షణమే పరిష్కరి ంచడం కోసం ప్రయత్నం చేస్తా అని హామీ ఇచ్చారు.

## అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం

■ వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య



**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జులై 11. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-** మహబూబాబాద్ జిల్లా, అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదామంటూ, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన "ఏక్ పేడ్ మాకే నామ్" అనే ప్రత్యేక ప్రచారం లో భాగంగా, ఈ రోజు ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ఏక్ పేడ్ మాకే నామ్"కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, గంగారం మండల విద్యాశాఖ అధికారిని, అలాగే కొత్తగూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ లు పిల్లలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు, ప్రజలందరు కలిసి చెట్లు పెంచేలా ప్రోత్సాహించేందుకు "అమ్మ పేరుతో ఒక మొక్కను నాటలని "చెట్లు పెంచుతే క్షేమం - చెట్లు నరికితే క్షామం కావున వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి, మన పరిసరాలను పచ్చగా మార్చడానికి, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించడానికి ఈ చిన్న చర్య దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల స్టాఫ్ మెంబర్స్ అజ్మీరా కోటేశ్వర్, భూక్యా దశరథ్ కుమార్, రాజు, భూక్యా రమేష్, ధనసరి సుధాకర్, రావుల రమ, పినబోయిన శ్యామల, సీఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గురుకుల పాఠశాలలకు సామాగ్రిని పంపిణీ చేసిన మంత్రి సీతక్క





**ఏటూరునాగారం(ములుగు)జులై11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**శుక్రవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని చింతలమూరి లో సి ఎస్ ఆర్ మద్దతుతో రాండ్‌స్టాడ్ స్ఫూర్తి ఫౌండేషన్ సహకారంతో దత్తత తీసుకున్న 9 ఆదివాసి గురుకుల పాఠశాలను విద్యా సంవత్సరం 2025-26 లో 260 మంది గిరిజన పిల్లలకు పాఠశాల యూనిఫాంలు, క్లాస్ రూమ్స్ ఫర్నిచర్, ల్యాప్ టాప్ పాఠశాలసంచ ులు,ఎడ్యుకే షనల్, స్పోర్ట్స్ మెటీరియల్స్, ట్రంక్ బాక్స్‌లు,ప్రథమ చికిత్స వస్తు సామగ్రి ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో పంపిణీ చేశారు.అంతకు ముందు విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు. వన మహోత్సవంలో భాగం గా మంత్రి, కలెక్టర్ తో కలసి మొక్క లను నాటారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ అబ్దుల్ రహమాన్, రాండ్‌స్టాడ్ గ్లోబల్ సంస్థ ప్రతినిధులు అఖిల్ , సయోధ్య, ఎన్ జి ఓ సంతోష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా అక్కన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది

**అక్కన్నపేట మండల్..11 తెలంగాణ పత్రిక :**
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కార్యకర్తలు అందరూ కోరుకున్నారు వారు జన్మదిన సందర్భంగా మోడీ గిఫ్ట్ పేరుతో 10వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి విద్యార్థులందరికీ ఉచితంగా సైకిల్ పంపిణీ కార్యక్రమం కూడా చేస్తున్నారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ జనగామవేణుగోపాలరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటినరేష్ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపెల్లివీరాచారీ ప్రధాన కార్యదర్శి మడక రవికుమార్ ఇరుగు దిండ్ల రాజ్ కుమార్ నునావత్ మోహన్ నాయక్ సలేంద్ర తిరుపతి రాజు నాయక్ సంతోష్ బాబురావు కళ్యాన్ విష్ణు సమ్మిరెడ్డి రాజు కాశ బోయిన సుమన్ పిట్టల శ్రీకాంత్ ప్రభాకర్ రెడ్డి తీగల శ్రీనివాస్ గౌడ్ జగదీశ్వర చారి అయిలయ్య శ్రీనివాస్ జీల కనకయ్య మిట్టపల్లి సత్యనారాయణ ప్రవీణ్ కుమారస్వామి బత్తుల జీవన్ రాజశేఖర్ చొక్క రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు

## బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఏఈకి వినతిపత్రం



**కూసుమంచి, జూలై 11( తెలంగాణ పత్రిక న్యూస్ ) :**కూసుమంచి మండల పార్టీ అధ్యక్షురాలు చందనబోయిన పుణ్యవతి ఆధ్వర్యంలో, నీటిపారుదల శాఖ ఏ ఈకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కూసుమంచి గ్రామంలోని గంగాదేవి చెరువు లో మట్టిని ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ మట్టి దందాకి తెర లేపారు అని ఆరోపించారు, సుమారు కొన్ని రోజులుగా రాత్రిపూట జెసిబి లతో వేలాది ట్రక్కుల మట్టిని ఇటుక బట్టీలు కు గ్రామంలోని వ్యక్తులకి రవాణా చేశారు అని తెలిపారు, ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి దందాను కొనసాగిస్తున్నారు అని తెలిపారు, ఇట్టి విషయంపై ఇరిగేషన్ అధికారులు మౌనంగా ఉండటాన్ని అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోరట్ల వీరన్న, మండల నాయకులు బాదావత్ శంకర్, మంద రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు





**తెలంగాణ పత్రిక జులై 11 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**విద్యార్థులు ఆరోగ్యవంతంగా వుంటేనే ఉన్నత చదువులలో రాణించడానికి సాధ్యమవుతుందని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు. స్కూల్ చైర్ పర్సన్ చొరవ తీసుకుని పేద విద్యార్థులకు వైద్య సమస్యలు రాకుండా రోగాల బారిన పడకుండా పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే సంకల్పంతో గురువారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యనిపుణులు డా. బి. స్వర్ణ కుమారి, డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్, డా.పరుచూరి వెంకటేశ్వర్రావు, డా. బి. సీతారాం, డాక్టర్ కె. శ్రీధర్ గౌడ్, డా. జి. భార్గవ్, డాక్టర్ ఎం. నాగేశ్వర్ రావు, డాక్టర్ సోహైల్,డాక్టర్ ఎన్. వేణు మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూరాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, కంటి, దంత, గుండెకు సంబంధమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం, కంటి సమస్యలు న్నట్లు గుర్తించిన విద్యార్థులందరికీ మరోసారి కంటి పరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు వెల్లడించారు. విద్యార్థులు ఎత్తుకు తగ్గట్టు బరువు ఉండాలని,ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పౌష్టికాహారం లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ కామరాజు , ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## క్యాబినెట్ నిర్ణయం హర్షణీయం

**నంగునూరు, జులై 11 (తెలంగాణ పత్రిక):**స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల శాఖ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం కోసం పోరాడి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యపాత్ర వహించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు.ఎన్నికల సమయంలో బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ప్రజా పాలనలో కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందన్నారు.

## ధర్మసాగర్ లో ఘనంగా పల్లా జన్మదిన వేడుకలు



**ధర్మసాగర్ జులై 11 (తెలంగాణ పత్రిక):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద శుక్రవారం ప్రజల ప్రియతమ నేత రైతు బాంధవుడు సోడశపల్లి వాస్తవ్యుడు వరంగల్ జిల్లా ముద్దు బిడ్డ ప్రస్తుత జనగామ నియోజకవర్గ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి 62 వ జన్మదిన వేడుకలు ధర్మసాగర్ మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ డిసిసిబి డైరెక్టర్ ధర్మసాగర్ పిఎసిఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి విచ్చేసి పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మునిగేల రాజుకర్ర సోమిరెడ్డి మెరుగు రాజు విజయ్ కుమార్ జుబేదా లాల్ బొడ్డు శోభసోమయ్య మామిడి రవీందర్ బొడ్డు ప్రభుదాస్ చాడ కుమార్ బొడ్డు ప్రతాప్ బేరే మధుకర్ రమేష్ సుదర్శన్ ప్రేమ్ బాలరాజు విజయ్ తోకల లక్ష్మి పల్లా అభిమానులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన జర్నలిస్టులు



**హుస్నాబాద్ జూలై 11 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ మండలం పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ నుండి బదిలీపై వచ్చిన హుస్నాబాద్ నూతన ఎస్సై పి.లక్ష్మారెడ్డి ని హుస్నాబాద్ కు చెందిన జర్నలిస్టు సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం వారితో ఎస్ఐ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విలేకరులు రాసేటువంటి వార్తలు సమాజానికి మెప్పు కోరాలని అందుకు ప్రజల పట్ల వారిదిగా నిలిచి ప్రజా సమస్యలపై ఎప్పుడూ స్పందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక హుస్నాబాద్ రిపోర్టర్ , లావుడ్య దేవేందర్ నాయక్, జర్నలిస్టు సంఘ నాయకులు పరకాల వంశీకృష్ణ, తౌటు దిలీప్, గాదగోని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

# విద్యారంగంలో పెరిక కులస్తులు ముందుండాలి



**కామారెడ్డి జూలై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** విద్యారంగంలో పెరిక కులస్తులు ముందుండాలని కామారెడ్డి జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు కుంచాల శేఖర్. దోమకొండ సదర సంఘం అధ్యక్షుడు మర్రి శేఖర్ . ప్రధాన కార్యదర్శి బోడ కుంటి తిరుపతి లు అన్నారు. దోమకొండ పెరిక సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది పదవ తరగతి. ఇంటర్మీడియట్. ఎంబిబిఎస్. డిగ్రీ లలో ఉన్నత మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థుల కు పెరిక సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ప్రోత్సాహ బహుమతులు సైతం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక కులస్తులు విద్యారంగంలో ముందుండాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించాలని. రాబోయే రోజుల్లో పెరిక కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన కోచింగ్లను సైతం ఇచ్చేందుకు సంఘం ముందుండాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థను ఎంచుకొని ప్రతి విద్యార్థి ముందుండాలన్నారు. రానున్న కాలం సైతం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలతో పాటు. వారి తల్లిదండ్రులు సైతం అందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఏదైనా అవసరమైతే కుల సంఘ సభ్యులకు సంఘంలో ఉన్న ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగుతున్న వారిని సంప్రదించవచ్చని వారు సూచించారు. వీటితోపాటు సంఘ సభ్యులు రాజకీయాల్లో సైతం తమ సత్తా చాటాలని సూచించారు. విద్యతోపాటు ఉపాధి అవకాశాలపై సైతం దృష్టిసాదించాలని వారు సూచించారు.

ఉన్నత మార్కులు తెచ్చుకున్న 11 మందికి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాండీ అధ్యక్షులు అంకత్ నరసింహులు కుంచాల సత్యం ఆశంశెట్టి పోచయ్య అల్లే రవి. శంకర్. నల్లపు శ్రీనివాస్. కానీ ఏంటి నాగరాజ్. పిన్నం రామచంద్రం. అబ్బయ్య. బురి రవి. బురిలింగం.
గోపాల్. పూజారి రాజు. జనార్ధన్.
బోడ కుంటి రవి. గోల్డ్ ప్రభాకర్. రాజు.
మర్రి సిద్ధ రాములు. కానుగంటి శంకర్. బాబు. దేవరగట్టు రాజు. కానుగంటి రాజు.
బుర్రి రాజేందర్. తో పాటు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సాంప్రదాయాలు దెబ్బ తినకుండా ఘనంగా ఏర్పాట్లు

- జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం మంత్రి సీతక్క





**ఏటూరునాగారం(ములుగు)జులై11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:** వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరగనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మహా మేడారం జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేస్తామని, ఆదివాసి సాంప్రదాయాలు దెబ్బ తినకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోగా గిరిజన పూజారులు డోలు వాయిద్యాల మధ్య ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్న గణ కీర్తిలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. వేల సంవత్సరాల పాటు నిలిచిపోయేలా సమ్మక్క సారలమ్మ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, ఇప్పటికే జాతరలో శ్వాశత పనులు జరుగుతుండగా మరో 112 కోట్ల రూపాయలతో సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వానికి అంచనాలు తయారు చేసి నివేదిక సమర్పించడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతరను విజయవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, జాతరకు కావలసిన నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. క్యూ లైన్ విస్తరణ పనులుకొనసాగుతున్నాయని, జాతర విజయవంతానికి జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో సమన్వయంగా ముందుకు సాగాలని సూచించారు. జంపన్న వాగుపై ఇరువైపులా భక్తులు సేద తీరడానికి అహ్లాదకరంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని, గిరిజన పూజారుల సాంప్రదాయానికి విగాధ కలగకుండా పూజార్ల ఆలోచన విధానంతోనే ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఈ ఓ వీరస్వామి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో ప్రపంచ జనాభా దినోత్సవం భారీ ర్యాలీ




**సంగారెడ్డి జూలై 11(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం :** సంగారెడ్డి పట్టణంలో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద సంగారెడ్డి అదనపు జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆ యొక్క ర్యాలీ జిల్లా వైద్యాధికారి కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ గాయత్రీ దేవి, మరియు వైద్యులు, నర్సులు అందరూ పాల్గొన్నారు. వైద్యాధికారి మాట్లాడుతూ శరీరం మరియు మనసును సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం అని తెలిపారు. డెలివరీ రెండో డెలివరీ తర్వాత కొంత గ్యాప్ తీసుకోవాలని ఒక రెండు మూడేళు కనీసం గ్యాప్ ఉండాలని అప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుందని పుట్టే బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. గ్యాప్ లేకుండా ఉంటే శిశువులు నాణ్యతగా ఉండాలని పోషకాలు తక్కువ ఉండి గర్భం దాల్ వస్తే శిశువులు క్షమించిపోతారని ఆమె తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా పెరుగుదలను అరికట్టవలసిన బాధ్యత అందరి పైన ఉందని ఆమె తెలిపారు .అందరూ అభిప్రాయాలు సేకరించుకొని ఒకరు లేదా ఇద్దరినీ సంతానం చేసుకోవాలని లేనిచో జనాభా ఎక్కువ పెరిగితే వ్యసనాలకు మరియు తల్లిదండ్రులకు కూడా ఇబ్బంది అని ఆమె తెలపడం జరిగినది. ఈ జనాభాను అరికట్టడం ప్రపంచంలో ఉన్నటువంటి ప్రతి వారిపై ఉన్నదని అలాంటప్పుడు ప్రతి ఒక్కరూ ఈ ఆలోచనతో ఉండి అరికట్టవలసిన బాధ్యత ఉందని ఆమె తెలిపారు.

# అంతర్జాతీయ జనాభా దినోత్సవం





**తెలంగాణ పత్రిక జూలై 11 జూలపల్లి :** ఈరోజు మై భరత్ పెద్దపల్లి మరియు శ్రీ వివేకానంద యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ జూలపల్లి వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జూలపల్లి లో వరల్డ్ పాపులేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ టి విశ్వప్రసాద్ మరియు తెలుగు లెక్చరర్ సురేష్ గారు పాల్గొని వారు మాట్లాడుతూ అంతర్జాతీయ జనాభా దినోత్సవం లేదా ప్రపంచ జనాభా దినోత్సవం ప్రతి ఏటా జూలై 11 వ తేదీన నిర్వహిస్తున్నారు. జనాభా సమస్యల ఆవశ్యకత, ప్రాముఖ్యతపై దృష్టిని కేంద్రీకరించడానికి ప్రయత్నిస్తుంది, %ళ18% ఇది 1989లో ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమంలో భాగం. ఆనాటి పాలక మండలిచే ఇది స్థాపించబడింది, ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు పెరుగుదలను. 1987 జూలై 11న గమనించబడింది. 1990 డిసెంబరు నాటి 45/216 తీర్మానం ద్వారా, పర్యావరణం, అభివృద్ధికి వారి సంబంధాలతో సహా జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి ప్రపంచ జనాభా దినోత్సవాన్ని కొనసాగించాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది. 1990 జూలై 11న 90కి పైగా దేశాల్లో ఈ దినోత్సవం మొదటిసారిగా నిర్వహించబడింది అని వివరించడం జరిగింది. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటరీ రేషవేణి మహేష్ గారు మరియు ధీరజ్ గారు యూత్ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు

# కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**హుజురాబాద్ జూలై 11 (తెలంగాణ పత్రిక) :** కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపీ హిందూ బాంధవుడు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట లోని శ్రీ బాల అభయాంజనేయ స్వామి దేవాలయం హనుమాన్ల పల్లె జమ్మికుంట నందు సుమారు 350 మందికి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేసి సంజయ్ అన్న పుట్టినరోజు అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించి వారు శతాధిక పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఈ రాష్ట్రానికి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఈ దేశానికి ఇంకా మరెన్నో ఎన్నో రకాల సేవలు అందించి దేశ ప్రజల రాష్ట్ర ప్రజల కరీంనగర్ జిల్లా ప్రజల మన్ననలు పొంది వారి యొక్క సేవలను పేద బడుగు బలహీన వర్గాల కోసం వినియోగించి వారు అత్యున్నత శిఖరాలను అవరోధించాలని కోరుకుంటూ ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది.

ఈ వేడుకలలో ఊడుగుల మహేందర్,మురికి మహేష్, బొజ్జ శరత్ కుమార్, రావుల మైపాల్, సిరియాల విజయ్ పటేల్,పట్టణ అధ్యక్షులు కొలకని రాజు, మాజీ పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్, ఓబీసీ ఆకుల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, బచ్చు శివన్న, పోనగంటి రవికుమార్, ఆకుల పోచయ్య, కొండ్లేనగేష్, ఇటికాల స్వరూప, నిరుపరాణి కైలాస కోటి గణేష్ ప్రశాంత్, రాచపల్లి శ్రీవర్తి, అఖిల్, ముకుంద,సాయివంశీ,విలాసగరం శ్రీధర్, పంచగిరి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ పేరుకే పాత తాలుక కేంద్రం



**కామారెడ్డి ,జులై 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం బస్టాండ్ నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు బస్సు సౌకర్యం లేక మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మేడ్చల్ డిపో నుంచి దోమకొండ , బీబీపేట్ నుంచి హైదరాబాద్ వరకు బస్సు సౌకర్యం ఉండేదని, ఎందుకు బంద్ అయిందో అయోమయ స్థితి లో ప్రజలున్నారు.ప్రభుత్వాలు మారినా ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంతో మండల ప్రజలు నాయకులు స్వార్థ ప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపిస్తున్నారు.గతంలో వేములవాడ కు సిరిసిల్ల డిపో నుంచి బస్ సౌకర్యం ఉండడం వల్ల ప్రజలకు మంచి సౌకర్యం ఉండేది.
అన్ని స్వార్థ పార్టీల రాజ కీయ నాయకత్వ లోపం వల్ల బస్ సౌకర్యం లేకుండా పోయిందని మండల ప్రజలు ఆరోపి స్తున్నారు.ఇప్పటికైనా మండల రాజకీయ నాయకులు ఆలోచించి దోమకొండ నుంచి హైదరాబాద్ కు బస్ సౌకర్యం కల్పించాలని మండల లోని ఆయా గ్రామాల యువకులు ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ



**కరీంనగర్ టౌన్,జూలై11(తెలంగాణ పత్రిక) :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు కరీంనగర్ ఈస్ట్ జోన్ బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో బండి సంజయ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మారుతి నగర్ మున్సిపల్ కార్మికులకు నూతన బట్టలను పంపిణీ చేశారు. తోట సునీత అనిల్ మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకొని రాజకీయ క్రమశిక్షణతో, ప్రజా ఆశీస్సులు , పైకి వచ్చిన దిగ్విజయనేత బండి సంజయ్ కుమార్ అని ఆమె కొనియాడారు. కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి వరకు బండి సంజయ్ కుమార్ ఎదిగిన తీరు, రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీలత, క్రాంతి, ప్రసాద్, వంశీ, అన్వేష్, సన్నీ, బంటి తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్




**సత్తుపల్లి, జులై 11 (తెలంగాణ పత్రిక) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 100 రోజులు కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ వారి సహకారం తో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు శుక్రవారం సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించారు. ఒక డాక్టర్ గా స్వయంగా పారిశుధ్య కార్మికులకు వైద్య చికిత్సలు అందజేశారు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, ప్రభుత్వ డాక్టర్స్, వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గార్డియన్ స్కూల్ లో ఎంఈఓ హేమలత విచారణ

- విచారణకు హాజరు కాని ఫిర్యాదుదారుడు



**జమ్మికుంట జూలై 11 (తెలంగాణ పత్రిక) :** జమ్మికుంట పరిసర ప్రాంతంలో అతి తక్కువ ఫీజుతో ప్రైవేటు విద్యను అందిస్తున్న గార్డియన్ స్కూల్ పైన హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేసిన మడిపల్లి గ్రామానికి చెందిన యాకూబ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం మండల విద్యాధికారి హేమలత పాఠశాలకు విచారణ నిమిత్తం హాజరు కావడం జరిగింది. విచారణ కు హాజరైన మండల విద్యాధికారి పలుమార్లు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి పాఠశాలకు రమ్మనగా స్పందన లేకుండా పోయింది. దీంతో పాఠశాలకు సంబంధించి అన్ని రకాల వసతులను పరిశీలించి ఫిర్యాదు దారుడి కోసం ఒక గంట సమయం పాఠశాలలో వెచ్చించి విచారణ చేసి వెళ్లారు.

# ఎమ్మెల్యే కృషితో గత డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక వసతులు పూర్తి



**పెనుబల్లి, జులై 11 (తెలంగాణ పత్రిక) :** ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గం లోని రేజర్ల, యాతాలకుంట, పినపాక గ్రామాల్లో నిర్మాణం పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి తో ప్రత్యేక శ్రద్ధ తో మౌలిక వసతులు రోడ్లు, కరెంటు, డ్రైనేజి, మంచి నీటి సదుపాయాలు అన్ని పూర్తి చేయడం జరిగింది. గతం లో గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక జరిగిన సందర్భంగా ఆ లబ్ధిదారులకు ఇల్లు నెంబర్ వారీగా ఆయా లబ్ధిదారులకు కేటాయించాలని శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం జిల్లా కలెక్టర్ కు తెలిపారు. పేద వాడికి ఇల్లు అందించాలి అని గతం లో పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు మౌలిక వసతులు అధికారులు ద్వారా మాట్లాడి వారి ప్రత్యేక కృషి తో నిరుపేద లకు అందిస్తున్నందుకు లబ్ధిదారుల కుటుంబాల్లో ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఎమ్మెల్యే రాగమయి కృషి అని వారు ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో గెలవటం, ప్రజలు కష్టాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించటం మా అదృష్టం అని లబ్ధిదారులు తెలిపారు.

# ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తం అందజేత

■ రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న చిరంజీవి,శైలేష్



**కామారెడ్డి, జులై 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సరోజ(56) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రవేట్ వైద్యశాలలో ఆపరేషన్ ఏ పాజిటివ్ రెండు యూనిట్ల రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సాయి కృష్ణ ను సంప్రదించడంతో సాయి వెంటనే స్పందించి తెలంగాణ యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న శైలేష్,చిరంజీవి వారి సహకారంతో రక్తాన్ని ఇండియన్ రెడ్డి క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ అందజేయడం జరిగిందని ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని,కుటుంబ సభ్యులు కూడా రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.రక్త దానానికి ముందుకు వచ్చిన రక్తదాతలు శైలేష్ చిరంజీవి లకు,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సాయి కృష్ణకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అభినందనలు తెలిపారు

# లంకాసాగర్ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టుకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే దంపతులు



**పెనుబల్లి, జులై 11 (తెలంగాణ పత్రిక) :**పెనుబల్లి మండలం, లంకాసాగర్ గ్రామంలో గల లంకాసాగర్ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువ ద్వారా ఆయకట్టుకు శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ నీరు విడుదల చేశారు. ఆయకట్టుకు ఎమ్మెల్యే నీరు విడుదల చేయడం పట్ల రైతు సోదరుల్లో ఆనందోత్సహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లోఇరిగేషన్ అధికారులు ఈఈ, డీఈ, జేఈ, ఏఈ, పెనుబల్లి, కల్లూరుఎఎంసి చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, చిన్న స్వామి, టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు,మాధవ రెడ్డి, లంకాసాగర్ కాంగ్రెస్ నాయకులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై విస్తృత అవగాహన




**ఏటూరునాగారం(ములుగు)జులై11 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**మహిళా సాధికారత కోసంరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి మహిళా సంఘాల సభ్యులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశాల మేరకు డీఆర్డీఓ సంపత్ రావు, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.డి రఫీక్ నేతృత్వంలో తెలంగాణా సాంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం , ములుగు జిల్లా కేంద్రంలోని వెంకటపూర్ మండలం లోనీ లక్ష్మి దేవి పేట, ఏటూరు నాగారం మండల కేంద్రంలో బోడ కిషన్ కో ఆర్డినేటర్ బృందం చే కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు, మహిళా శక్తి కాంటీన్ లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ పవర్ యూనిట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు.కళా కారులు రాగులశంకర్, రవి, బుచన్న, సురేష్, విజయ్, తిరుపతి,నరేష్,రాజేందర్,శోభా పాల్గొన్నారు.

# పాఠశాలల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్



**కామారెడ్డి , జులై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా దోమకొండ లోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తపరీక్షతోపాటు సీజన్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన అటువంటి జాగ్రత్తలను డాక్టర్లు సూచించారు. దోమకొండ బాలుర పాఠశాల విద్యార్థులను చిల్డ్రన్ డాక్టర్ సూపరెంట్ వెంకటేశ్వర్లు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల్ గౌడ్ ఉన్నారు.

# మాస్టర్ ప్లాన్ రద్దుపై ముఖ్యమంత్రి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాసిన యువకుడు




**ఎల్లారెడ్డి, జులై11(తెలంగాణ పత్రిక):**మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్ జోన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి,సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి రిజిస్టర్ పోస్ట్ చేశారు.జీవో ఎంఎస్ నెంబర్ 199 ను తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు.ఈ జీవోతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు స్పందించడం లేదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.రైతులు రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు చేసిన,దీక్షలు చేసిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదన్నారు.గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ జీవోని రద్దు చేయాలన్నారు.జీవో రద్దు కాకుంటే భవిష్యత్తులో రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ఆ లేఖలో పేర్కొన్నారు.ప్రభుత్వం ఈ జీవోపై స్పందిస్తుందో లేదో వేచి చూడాల్సిందే మరి.

# జారి పడిపోయిన పదో తరగతి మెమో

**పాలకవీడు,జూలై 11 (తెలంగాణ పత్రిక) :**జీరాక్స్ తీయించడానికి వెళ్తుండగా పదవ తరగతి మెమో జారి పోయిన సంఘటన గత వారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోని గుడుగుంట్ల పాలెం గ్రామంలో జరిగింది. బాధితురాలు దాసరి కళ్యాణి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 1 వ తారీఖున పదవ తరగతి మెమో జీరాక్స్ తీపించడానికి ఆటో లో గుడుగుంట్ల పాలెం నుంచి పాలకవీడు వెళ్ళే క్రమంలో ఎక్కడో జారిపోయినవి. కాగా తాను ఎస్టి ఏ ఎన్ ఎన్ ఎస్ బాలికల పాఠశాల తాడ్వాయి లో 2007-08 వ సంవత్సరంలో పదవ తరగతి చదివానని, హాల్ టికెట్: 0879774 అని తెలిపింది. సర్టిఫికెట్ లు దొరికినవారు 8179498909 నెంబర్ కి సమాచారం ఇవ్వగలరని తెలిపారు..

# రాజకీయ కుట్రలో భాగంగానే తనను అరెస్టు చేశారు

■ టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి ,జులై 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా కేంద్రంలో గత ఐదు ఆరు రోజులుగా జరుగుతున్న హై డ్రామాకు తెర పడింది విషయానికొస్తే టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పేలుడు పదార్థాల ఆరోపణలో అరెస్టు అయిన విషయం తెలిసిందే బెయిల్ పై బయటకు వచ్చిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ తనపై రాజకీయ కుట్ర జరిగిందని ఎలాంటి సంబంధంలేని కేసులో తనను అరెస్టు చేశారని ఎఫ్ఐఆర్ లో తనను చౌరస్తాలో తిరుగుతుంటే అరెస్టు చేశామని పోలీసులు తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని తెలియజేసారు ఇది కేవలం తన ప్రతిష్ట ని దిగ జార్చడానికి చేసిన ప్రయత్నం అని జనం లో తనకు వస్తున్న ఆధారాభిమానాలు చూసి ఓర్వలేక ఇలా చేస్తున్నారు అని అసలు విషయం పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ వస్తే తనే పోలీస్ స్టేషన్ వెళ్లానని సిఐ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చానని. ఇట్టి విషయానికి నాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పినా తర్వాత కూడా కామారెడ్డి జిల్లా ఎస్పి పిలుస్తున్నారని చెప్పి తీసుకువెళ్లి నిజామాబాద్ రూట్ లో తీసుకెళ్లడం జరిగిందని అప్పుడు అసలు విషయం చెప్తూ నిన్ను అరెస్ట్ చేస్తున్నామని బాన్సువాడలో వైద్య పరీక్షలు చేసి నిజాంబాద్ జిల్లా జైల్లో ఉంచారని నాకు ఇక బెయిల్ రాదు అని చాలా వద్దంతులు పుట్టించారు అసలు తప్పే నా వైపు లేనప్పుడు ఆ వెంచర్లో ఒక గజం జాగా కూడా నాకు లేదని రాజకీయ కుట్ర లో భాగంగా నా ఎదుగుదలను ఓర్వలేక కొందరు బడా నాయకులు నన్ను ఇరికిస్తున్నారని ఇట్టి విషయాన్ని నేను కాంగ్రెస్ అధిష్టానానికి తెలియజేస్తానని మరియు పోలీస్ సిబ్బంది ఇలా అన్యాయంగా అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని ఒక రాష్ట్ర నాయకుడికి ఇలా జరిగిందంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి అని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మ బద్దంగా న్యాయ పోరాటం చేస్తానని చట్టాల పైన నమ్మకం ఉంది తెలియజేసారు.

# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 50 మందికి జైలు శిక్షలు, జరిమానాలు,24 మందికి జరిమానాలు

- మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేసిన లారీ డ్రైవర్ కి 20 రోజుల జైలు శిక్ష,10,000 రూపాయల జరిమాన
- మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన జైలు శిక్ష,జరిమానా తప్పదు
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్



**వేములవాడ, జూలై,11, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000/- రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష,ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గురికి 3000 రూపాయల జరిమాన,07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,13 మందికి 3000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నాలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు, ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష,19మందికి 3000 రూపాయల జరిమాన,05 గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో మందు బాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.

ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ.

ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చరిత్రాత్మకం

■ రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్ సి జూలై 11 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.పాల్వంచ లో కొత్వాల నాయకత్వం లో సంబరాల, తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు,42 శాతం,రిజర్వేషన్ లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చరిత్రాత్మకం అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు,అన్నారు. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించడాన్ని, హర్షిస్తూ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,క్యాంపు కార్యాలయంలో కృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం,చేశారు. స్వీట్లు పంచిపెట్టారు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ కాంగ్రెస్ నేత,రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ప్రభుత్వం,ఆర్డినెన్స్, తేనున్నదన్నారు. బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని కొత్వాల, అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీని ప్రోత్సహించాలని గెలిపించాలని,కొత్వాల,కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలు నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, జమ్ముల రాజశేఖర్, వాసు మల్ల సుందర్రావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, సాంబయ్య, మాలోత్ కోటి నాయక్, మస్నా శ్రీనివాసరావు, ఎస్ కె భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, మురారి, పద్మ, కామాచారి, బానోతు బాలాజీ నాయక్, దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, పి వెంకటేశ్వర్లు,భూక్యా ప్రసాద్, బానోతు కుమార్, మాలోత్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన లబ్ది దారులను అధికారులు ఎంపిక చేశారు

■ ఎమ్మెల్యే గంగుల, బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యుల మాటలను ఖండించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి



**కరీంనగర్ టౌన్,జూలై11(తెలంగాణ పత్రిక) :**ఆనాడు ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీగా ఆందోళన చేశాం ఈనాడు అధికార కాంగ్రెస్ ప్రభుత్వంగా అభివృద్ధి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మరియు మాజీ శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా అభివృద్ధిపై ఓర్వలేక అనవసర ఆరోపణలు చేస్తున్నారని వాళ్ల పాలనలో అద్భుతాలు సృష్టిస్తే ఇప్పుడు అవన్నీ ఆగిపోయినట్టు మాట్లాడడం విడ్డూరంగా ఉందని పదేళ్లలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి మేడిగడ్డ ప్రాజెక్టు కట్టిన తొమ్మిది నెలల్లోనే కూలిపోయినట్టు వీళ్లు చేసిన అభివృద్ధి పనులు అదే విధంగా ఉన్నాయని నరేందర్ రెడ్డి విమర్శించారు.కరీంనగర్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అధికారులు పూర్తి చేశారని అందులో అర్హులైన బిఆర్ఎస్,బిజెపి కార్యకర్తలతో పాటు అన్ని పార్టీల వాళ్లు ఉన్నారని టెక్నికల్ గా ఇందిరమ్మ కమిటీ నియామకం కొంత ఆలస్యం అయిందని త్వరలో అందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నట్టు గతంలో చింతకుంట లోని 640 డబుల్ బెడ్రూం ఇండ్ల విషయంలో ఆందోళన చేసింది వాస్తవమేనని పది సంవత్సరాలలో వాళ్ళు కట్టింది అవి మాత్రమే అని వాటిని కూడా పూర్తి చేసి ఇవ్వలేకపోయారని కాంగ్రెస్ ప్రభుత్వంలో సంవత్సరానికి 3500 చొప్పున అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆ 640 డబుల్ బెడ్రూం ఇండ్లను కూడా త్వరలో పూర్తి చేసి లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు అందజేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే ముందు ప్రజలను మభ్య పెట్టేందుకు అక్కడక్కడ గుంతలు ఉన్న రోడ్లను కూడా తవ్వి పనులు ప్రారంభించినట్టు చూపించి ఓట్లు దండుకున్నారని అవన్నీ ఒకేసారి పూర్తి చేయాలని ఇప్పుడు డిమాండ్ చేస్తున్నారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధి విషయంలో రాజీపడకుండా ముందుకు వెళుతుందని తప్పకుండా

అవి కూడా పూర్తి చేయడానికి కృషి చేస్తుందని అన్నారు.పాత మున్సిపల్ గెస్ట్ హౌజ్ ఏరియాలో నిర్మించిన బిల్డింగ్ పూర్తి చేయకపోవడం వల్ల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పూర్తి చేయాలని ఆనాడు ఆందోళన చేస్తే ఆనాటి పాలకులు పట్టించుకోలేదని దాన్ని అందుబాటులోకి తేవడం కోసం 78 లక్షలతో త్వరలో పనులు ప్రారంభించబోతున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తన జేబులో ఇవ్వనప్పుడు సైకిళ్ల పంపిణీ మోదీ బర్త్ డే గిఫ్ట్ ఎలా అవుతుందని ఒకేసారి రెండు వేల సైకిళ్లు ఇవ్వడం వల్ల పిల్లలు ఆ సైకిళ్లు తీసుకెళ్లడానికి ఇబ్బందులు పడ్డారని సిక్ వాడి దగ్గర ఒక అబ్బాయి అదుపు తప్పి పడిపోవడం వల్ల ఆసుపత్రిలో చేర్పించి తల్లిదండ్రులు చికిత్స అందించారని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,దన్న సింగ్,దండి రవీందర్, ఆస్తాపురం రమేష్,కుర్ర పోచయ్య,అనిల్ కుమార్, సుదర్శన్,జొన్నల రమేష్, మాసూమ్ ఖాన్,అంజయ్య,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం

■ మొగ పులిగా గుర్తించిన అటవీ శాఖ అధికారులు...



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11 :**నిజామాబాద్ రూరల్ పరిధిలోని సిరికొండ అటవీ ప్రాంతంలో పెద్దపులి పంచరిస్తున్నట్టు అటవీ శాఖ అధికారులు గుర్తించారు.. గత ఐదారు నెలల నుండి జగిత్యాల జిల్లా,కొడిమ్యాల రేంజ్ రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రేంజ్ పరిదిలో తిరుగుతు నిజామాబాద్ జిల్లా సిరికొండ రేంజ్,కమ్మర్పల్లి రేంజ్ పరిధిలోని తాట్ పల్లి,బీటులోని మల్లం కుంట చెరువు మరియు జనిగ్యాల అట్లకుంట చెరువు ప్రాంతంలో తిరుగుతుందని విశ్వాసనీయ సమాచారం మేరకు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఆర్మూర్ ఇ. భవాని శంకర్ మరియు మరియు సిరికొండ,కమ్మర్ పల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.రవిందర్,రేంజ్ సిబ్బంది,ఎనిమిల్ ట్రాకర్స్,ఎన్జీవో వెంకట్, అట్టి ప్రాంతాలకు వెళ్ళి పరిశీలించగా పులి అడుగు జాడలను పరిశీలించి పెద్దపులిగా మగపులిగా నిర్ధారణ చేసినట్టు తెలిపారు.ఇట్టి పులి ఖానాపూర్,ఏరియాలో ఫారెస్ట్ సంచరిస్తుండేదన్నారు.ఇట్టి పులికి ఎస్ 12గా పిలుస్తారన్నారు.కాబట్టి చుట్టు ప్రక్కల సిరికొండ, భీంగల్,కమ్మర్పల్లి మండల ప్రజలు పశువుల కాపరులు అధవికీ దగ్గరలో వున్న రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. పులియొక్క ఆనవాల్లు కనిపించినచో అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలిపారు..రైతులు పోలాల చుట్టు కరెంటు వైర్లు బిగించరాదని సూచించారు.ఇట్టి ప్రాంతంలో అటవి అధికారులు మరియ ఎనిమల్ ట్రాకర్స్ ప్రతిరోజు తిరుగుతూ పులియొక్క కదలికలను గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి,పులికి ఎటువంటి హాని కలిగించవద్దని తెలిపారు..

# బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11:** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోటగిరి శ్రీనివాస్ గారి అధ్యక్షతన ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడిల కుమార్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిజామాబాద్. ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. 10వ తేదీన నా. హైదరాబాద్ లో జరిగే క్యాబినేట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల



ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి

ఈనెల 15 న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహా ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుండి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుండి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకయపార్టీల కతీతంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తో పాటు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి పెద్దయెత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాద దేవిరవిందర్ సుప్ప ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న సిద్దగోని శ్రీనివాస్ వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులు శిక్షణ తరగతులు ఉపయోగించుకొని అవగాహన పొందాలి

- క్షేత్రస్థాయిలో ఓటర్ నమోదు పారదర్శకంగా చేపట్టాలి..
- నాణ్యమైన గుణాత్మక విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యం
- సీఎంఆర్ డెలివరీ విషయంలో వేగం పెంచాలి
- వెల్దుర్తి మండలం లో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ నగేష్







**వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై,11 (తెలంగాణ పత్రిక):** బి .ఎల్ .ఓట్రైనింగ్, ఉప్పలింగాపూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , శ్రీ శివ సాయి రైస్ మిల్ నుతనిఖీ క్షేత్రస్థాయిలో ఓటర్ నమోదు ప్రక్రియను బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ) లు పారదర్శకంగా చేపట్టాలని,, అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం వెల్దుర్తి మండలం విస్తృతంగా పర్యటించి బి ఎల్ ఓట్రైనింగ్, పాల్గొన్నారు ఉప్పలింగాపూర్ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , విద్యా ప్రమాణాలు పరిశీలించిన అనంతరం శ్రీ శివ సాయి రైస్ మిల్ నుపరిశీలించారు. ముందుగా బి ఎల్ ఓ అవగాహన సదస్సుకు హాజరైన అదనపు కలెక్టర్మాట్లాడుతూ గ్రామాల్లో నూతన ఓటు నమోదు ప్రక్రియ, మృతి చెందిన ఓటర్ల వివరాలు, వలస ఓటర్లు, ఓటు నమోదులో తప్పిదాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సక్రమంగా చేపట్టాలని సూచించారు. ఉప్పలింగాపూర్ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో శివ సాయి రైస్ మిల్ ను తనిఖీ చేశారు. సీఎంఆర్ డెలివరీ విషయంలో వేగం పెంచాలని నిర్దేశిత గడువు తేదీలోగా పూర్తి చేయాలనిమిల్ యాజమాన్యాన్ని ఆదేశించారుఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి ,వెల్దుర్తి తాసిల్దార్ బాల లక్ష్మి, మాసాయిపేట్ తాసిల్దార్ జ్ఞాన జ్యోతి, వెల్దుర్తి ఆర్ఐ నర్సింగ్ యాదవ్, ఉప్పులింగాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు సాయి రైస్ మిల్ యజమాని భైరవదాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# బోనాల పండుగకు ముస్తాబైన దోమకొండ చాముండేశ్వరి ఆలయం








**కామారెడ్డి ,జులై 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** మహంకాళి బోనాల పండుగ సికింద్రాబాద్ కామారెడ్డి జిల్లా దోమకొండ లో ప్రతి సంవత్సరం ఘనంగా జరపడం ఆనవాయితీగా వస్తుంది అదేవిధంగా ఈ సంవత్సరం సైతం ఆదివారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు చాముండేశ్వరి ఆలయం లో ఆవరణలో పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహించుటకు ఆలయ కమిటీ పాలకవర్గం సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ఆలయం చుట్టూ చెట్లు చెదరాలని తీసివేసి శుభ్రంగా ఉంచి రంగులు వేయించి రంగురంగుల విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అలంకరించారు ఆదివారం రోజు ఉదయం 6 గంటలకు అమ్మవారికి అభిషేకం అలంకరణ ఏడు గంటలకు ఘటం ఊరేగింపు గ్రామంలో ప్రధాన వీధుల గుండా నిర్వహిస్తారు 10 గంటలకు రంగం కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటలకు బోనాల సమర్పణ సాయంత్రం 6 గంటలకు అమ్మవారి కి ప్రత్యేక పూజలు 7 గంటల 45 నిమిషాలకు మహా హారతి కార్యక్రమం తీర్థప్రసాద పంపిణీ జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి తెలిపారు ప్రతి సంవత్సరం రంగ రంగ వైభవంగా జరిగే దోమకొండ బోనాల పండుగ లో పాల్గొనుటకు ఇతర రాష్ట్రాలలో ఇతర పట్టణాల్లో నివసిస్తున్న గ్రామస్తుల బంధువులు తదితరులను పిలుచుకోవడం ఇక్కడ అన్నవాయితీగా వస్తోంది గ్రామమంతా సందడిగా ఉంటుంది ఎటు చూసినా వేకిల్స్ ప్రజలు మహిళలు చిన్నలు, పెద్దలు తేడా లేకుండా ఉత్సవాలలో పాల్గొంటారు అలాగే ఈసారి కూడా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాటు చేస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు ఈ ఉత్సవాలలో పాల్గొనుటకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు యువకులు వాలంటీర్లు ఆలయ లో క్రమశిక్షణతో మెలిగి బోనాలు భక్తుల రాకపోగలను సక్రమంగా దర్శనం జరిగే విధంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన సూచించారు

# విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

- జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి






**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11:** రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అంకిత భావంతో కృషి చేస్తూ, తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు దోహదపడాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లాకు వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్నందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శు క్రవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత వానాకాలం పంటలకు గాను రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేశారు. వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర, ఇతర అన్ని రంగాలకు కలిపి రూ. 17990.59 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ప్రాధాన్యత రంగాలకు రూ. 13928.92 కోట్ల రుణ సదుపాయం కల్పించాలని వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా అందుబాటులో ఉన్న రుణ వసతి గురించి వారికి అవగాహన కల్పిస్తూ, ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులకు విద్యా రుణాలను అందించేందుకు చొరవ చుపాలన్నారు. అదేవిధంగా వివిధ వర్గాల అభ్యున్నతి, ఆర్థిక ప్రగతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల కింద బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వీధి వ్యాపారాలు నిర్వహించే వారికి సూక్ష్మ రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని, తద్వారా వారు వ్యాపార లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఆర్థిక తోడ్పాటును అందించినట్లు అవుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలలో అరవై సంవత్సరాలు పైబడిన వారికి కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి, అవసరమైన వారికి రుణాలు అందించాలని సూచించారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది దివ్యాంగులు సభ్యులుగా ఉన్న సంఘాలకు కూడా బ్యాంకులలో ఖాతాలు తెరిచేందుకు అనుమతించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి యూనిట్ల స్థాపన కోసం రుణాలు

అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ రాములు, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమా ర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను నిరుపేద విద్యార్థులకు అందించాలి

- రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండు




**కరీంనగర్ టౌన్,జూలై11(తెలంగాణ పత్రిక) :** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ. విద్యార్థులకు బాత్రుర ంములు లేక ఇబ్బందులకు గురవుతున్నారని. కొన్ని పాఠశాలలో బిల్డింగులు కూలిపోయిన స్థితిలో వచ్చాయని. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులను ఆప్రమతం చేసి. వర్షాకాల వర్ష సూచనలను దృష్టిలో పెట్టుకొని, సరైన సౌకర్యాలు కల్పించి, కూలిపోయే స్థితిలో ఉన్న పాఠశాలనులో బిల్డింగులను స్థలంలో బిల్డింగులు కట్టించి. కొన్ని పాఠశాలలను శుభ్రపరిచి నిరుపేద విద్యార్థులకు సరైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో విద్య చాలా అవసరం ఉంటుందని నిరుపేద విద్యార్థులు విద్యకు దూరమైతే ఆ పాపం ప్రభుత్వానికే చెందుతుందని అన్నారు. అప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉన్నంత అధికారులు, ప్రభుత్వ విద్య వ్యవస్థలో సరైన సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్.పి.ఐ) ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామని నిరుపేద విద్యార్థులకు సౌకర్యం కల్పించ కుంటే పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఒక ప్రకటనలో అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మీసేవ కార్యవర్గంలో కామారెడ్డి వాసి




**కామారెడ్డి టౌన్ ,జులై 11, (తెలంగాణ పత్రిక) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి మీసేవ ఆపరేటర్ల నూతన కార్యవర్గం బుధవారం హైదరాబాద్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కె. ప్రసాద్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో కామారెడ్డి పట్టణానికి చెందిన చిలుక సత్యనారాయణ ని రాష్ట్ర కోశాధికారి గా నియమించడం జరిగింది. సత్యం మాట్లాడుతూ మీ సేవల సమస్యల మీద ప్రభుత్వం తో చర్చిస్తాం అని మీ సేవ సెంటర్ లు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసం పాటుపడటం ఈ అసోసియేషన్ యొక్క లక్ష్యం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మీ సేవ వారికి మరిన్ని సేవలు అందించే విదంగా ఆదేశాలు జారీ చేయాలని మీ సేవ నిర్వాహకులకు కమిషన్ పెంచి వారిని ఆదుకోవాలని తెలియజేసారు. ఇట్టి కార్యక్రమం లో అధ్యక్షులు దయసాగర్, కార్యదర్శి మొయిన్, ఉపాధ్యక్షులు కాదర్ పాషా, పెద్ద ఎత్తున మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు..

## మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కు మహర్దశ

- రూ.161 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు అనుమతి

**కరీంనగర్ టౌన్,జూలై11(తెలంగాణ పత్రిక) :** మానకొండూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ 161.00 లక్షల రూపాయల పరిమితితో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు పరిపాలనాపరమైన అనుమతి లభించింది. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుల ప్రతిపాదన మేరకు ప్రభుత్వం పరిశీలించిన అనంతరం ఈ అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద లభ్యమయ్యే నిధుల నుండి ఖర్చు చేయనున్నారు.ఈ నిధుల నుంచి రూ.65.00 లక్షలలో మార్కెట్ కమిటీ పరిధిలోని రంగంపేట నాబార్డ్ గోదాం వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణం, రూ.96.00 లక్షలతో రంగంపేట నాబార్డ్ గోదాం చుట్టూ సీసీ రోడ్లు నిర్మాణం పనులు చేపట్టనున్నారు. ఈ పనులన్నింటికీ సత్వరం చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో 161 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం పాలనాపరమైన అనుమతి మంజూరు చేయడం పై ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి తోపాటు డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు విశేషంగా కృషి చేసిన మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## దమ్మపేట జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మాక్ పోల్ ఎన్నికలు



**తెలంగాణ పత్రిక దమ్మపేట, జూలై 11 :** దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాక్ పోల్ ఎన్నికలు నిర్వహించారు. ముఖ్యంగా ఈ ఎన్నికలు ఎస్.పి.ఎల్, ఎ.ఎస్.పి.ఎల్, బాలికల ప్రతినిధి అనే మూడు కేటగిరీల పోటీలో భాగంగా ఎన్నికలు నిర్వహించారు. పోటీలో ఉండే వారితో చర్చా వేధిక పెట్టి, నామినేషన్ వేయుట, నామినేషన్ ఉపసంహరణ, గుర్తులు కేటాయించుట, బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ విధానం, కౌంటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కౌంటింగ్ జరుగుతున్నప్పుడు ఓటింగ్ శాతం తెలియజేస్తూ విద్యార్థులకు ఎలక్షన్ పై పూర్తి అవగాహన కల్పించే విధంగా నిర్వహించారు. ఈ మాక్ పోల్ ఎన్నికలు లో పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు. ఎస్.పి.ఎల్ గా కె. సిద్ధార్థ , ఎ.ఎస్.పి.ఎల్ గా ఎస్.కె జాన్ సూరజ్, బాలికల ప్రతినిధి గా ఎస్. మణి దీపిక లు ఎన్నుకోబడ్డారు. వీరితో సోమవారం ప్రమాణస్వీకారం చేసే కార్యక్రమం ఉంటుందని, మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించిన పాఠశాల సిబ్బందిని పర్యవేక్షణకు వచ్చిన అధికారులు, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట తహశీల్దార్ భగవాన్ రెడ్డి, ఎం.డి.ఓ రవీంద్ర రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాయి కిషోర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు టి.ఉషారాణి, ఉపాధ్యాయులు కే. కొండలరావు, కే. మారేశ్వరరావు, సి.హెచ్ విజయ్ కుమార్, ఎ.ఎం.సి చైర్మన్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా అన్నం ఫౌండేషన్ ఏసిపి రెహమాన్





**తెలంగాణ పత్రిక, జులై 11 ఖమ్మం స్టాపర్ /వైరా:** వైరా పట్టణ పరిధిలో మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై భిక్షాటన చేస్తూ తిరుగుతున్న మహిళ ను ఒక వ్యక్తిని వైరా ఏసిపి రెహమాన్, ఎస్సై రామారావు చేరదీసి, హెయిర్ కటింగ్ తీపించేసి చేసి మానవత్వాన్ని చాటుకు న్నారు.కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి భిక్షాటన చేస్తూ జీవితం కొనసాగిస్తు ఇద్దరినీ వైరా ఏసిపి రెహమాన్ గుర్తించి ఖమ్మం అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు ను వారి సిబ్బందిని సంప్రదించి వైరా రహదారి పక్కన నిద్రిస్తు చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో రోడ్లపై తిరుగుతుంటే పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి భోజనం పెట్టారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ ఆ ఇద్దరికీ తగిన ట్రీట్మెంట్ అందించే తగిన ఖర్చు మేము భరోసా ఇచ్చాము అని అన్నామీ అలాగే అన్నం ఫౌండేషన్ శ్రీనివాసరావు కోవిడ్ టైంలో చాలా సర్వీస్ చేశారు ఆయన ధైర్య సాహసాలకు కొన్ని కుటుంబాలకు కోవిడి వచ్చిన సమయంలో ముట్టుకొని పరిస్థితుల్లో కూడా శ్రీనివాసరావు మంచి సేవలు అందించాలని కొనియాడారు ఏసిపి ఎస్సై రామారావును సిబ్బందిని అభినందించారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## జమాల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట జూలై 11 తెలంగాణ పత్రిక** :ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి జమాల్ తండ్రి నసీరుద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి పసుల వెంకట్, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ అంతరాయం

**తెలంగాణ పత్రిక,జులై 11 ఖమ్మం స్టాపర్ /వైరా:**వైరా సబ్ స్టేషన్ ఆసిస్టెంట్ ఇంజనీర్ పి. సుందర్ కుమార్ పత్రికా ప్రకటనలో సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్ లో మరమ్మతుల దృశ్య ఉదయం 9.00 నుండి మధ్యాహ్నం1.00 లీల సుందరయ నగర్, మధు కాన్వెంట్, కాలేజీ,బ్రాహ్మణ పల్లి, బోడేపూడి కాలనీ, మధిర రోడ్,వాసవి సినిమా హాల్ మరియు %వీణా% ఆఫీస్ ప్రాంతంలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి

## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

■ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట జూలై 11 (తెలంగాణ పత్రిక) :**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగివుండాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సంఘ సభ్యులకు సూచించారు. శుక్రవారం 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ అర్పిలు, సంఘ సభ్యులతో ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే అనే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలన్నారు. టైర్ ల మధ్యలో, కొబ్బరి బొండాలలో, కూలర్ లలో నీరు నిల్వ ఉన్న చోట నీరును తొలగించి శుభ్ర పర్చాలని ఆయన అన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వృద్ధి చెంది, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉందన్నారు. ఈ విషయంపై అర్పిలు విధిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, సి.ఎల్.అర్పి మంజుల, శానిటరీ జవాన్లు, అర్పిలు, పలువురు పాల్గొన్నారు.

## కవితమ్మ నోరు జారకు. సిపిఐ



**కల్లూరు జూలై 11(తెలంగాణ పత్రిక)** :కమ్యూనిస్టులు గురించి తెలుసుకో నీ అయ్యని అడుగు చెబుతాడు కమ్యూనిస్టులకు సిపిఐ పార్టీకి బీసీలపై ప్రేమ లేదంటూ అవాకులు చవాకులు చేస్తున్న కవితమ్మ కమ్యూనిస్టులు చరిత్ర తెలుసుకోవాలంటే కమ్యూనిస్టులను తక్కువ చేసి మాట్లాడితే ఏ గ్రామానికి రావు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శుక్రవారం హెచ్చరించారు కల్లూరు లోని సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది అంధకారములో ఉన్న పది సంవత్సరాలు బీసీలు గురించి బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడిన కల్వకుంట్ల కవితకు జైలుకు పోయి రావడంతోనే బీసీలు, బీసీ రిజర్వేషన్లు గుర్తొచ్చాయని కమ్యూనిస్టులు చరిత్ర కమ్యూనిస్టుల త్యాగాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి 4:30 వేల మంది అమరులైన క్షేత్ర కమ్యూనిస్టులకు ఉందని నీకు ఏ చరిత్ర ఉందో జైలుకుపోయిన చరిత్ర తప్ప ఒక మహిళ లిక్కర్ కేసులో జైలుకు పోయి రావడం సిగ్గుగా లేదా అంటూ ఆయన ప్రశ్నించారు ప్రజా సమస్యలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులు గురించి మాట్లాడటం సూర్యుడి మీద ఉమ్మి వేయడమేనని విమర్శించారు .ఈ కార్యక్రమంలో వేము రాంబాబు దామల దయాకర్ రావు పిచ్చయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఘనంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి జన్మదిన వేడుకలు





**చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జులై 11** :చందుర్తి మండలంలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం వేడుకలు నిర్వహించారు.బీజేపీ నాయకులు మహాలక్ష్మి ఆలయం మార్కండేయ ఆలయలలో బిజెపి మండల అధ్యక్షుడు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ,బండి సంజయ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మహాలక్ష్మి అమ్మ వారిని కోరడం జరిగిందన్నారు.మరిన్ని ఉన్నత పదవులు పొందాలని కోరినట్లు.ఈ కార్యక్రమంలో వేములవాడ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొంశెట్టి రాకేష్ పటేల్, సీనియర్ నాయకులు చిలుమల హనుమయ్య చారి, మర్రి మల్లేశం, చింతకుంట గంగాధర్, మారుపాక దేవయ్య, లోకోజి సతీష్ , చింతకుంట సాగర్, మట్కాం మల్లేశం, పెరుక గంగరాజు,యువ మోర్చా మండల అధ్యక్షులు మొత్కుపల్లి రాజశేఖర్, దురిశెట్టి రాజు, మల్లేశం, చర్లపల్లి మహేష్ గౌడ్, కూతురు మహేందర్ రెడ్డి, నీరేటి శేఖర్, ముఖేష్ గౌడ్, లింగంపల్లి మధు, గొల్లపల్లి సాయి, నిఖిల్, గణేష్, అక్షయ్, అభిషేక్, ప్రణయ్, త్రిశాంత్, మహేష్, భలేష్, ప్రవీణ్, శ్యామ్, అభిషేక్, కళ్యాణ్, అభిషేక్, చరణ్, మనోజ్, అచ్చు, ఆదిల్, అఖిల్, పాల్గొన్నారు.

## ఘనంగా కొండూరి జన్మదిన వేడుకలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 11** :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ ఆధ్వర్యంలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ముందుగా మండల కేంద్రంలోని రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు, అనంతరం వెంకటస్వామి మాట్లాడుతూ భగవంతుడి ఆశీస్సులతో రవీందర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మరింత ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఏఎంసి చైర్మన్లు, డైరెక్టర్లు వార్డ్ మెంబర్ల తోపాటు సీనియర్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన:అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**జూలై 11 తెలంగాణ పత్రిక నిజామాబాద్** :నిజామాబాద్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 96 మందికి 28,87,500 రూపాల విలువ గల చెక్కులు అందజేస్తామన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు.తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే,వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన



బాధ్యతగా భావిస్తున్నాట్లు తెలిపారు.ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు.సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు,20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు.బాధితులు అప్లై చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి మంగళం పాడిందని అన్నారు మహిళకు 2500,తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం రామగింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఉషారాణి

**తెలంగాణ పత్రిక,జులై 11 ఖమ్మం స్టాపర్ /వైరాబీ :** ఖమ్మం జిల్లా వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామంలో స్వయంభూ శ్రీ పార్వతి సమేతంగా అతి పురాతన దేవాలయం రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా నూతనంగా ఎన్నుకోబడిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొడ్డ పుల్లయ్య, సతీమణి దొడ్డ ఉషారాణి , ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు, కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, ఈవో, ఆధ్వర్యంలో ప్రమాణం స్వీకారం చేపించారు ఈ సందర్భంగా చైర్మన్ ఉషారాణి మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి మాకు బాధ్యతలు ఇచ్చినందుకు ఆలయ అభివృద్ధి తోడ్పాటుకు ఎల్లవేళలా కష్టపడి మేము మా పాలకవర్గం ఉంటామని ఆమె తెలిపారు. అలాగే ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ. స్థానాల లక్ష్మీపురం గ్రామంలో కొలువుదీరిన శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్గా శ్రీమతి దొడ్డ ఉషారాణి అభినందనలు తెలిపి ఈ యొక్క ఆలయం వైరా మండలంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఇక్కడ ప్రతి ఏటా తిరునాళ్లు ఘనంగా జరుగుతాయి అద్భుతమైన పుణ్యక్షేత్రానికి మరియు పాలకవ ండలి అందరూ ప్రమాణ స్వీకారం చేసినారు వారికి ప్రత్యేక





మైన ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ ప్రాంతం నుంచి ఆనాడు మల్లు అనంత రాములు గారు నాగర్ కర్నూల్ లో ఎంపీగా మల్లు అనంత రాములు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత గ్రామాల్లో ఇలాంటి పుణ్యక్షేత్రం ఉండటం చాలా శుభ పరిణామం యొక్క నూతనంగా ఎన్నుకోబడ్డ పాలకమండలి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎక్కడా కూడా రాగద్వేషాలకు పోకుండా పరిపాలన అందించాలని శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్, వైరా ,కొణిజర్ల, ఏన్కూరు, జూలురుపాడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డే నారాయణ, స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, దొడ్డ పుల్లయ్య, నూతి బాబు,మల్లు రామకృష్ణ, గణేష్, పెద్దప్రోలులక్ష్మయ్య , పమ్మి అశో క్, పాలేటి నరసింహారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతిరావు నర్వనేని ఆశోకు, నర్వనేని గోపాలరావు, యన్నం వెంకట కోటిరెడ్డి, మట్టూరి వెం కటేశ్వ రరావు, మట్టూరి నాగేశ్వరరావు, నాగనబోయన క్రిష్ణ, గ ద్దె మల్లికార్జునరావు, గోసు రాధాకృష్ణ షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకునే నైజం కాంగ్రెస్ రక్తం లోనే ఉంది

■ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి, జులై 11 (తెలంగాణ పత్రిక)** :కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిందంటే ఎట్టి పరిస్థితుల్లో నిలబెట్టుకునే నైజం కాంగ్రెస్ రక్తం లోనే ఉందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శుక్రవారం ఖమ్మం డిసిసి ఆఫీసులో ప్రెస్ మీట్ లో పాల్గొని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు సమాజంలో గుర్తింపు ఉండాలని, వారి భవిష్యత్తును ఆలోచించి భారత జోడోయాత్రలో మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులగణన చేపట్టడం జరిగింది అన్నారు. కులగణన చేపట్టి 42% బీసీ ప్రజలకు రిజర్వేషన్ కల్పించాలని ఒక దృఢమైన



సంకల్పంతో క్యాబినెట్లో ఆమోదించి అసెంబ్లీలో ఆమోదించడం జరిగింది అన్నారు. 42% బీసీ రిజర్వేషన్ తోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని నిన్న నిన్న క్యాబినెట్ నిర్ణయించడం జరిగింది అన్నారు. కావున బీసీ ప్రజలపై చూపుతున్న విశ్వసనీయత పట్ల, నా బీసీ ప్రజలందరి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. బీసీ కులగణన 42% రిజర్వేషన్ అనేది దేశంలోనే ఒక చారిత్రాత్మకమైన ఘట్టం అన్నారు. ఇంతటి చారిత్రాత్మకమైన ఘట్టానికి బీజం వేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రులకి ప్రత్యేకమైన ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. కావున మన ఇందరమ్మ ప్రభుత్వం నిత్యం ప్రజల గురించి వారి బాగోగుల గురించే ఆలోచిస్తున్నది అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా పార్టీ కోసం కష్టపడి స్థానిక సంస్థ ఎన్నికల్లో 100% విజయం సాధించడానికి కృషి చేయాలి అన్నారు. రైతులకి, విద్యార్థులకి,మహిళలకి, ఉద్యోగులకి, అణగారిన వర్గాలకు పేదవారికి ప్రతి ఒక్కరికి పెద్దపీట వేస్తుంది ఒకే ఒక్క ఇందిరమ్మ ప్రభుత్వం అని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కేంద్ర మంత్రి వర్యులు, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మినారాయణ, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగవంతంగా ధర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తిచేయాలి

■ అధికారులతో సమీక్ష సమావేశం-ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్
■ భవిష్యత్ తరాలకు బహుమానం వనమహెూత్సవం-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూలై 11:**యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని 5 వ యూనిట్ పనులను జనవరి, 2026 నాటికి పూర్తి చేసి విద్యుత్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని,పవర్ ప్లాంట్ లోని ముఖ్యమైన పనుల పూర్తి పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ ఆదేశించారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం లో ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్ తో కలిసి సందర్శించారు.యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ విద్యుత్తు ఉత్పత్తి యూనిట్ ను,పవర్ స్టేషన్ కు బొగ్గు సరఫరా చేసే మార్షలింగ్ యార్డును, కూలింగ్ టవర్లు, స్విచ్ యార్డ్, తదితర యూనిట్లను ప్రిన్సిపల్ సెక్రెటరీ తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా వనమహెూత్సవం కింద పవర్ ప్లాంట్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం వై టి పి ఎస్ సమావేశ మందిరంలో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఇంజనీరింగ్ అధికారులు, బిహెచ్ఇఎల్ ,జెన్కో అధికారులతో సమీక్ష నిర్వహించారు.వై.టి.పి.ఎస్ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు వైటిపిఎస్ ప్రస్తుత పరిస్థితిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీఎండీలకు వివరిస్తూ 2015 జూన్లో తలపెట్టిన ఈ ప్రాజెక్టు పనులు అక్టోబర్ 2017 లో ప్రారంభం అయ్యాయని,సవరించిన అంచనాల ప్రకారం 36,131.99 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టినట్లు తెలిపారు.ఈ





సందర్భంగా వివిధ యూనిట్లలో ప్రస్తుత పరిస్థితిని ఆయన తెలియజేశారు.అనంతరం ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జనవరి నుండి విద్యుత్ కు ఏర్పడే డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని అనుకున్న సమయానికంటే ఒక నెల ముందుగానే 5 వ యూనిట్ పనులు పూర్తి చేసి విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.రబీ సీజన్ తో పాటు, వేసవి ప్రారంభమవుతున్న దృష్ట్యా వై టి పి ఎస్ అధికారులు, అలాగే బీహెచ్ఈఎల్ ఇంజనీరింగ్ అధికారులు వీటన్నింటిని పరిగణనలో తీసుకొని 5 యూనిట్ ద్వారా ఫిబ్రవరి, 2026 లో కాకుండా, జనవరి, 2026 లోనే విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వై టి పి ఎస్ లోని ముఖ్యమైన పనులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రత్యేకించి పర్యావరణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ,టౌన్షిప్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే సివిల్ పనులపై సైతం ప్రత్యేక దృష్టిని నిలపాలని ,ప్రాజెక్టు పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని, ప్రతి పనిలో నాణ్యతను అభివృద్ధి చేసే విధంగా అధికారులు చూడాలన్నారు.తక్కువ ధరకు బొగ్గును తీసుకునే విధంగా అధికారులు మార్గాలు అన్వేషించాలని, థర్మల్ పవర్ స్టేషన్ పరిధిలో ఎక్కువ మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు.రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ ఎస్. హరీష్ మాట్లాడుతూ వై టి పి ఎస్ కు వచ్చే రోడ్లు, అంతర్గత రహదారులను అభివృద్ధి చేయాలని ,ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిర్మిస్తున్న రహదారి భూసేకరణను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, ప్రాజెక్ట్ ఆవరణలో ఉన్న స్క్రాప్ ను తొలగించాలని, అదే సమయంలో బిహెచ్ఇఎల్ అదనపు సిబ్బందిని నియమించి 5 వ యూనిట్ ను నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రైల్వే పనులు చేపట్టాలని, 2047 విజన్ ను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ బొగ్గు మెకానిజాన్ని రూపొందించాలని సూచించారు.బీహెచ్ఈఎల్ పవర్ డైరెక్టర్ తీజేందర్ గుప్త మాట్లాడుతూ బీహెచ్ఈఎల్ తరపున ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, వైటీపీఎస్ కోల్ డైరెక్టర్ నాగయ్య, సివిల్ డైరెక్టర్ అజయ్ ,థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, థర్మల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లక్ష్మయ్య, సివిల్ సీఈ శ్రీనివాసరావు, బీహెచ్ఈఎల్ సిఇ సురేష్, బీహెచ్ఈఎల్ఈడి వినోద్ జాకబ్, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## అంబేద్కర్ కమ్యూనిటీహాలు నిర్మాణమునకు స్థలము కేటాయించవలసినదిగా ఎమ్మార్వోకి ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం

**పాలకవీడు:బిజులై 11 (తెలంగాణ పత్రిక)** :సూర్యాపేట జిల్లా,పాలకవీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 445 మరియు 99 నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీహాలు నిర్మాణమునకు స్థలము కేటాయించవలసినదిగా ఎమ్మార్వో కి పాలకవీడు మండల ఎంఆర్ పిఎస్ పక్షాన వినతి పత్రం అందించడం జరిగినది అదే సమయంలో స్థల కేటాయింపు తో పాటు
భవన నిర్మాణమునకు ప్రభుత్వం ద్వారా నిధుల సిఫారసు కు సహకరించవలసినదిగా వారిని వినతిపత్రంలో విన్నవించడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ పాలకవీడు మండల



ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ,కోఇంచార్జ్ పోతుగంటి మధు మాదిగ, పాలకవీడు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల బాలయ్య మాదిగ,మాతంగి ఏసురత్నం మాదిగ,కొత్తపల్లి సుందరయ్య మాదిగ,నిమ్మాది సుందరయ్య మాదిగ,మాతంగి సోమయ్య మాదిగ,నిమ్మాది కొండలు మాదిగ,గుబ్బపల్లి సైదులు మాదిగ,బరిగల విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## త్వరలో కాలనీవాసులకు అందుబాటులోకి రానున్న మీధానికాలనీ పార్క్

■ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్ జులై 11(తెలంగాణ పత్రిక):-హయత్ నగర్ డివిజన్ పరిధిలోని మీధాని కాలనీలో అత్యాధునిక హంగులతో,ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతున్న పార్క్ అభివృద్ధి పనులను శుక్రవారం రోజు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అతి త్వరలోనే పార్క్ అభివృద్ధి పనులు పూర్తయితాయని,హయత్ నగర్ డివిజన్ ను సుందరీకరంగా తీర్చిదిద్దే విధంగా డివిజన్లోని పలు కాలనీలో పార్కుల అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని,అదేవిధంగా పార్క్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు వారు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు యాది రెడ్డి,కాలనీ సభ్యులు అంజయ్య గౌడ్,తిరుమల రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రమేష్ రెడ్డి,శేఖర్ రెడ్డి రాజా శేఖర్ రెడ్డి,జంగా రెడ్డి,సురేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల జీతాలు 150 కోట్లు రిలీజ్

ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) జూలై 11 :రాష్ట్రవ్యాప్తంగా మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు మూడు నెలలు 150 కోట్లురిలీజ్ అయ్యాయి. ఖమ్మం జిల్లాలోని 20 మండలలోని 579 గ్రామ పంచాయతీలకు గాను 2093 మల్టీపర్పస్ వర్కర్లకు నిధులు సుమారు 5.88 కోట్లు మంజూరైనట్లు సమాచారం ఇట్టి నిధులు గ్రామపంచాయతీ సిబ్బందికి చెక్కు రూపంలో జమ కావడం వల్ల మల్టీ పర్పస్ వర్కర్లు సంతోషం వ్యక్తపరిచారు.

## మార్నింగ్ వాక్ లో ఓపెన్ జిమ్ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి గారు



హయత్ నగర్ జులై 11 ( తెలంగాణ పత్రిక):-హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్లోని రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఓపెన్ జిమ్ ఏర్పాటు కోసం కృషి చేసిన కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమకు సమాచారం అందించాలని, రానున్న రోజుల్లో కూడా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కాలనీవాసుల సమస్యలపై చర్యలు తీసుకుంటామని వారు కాలనీవాసులకు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కోట రవీందర్,మాల రెడ్డి,కాలనీ సంక్షేమ సంఘం అచ్చయ్య నాయుడు,వెంకట్ రెడ్డి,హరినాథ్ బాబు,నరహరి,ఎల్లా రెడ్డి,పాండు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను పరిశీలించిన కుమార్ దీపక్. ప్రేమ్ సాగర్ రావు



తెలంగాణ పత్రిక జూలై 11 దండేపల్లి :దండేపల్లి మండల రెబ్బెనపల్లి గ్రామంలోని 13వ తేదీన జరగబోయే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , మంచిర్యాల శాసనసభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , వివిధ శాఖల అధికారులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గడ్డం త్రిమూర్తి ప్రేమ్ చందు కందుల అశోక్ బిల్లకూరు శంకరయ్య యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

## ప్రభుత్వ బడిలో విద్యాసామాగ్రి పంపిణీ




తెలంగాణ పత్రిక జులై 11 ఖమ్మం స్టాపర్/ వైరా:వైరా మండల పరిధి లోని పాలడుగు,గొల్లనపాడు గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిచే ఆ సంస్థ చైల్డ్ కేర్ సెంటర్లకు చెందిన సుమారు 147 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ఎస్సై పి. రామారావు,జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై ఇమ్మానియేల్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్,నోట్ పుస్తకాలు,పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డే కేర్ సెంటర్ ఇన్చార్జి మోదుగు వినోద్ కుమార్,రోజమ్మ,సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి,సతిష్, టీచర్లు రాజేష్,మహబూబ్బి, మణి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గోరంటాలలో వన మహోత్సవం

### మొక్కలు నాటిన అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 11 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం రోజున అటవీశాఖ డిప్యూటి రేంజ్ అధికారిని అంజలి ఆధ్వర్యంలో ఈ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారిని అంజలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 వ సంవత్సరం వన మహోత్సవం క్రింద 18 కోట్ల మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది ప్రజలు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి అంటూ తెలిపారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారినీ ఎస్ అంజలి, ఎస్ బి ఓ జ్యోతి నాయక్, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఏ ఎస్ ఐ, ఈపీఓ అరుణ, తో పాటు కొమిరిశెట్టి తిరుపతి, లక్ష్మణ్, అంజిరెడ్డి, రవీందర్ రెడ్డి తోపాటు ఇతరులు పాల్గొన్నారు

## స్టేట్ లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ లోనూ ప్రతిభ చూపాలి

■ కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి, జులై 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డి జిల్లా నుంచి జోనల్? పోలీస్? డ్యూటీ మీట్?ల లో పోలీసులు రాష్ట్ర జోనల్?మీట్?లోనూ ప్రతిభ చూపాలని ఎస్పీ రాజేష్? చంద్ర పేర్కొన్నారు. పోలీస్?డ్యూటీ మీట్?లో జిల్లాపోలీసులు 11 పథకాలు సాధించిన సందర్భంగా శనివారం వారిని ఎస్పీ కార్యాలయంలో అభినందించారు. పథకాలు సాధించిన వీరే.. ఈనెల 7, 8 తేదీల్లో కరీంనగర్ 2వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్?లో జిల్లా తరపున ఆరుగురు పోలీస్ అధికారులు 11 పతకాలు సాధించారు. గాంధారి ఎస్సై ఆంజనేయు 5 పతకాలు సాధించారు. అందులో (3 బంగారు, 2 వెండి పతకాలు) ఉన్నాయి ప్యాకింగ్, ఫింగర్ ప్రింట్స్ ఫార్వర్డ్, నేర స్థల ఫోటోగ్రఫ విభాగాల్లో బంగారు పతకాలు, విచారణలో శాస్త్రీయ వినియోగం (ఫింగర్ ప్రింట్ మరియు ఫోరెన్సిక్ సైన్స్) విభాగంలో వెండి పతకాలు సాధించారు మద్నూర్ ఎస్సై విజయ్ ఫోరెన్సిక్, ఫోటోగ్రఫీ, ఫింగర్ ప్రింట్ సైన్స్ విభాగంలో రెండు వెండి పతకాలనుసాధించారు. బిచ్కుంద కానిస్టేబుల్? లక్ష్మీనారాయణ దర్యాప్తు (రాత పరీక్ష), పోలీస్ పోర్ట్రెట్ విభాగంలో కాంస్య పతకం సాధించారు. రాజంపేట కానిస్టేబుల్? చిరంజీవి కంప్యూటర్ అవగాహన విభాగంలో కాంస్య పతకం సాధించారు. ఏఆర్ విభాగానికి చెందిన రామచంద్రం, ఎల్లారెడ్డిలు విధ్వంసకాల విచ్ఛిన్నంపై తనిఖీ విభాగంలో ఒక్కో వెండి పతకం సాధించారుఅనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పర్చుకోవడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు

## యువత జనాభావృద్ధి , పర్యావసానలపై దృష్టి సారించాలి

■ సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ గౌడ్




కామారెడ్డి, జులై 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :నేటి యువత జనాభా పెరుగుదల వల్ల ఏర్పడుతున్న పరిణామాలపై దృష్టి సారించాలని, సరైన కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సౌత్ క్యాంపస్ లో మేరా భారత్ మరియు సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 1987 జులై 11వ తేదీ నుంచి ప్రపంచ జనాభా ఐదు బిలియన్లు అయిన సందర్భంగా ఈ ప్రపంచ జనాభా దినోత్సవం యుఎన్ఓ పిలుపుమేరకు జరుపుతున్నారని అన్నారు. నేడు ప్రపంచ జనాభా 8.3 బిలియన్లకు చేరిందన్నారు. అందువల్ల జనాభా పెరుగుదల వల్ల ఒకవైపు నష్టం, మరొకవైపు మానవ వనరుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్ " యువత న్యాయమైన,ఆశాజనకమైన ప్రపంచంలో వారు కోరుకున్న కుటుంబాన్ని సృష్టించుకునే అధికారాన్ని కల్పించటం" అన్నారు.
ఈ థీమ్ ప్రకారం యువత సరైన సమయంలో ఒక కుటుంబాన్ని సృష్టించుకోవాలని అన్నారు. భారత దేశంలో యువత ఎక్కువ ఉన్నారు కాబట్టి నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగాలను పొందాలని పిలుపునిచ్చారు. జనాభా పెరుగుదలను అరికట్టడం కూడా మన బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులు ప్రచారం చెయ్యాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, సోషల్ వర్క్ విభాగం అధ్యక్షుడు డా.అంజయ్య బందెల, ఫిజిక్స్ విభాగం అధ్యక్షుడు డా.మోహన్ బాబు,డా.సబిత,డా.హరిత బాయ్స్ హాస్టల్ వార్డెన్ డా. యాలాద్రి, ఏపీఆర్ఓ డా.సరిత పిట్ల,డా. నర్సయ్య, డా.రవ ాదేవి,దిలీప్, డా.వెంకట్ రెడ్డి,డా.సంతోష్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం, పట్టు వస్త్రాలను సతీ సమేతంగా సమర్పించిన : రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

■ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించాలి

■ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 11 తెలంగాణ పత్రిక : సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని సతీ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.. మహంకాళి అమ్మవారికి గవర్నర్ సతీ సమేతంగా బోనాలతో పాటు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వచ్చిన భక్తులందరికీ అమ్మవారి దర్శనం కల్పించాలని, 13న బోనాలు, 14న రంగం ఉన్నందున లక్షలలో భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. తదుపరి భక్తులతో ఏర్పాట్లపై మాట్లాడారు. అదేవిధంగా నిరంతర విద్యుత్,మంచినీటి వసతి పై ప్రత్యేక దృష్టి సారించాలని , క్యూ లైన్ లో ఉన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని



మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, డిసిపి సాధన రష్మి పెరుమాళ్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, చైర్మన్ సురిటి రామేశ్వర్,ఈవో మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.. ప్రభుత్వం భక్తుల రద్దీ దృష్ట్యా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు.

## 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఒక వరం

■ బీసీలందరం రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ కు అండగా నిలుద్దాం

■ జిల్లా కాంగ్రెస్ నేత సాయిలి. ప్రభాకర్



వరంగల్ జిల్లా జులై 11 తెలంగాణ పత్రిక :బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక విప్లవాత్మక మనీ ఇది సామాజిక విప్లవానికి నాంది అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు బిసి నేత. సాయిలి. ప్రభాకర్ పేర్కొన్నారు సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ కు బీసీలు అండగా నిలవాలని రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన జనాభా ప్రతిపాదికన ఎవ్వరెంతో వారికంత రిజర్వేషన్ల డిమాండ్ ను దేశంలో తొలిసారిగా తెలంగాణలో అమలు చేయడం చాలా గర్వకారణమని అభివర్ణించారుటిఆర్ఎస్ ప్రభుత్వంలో 22 శాతానికి కుదించిన బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడం గర్వకారణమని రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకోవాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్కు అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రభాకర్ కోరారు

## నిజామాబాద్ నారాయణ పాఠశాలలో పేరెంట్స్ డే మరియు వనమహొస్తవ సంబరాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11: నిజామాబాద్ నగరంలోని సుభాష్ నగర్ నారాయణ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ డే మరియు వానమహస్తవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,తల్లిదండ్రులను ఆకుపచ్చని దుస్తువులతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎజిఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ...
వృక్షి రక్షిత రక్షితం అనే నినాదాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు చెట్లను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గోపాల్ రెడ్డి,డిజిఎం రమణ రెడ్డి,ఎజిఎం శివాజీ పాటిల్,జో అజీమ,ప్రిన్సిపాల్ చందన,వైస్ ప్రిన్సిపాల్ అక్షిత మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## బీజేపీ రూరల్ మండల అధికార ప్రతినిధిగా సుంకరి నరేందర్



వేములవాడ, జూలై,11, తెలంగాణ పత్రిక :వేములవాడ రూరల్ బిజెపి మండల అధికార ప్రతినిధిగా సుంకరి నరేందర్ ను నియమిస్తున్నట్లు బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆదేశాలు జారిచేసారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ గా 10 సంవత్సరాలనుండి పనిచేసిన నాకు బీజేపీ రూరల్ మండల అధికార ప్రతినిధిగా బాధ్యతలు అప్పాజెప్పిన గోపి కీ ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు ఇచ్చినందుకు క్రమశిక్షణతో పార్టీ విలువలు కాపాడతనని అన్నారు. నాకు బాధ్యతలు అప్పాజెప్పిన గోపీకి, రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ లను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్



ఇల్లంతకుంట జూలై 11 తెలంగాణ పత్రిక :ఇల్లంతకుంట మండల కేంద్రంలో శుక్రవారం మాజీ వైస్ ఎంపీపీ శ్రీనాథ్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కోటాకు చట్టబద్ధత కల్పించకుండాఆర్డినెన్స్కు క్యాబినెట్ నిర్ణయం ఒక డ్రామా అని అన్నారు..ఆర్డినెన్సే పరిష్కారమైతే, అసెంబ్లీ తీర్మానమెందుకు చేశారని అన్నారు. బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని అన్నారు.రాష్ట్రపతికి బిల్లును పంపి రాష్ట్రంలో ఆర్డినెన్స్ అంటూ డ్రామా మొదలు పెట్టారు అని అన్నారు.బీసీలకు 42శాతం కోటా అమలు చేయాలంటే రిజర్వేషన్ల మొత్తం 50శాతం మించకుండా సుప్రీంకోర్టు విధించిన పరిమితి ఉన్నదని. దాన్ని దాటితే తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చి, రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. కానీ ఇవేవీ చేయకుండా అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకొన్నది. కేంద్రంపై ఒత్తిడి తేకుండా, ఆర్డినెన్స్ అని కొత్త డ్రామా స్టార్ట్ చేసింది. ఆర్డినెన్సే పరిష్కారమని భావించినప్పుడు.. అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేసినట్టు మరియు రాష్ట్రపతికి ఎందుకు పంపినట్టు అని కాంగ్రెస్ పార్టీ ని నిలదీసారు.

## పాఠశాలలో "గోరింటాకు" పండగ



చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, జులై 11:(రిపోర్టార్ వంకాయల కార్తీక్)చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మైదాకు పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఒదరు మైదాకు ఆకులు తీసుకు వచ్చి రోటిలో దంచి వారి అర చేతులకు విభిన్న రకాల ఆకృతులు వేసుకుని ఆనందంగా గోరింటాకు పండగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కటుకూరి ముఖేష్ మాట్లాడుతూ... మన తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలలో గోరింటాకు పండగల సందర్భాల్లో పెళ్లిల్లో చేతులకి రకరకాల ఆకృతులలో చిత్రాలు వేసుకుంటారు. అదే విదంగా ఈ వర్షాకాలంలో చేతులు మృదువుగా మారడాని మైదాకును వేసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు కు శుభాకాంక్షలు

■ చిలుకూరు మండలం బిజెపి పార్టీ నాయకులు



చిలుకూరు: జూలై 11 :బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ని రాష్ట్ర కార్యాలయంలో చిలుకూరు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాల ువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుంకర లింగారెడ్డి, చిలుకూరు మండల ప్రధానకార్యదర్శి కొండశ్రీను, ఉపాధ్యక్షులు వన్నాపురం సతీష్, గిరిజన మోర్చా నాయకులు ఇస్లావత్ రవి నాయక్ పాల్గొన్నారు.

## గురుకులంలో ఎన్సిసి విద్యార్థుల ఎంపిక






నేరేడుచర్ల:బిజులై 11 (తెలంగాణ పత్రిక ) :నేరేడుచర్ల మండల కేంద్రంలోని రామాపురం లో గల ఎం జె పి టి బి సి బాలుర గురుకుల పాఠశాల లో ఎన్సిసి విద్యార్థుల ఎంపిక ప్రక్రియ జరిగింది. 31 (%%) ఎన్సిసి బెటాలియన్ నల్గొండ అధికారుల పర్యవేక్షణలో, పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు దేహధారుఢ్య , వైద్య మరియు రాత పరీక్షలు నిర్వహించి క్యాడెట్స్ ను ఎంపిక చేశారు. ఎన్సిసి తో విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సామాజిక బాధ్యత అలవడుతుందని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ప్రతినిధులతోపాటు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ సి టి ఓ గోపాలరావు ,ఏటీపీ నాగరాజు మరియు డిప్యూటీ వార్డెన్ సోమయ్య పాల్గొన్నారు.

## భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించిన

■ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్






**కొత్తగూడెం ఆర్ సి జూలై 11 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలం:- ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది ఉధృతి పెరుగుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు.ఈ రోజు భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించి అక్కడ ఉన్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.విపత్కర సమయాలలో ప్రజలకు అండగా ఉండేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.వరదల నేపథ్యంలో పోలీసు శాఖ తరఫున ఐదు డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

## ఇంకుడు గుంతలో పడి రెండున్నర ఏళ్ల బాలుడు మృతి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11 :**నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కొత్త కుమ్మరి రాణి కుమారుడైన రెండున్నరేళ్ల రిత్విక్ సైకిల్ పై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఇంకుడు గుంతలో పడి మృతి చెందినట్లు సిరికొండ ఎస్సై రామకృష్ణ తెలిపారు. బాలుడి రాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.

## పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన

**తెలంగాణ పత్రిక/కొల్చారం/ మండలం రంగంపేట జిల్లా:** పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలపై మాదకద్రవ్యాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పోలీస్ శాఖ నుంచి విచ్చేసిన సురేందర్ తన అద్భుతమైన వాక్పటిమతో చక్కని పాటలతో సందర్భోచిత కథలతో పిల్లల్ని మంత్రముగ్ధుల్ని చేస్తూ సైబర్ నేరాల పైన, మాదకద్రవ్యాల పైన చక్కని అవగాహన కల్పించారు. విద్యార్థులు కూడా అద్భుతంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ
ఇది విద్యార్థులకు అత్యంత ఉపయుక్త కార్యక్రమమని చక్కని సమయస్ఫూర్తితో గొప్ప వాగ్ధాటితో విద్యార్థులకు చక్కని అవగాహన కల్పించిన సురేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రుద్రగూడెంలో ఆరోగ్య శిబిరం



**నల్లబెల్లి జూలై 11 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లి మండలం రుద్రగూడెంలో ఆరోగ్య శిబిరం ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు..అవగాహన .. డాక్టర్, జ్యోతి వైద్యాధికారి పి హెచ్ సి మేడపల్లి సిబ్బంది ఎం పి ఎస్ హెచ్ రాజు, ఏఎన్ఎం అనురాధ, ఎంపీహెచ్ఏ నాగేశ్వరరావు, ఆశా లలిత, అనిత, ప్రేమలత పాల్గొన్నారు

## అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం



**తెలంగాణ పత్రిక/కొల్చారం/ మండలం :**వరిగుంతం గ్రామంలో శుక్రవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ డి ఐ అర్చన విద్యార్థులు, సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పండ్ల చెట్లతో పాటు నీడని చెట్టు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది శ్రీహరి,జలీల్,
మండల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ , విద్యాధికారి ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

■ హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్, టి.మల్లికార్జున్





**హుస్నాబాద్, జులై 11 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న 100 రోజుల పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘ కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో 20 వ వార్డులో స్ప్రే, బ్లీచింగ్ చల్లడం లాంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. కమిషనర్ ఇంటింటికి తిరుగుతూ ఇంటి యజమానులకు సీజనల్ వ్యాధులపై అవగాహన చేస్తూ ఇంటి పరిసర ప్రాంతంలో టైర్లలో, గోళం లో,పాత రంజాన్ లో, పాత కుండలలో,పాత డబ్బాలలో, కొబ్బరి బోండాలలో నిల్వ ఉన్న నీటిని పారబోయడం జరిగింది. ఇంటిలోకి వచ్చే నీటిని క్లోరినేషన్ టెస్ట్ చేయడం జరిగింది. అనంతరం రోడ్డుకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, ఇంటిలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, వర్షాకాలం దృష్ట్యా నీరు నిల్వ ఉండడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, ఇంచార్జి ఆర్ఐ ప్రసాద్, పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు భవాని, సాంబరాజు,జవాన్ సారయ్య, మెప్మా రిసోర్స్ పర్సన్ వెంకట లక్ష్మి, , అంగన్వాడి టీచర్,వాటర్ సప్లై ఇంచార్జి బూరుగు రవి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**ఇల్లంతకుంట జూలై 11 తెలంగాణ పత్రిక :**భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ భారతీయ జనతా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రారంభమై రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారని అన్నారు. అదేవిధంగా ప్రత్యక్ష రాజకీయాలలో కార్పొరేటర్ స్థాయి నుండి దేశ హోం శాఖ సహాయ మంత్రిగా ఎదిగారని పేర్కొన్నారు. బండి సంజయ్ జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మోడీ బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని . ఈ మోడీ బహుమతి కార్యక్రమంలో మొదటగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ



కార్యక్రమాన్ని చేపట్టారని. ఆ తదుపరి ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు గల విద్యార్థులకు మోడీ బహుమతిగా కిట్ బ్యాగ్ అందజేసే కార్యక్రమాన్ని చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్ రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మామిడి హరీష్ , కొలనూరు ముత్తవ్వ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్ , తాజా మాజీ సర్పంచులు కాచం శ్రీనివాస్ రెడ్డి చింతలపల్లి తిరుపతిరెడ్డి , మండల నాయకులు పున్ని సంపత్ , గుంటి మహేష్ , ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి , కర్ల లక్ష్మణ్ అమ్ముల అశోక్ , యాద సంపత్ బూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్, తుమ్మనపల్లి కమలాకర్ రావు, మారవేణి రాజు శ్రీశైలం, కూన వేణి బాల రాజు, దండు సురేష్ , సుధగోని శ్రీకాంత్, ఓరెమ్ భార్గవ్ , బుట్టి మోహన్, దుర్ముట్ల ప్రశాంత్, గొర్రె అఖిల్, దూది సుధీర్ , మంత్రి అరుణ్, అంతగిరి అనిల్ బూత్ కార్యదర్శులు జంగిటి బాబు, గజ్జల రమేష్ క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్ , గైని శ్రీనివాస్ చిట్యాల శ్రీనివాస్ కార్యకర్తలు కొడుముంజ జ్యోతి, గీత , స్వప్న , బోయిని నాగరాజు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

■ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మరింత వేగంగా చేపట్టాలి

■ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో

**డోర్నకల్ జూలై 11(తెలంగాణ పత్రిక) :**మరిపెడ మండలంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,జిల్లాలో విస్తృతంగా పర్యటించారు, మరిపెడ మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణంలోని 9వార్డు లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, హెల్త్ సబ్ సెంటర్స్ లలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల మార్పుల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరం ఉన్నచోట వైద్య పరీక్షల క్యాంపు నిర్వహించాలని, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని సూచించారు, గ్రామపంచాయతీలు మున్సిపల్ పరిధిలో అన్ని గ్రామాలలో పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహిస్తూ షెడ్యూలు ప్రకారం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, అన్ని వసతి గృహాలలో చదువుతున్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని,



ముందస్తుగా తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని కోరారు, మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ ల వివరాలను పరిశీలించారు, మందుల స్టాక్ వివరాలను తనిఖీ చేశారు, సాధారణ ప్రసవలను ప్రోత్సహించాలని, మాత శిశు సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతుందని ప్రభుత్వ సూచించిన దశలవారీగా నిర్మాణం పూర్తి అయిన ఇండ్ల వివరాలు ఆన్లైన్లో



నమోదు చేసి బిల్లులు త్వరగా పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, మరిపెడ పట్టణంలోని తొమ్మిదవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇంటిని పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు, మరింత వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, హౌసింగ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

■ సీఎం రేవంత్ రెడ్డిపై

■ మంత్రులపై... అనుచిత వాక్యాలు చేస్తే ఊర్కోం.

■ హరీష్ రావు, కేటీర్ నోరు అదుపులో పెట్టుకోవాలి

■ ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకులూ చిల్లర వ్యవహారం

■ డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 11 (తెలంగాణ పత్రిక):**ఎవరి హయాంలో రైతుల సంక్షేమానికి కృషి చేశామో వివరించేందుకు దమ్ముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి అని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ డిమాండ్ చేసారు. శు క్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ , బిఆర్ఎస్ నాయకులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని , ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు చేరేవిదంగా సీఎం రేవంత్ రెడ్డి , ఇతర మంత్రులు పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరువయ్యేలా



చేస్తుంటే... చూస్తూ ఓర్వలేక కేటీఆర్ , హరీష్ రావులు చిల్లరగా వ్యవహరిస్తూ, సీఎం రేవంత్ రెడ్డి , ఇతర మంత్రులపై అనుచిత వాక్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నంలో అనుచిత వాక్యాలు చేస్తే చూస్తూ ఊరుకోమని బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు .
తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కెసిఆర్ , హరీష్ రావు , కేటీఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీరు , నిధులు , నియామకాలు జరుగుతాయని అనుకుంటే ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. నియామకాలు కేవలం కెసిఆర్ కుటుంబానికి దక్కాయని మండిపడ్డారు . హరీష్ రావు, కేటీఆర్ లు మరోసారి ఆంధ్ర తెలంగాణ నినాదంతో విభజిస్తూ , ప్రాంతీయ వాదంతో రెచ్చగొట్టే ప్రయత్నంగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు వీరిని నమ్మే స్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునిగిపోతున్న పడవ అని , కేవలం ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అనుచిత వాక్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులూ ఎన్ని నాటకాలు చేసినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అన్నారు .రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమావ్యక్తం చేసారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురటి రాజయ్య , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కల్లూరి నర్సింలు , నాయకులూ బర్ల స్వామి , అనంతగిరి చెంద్ర శేఖర్ , జక్కుల నాగరాజు , మందపల్లి సంపత్ , దేవరాయ శేఖర్ , కొమ్మరాజుల స్వామి , లెంకలపల్లి భాస్కర్ , పార్టీలో చేరిన వారు బీజేపీ నుండి కస్తూరిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు తేలు రాజు , మేడిపల్లి బిఆర్ ఎస్ నాయకులూ పాకల శరత్ రెడ్డి , పిండి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**నర్సంపేట జూలై 11 తెలంగాణ పత్రిక :**భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ గురుపౌర్ణమి వేడుక కార్యక్రమంలో పాల్గొని గురువులకు వేద పండితులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన - భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ....గురు పౌర్ణమి జ్ఞానం గురువు యొక్క పాత్రను గుర్తు చేస్తుంది. గురువు లేకుండా జ్ఞాన సముపార్జన సాధ్యం కాదని హిందూ తత్వం చెబుతుంది. "గురుర్ బ్రహ్మ, గురుర్ విష్ణుః, గురుర్ దేవో మహేశ్వరః" అనే శ్లోకం గురువును దైవంతో సమానంగా కొనియాడుతుంది. ఈ రోజు మనలోని అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞాన జ్యోతిని వెలిగించే గురువులకు కృతజ్ఞతలు తెలపడానికి ఒక అవకాశంగా భావిస్తారు.గురు పౌర్ణమి కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది జ్ఞాన సంప్రదాయాన్ని, గురు-శిష్య బంధాన్ని గౌరవించే మహోత్సవం. ఈ రోజున మనం మన గురువులను స్మరించుకుని, వారి ఉపదేశాలను జీవితంలో ఆచరించడానికి సంకల్పం చేయాలి. గురు పౌర్ణమి మనలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని రగిలించి, జ్ఞాన మార్గంలో నడిపిస్తుంది. అని అన్నారు. ఈ కార్యక్రమం లో..... పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి,సీనియర్ నాయకులు శీలం







సత్యనారాయణ, పొనుగోటి రవీంద్ర చారి,జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రామచందర్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్,సూత్రపు సరిత, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు అశోక్, కోశాధికారి తౌటమ్ నిశాంత్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్,అబ్బారబోయిన రాజు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి

■ దుబ్బాక పుర కమిషనర్ రమేష్ కుమార్

**దుబ్బాక, జూలై11(తెలంగాణ పత్రిక):**వర్షాకాలంలో పురపాలికలోని వార్డుల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతకు వార్డు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని శుక్రవారం దుబ్బాక పుర కమిషనర్ రమేష్ కుమార్ ఆదేశించారు. దుబ్బాక పుర కార్యాలయంలో వార్డు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలికలో శిథిలావస్థకు చేరిన ఇండ్లను గుర్తించి, వెంటనే ఇంటి యజమానులకు నోటీసులు




అందించాలని సూచించారు. వార్డులలో పిచ్చి మొక్కలను,గడ్డిని ఎప్పటికప్పుడు తొలగించాలని, గడ్డి మందును స్ప్రే చేయించడం, దోమల నివారణకు ఫాగింగ్ చర్యలను చేపట్టాలని కోరారు. అనంతరం పురపాలక కార్యాలయం ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో భాగంగా కళాజాత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతు మహిళలు వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో టిపిఓ గిరిధర్, పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, వార్డు అధికారులు, మెప్మా సీఈవో సరిత, ఆర్పీలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో మురిగిపోతున్న కోట్ల నిధులు

- నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు
- బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హయాంలో నర్సంపేట పట్టణ అభివృద్ధి కోసమై మంజూరైన 40 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి ఓ నిధులు..
- వాటిని సద్వినియోగం చేసుకోలేక మురిగిపోతున్న కోట్ల నిధులు..
- మట్టిరోడ్లతో,సరైన డ్రైనేజ్ వ్యవస్థ లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు..
- నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వల్లబ్ నగర్ పోచమ్మ గుడి వెనుక రెండవ వీధిలో..



నర్సంపేట జులై 11 తెలంగాణ పత్రిక :గత కొన్ని సంవత్సరాల నుండి సీసీ రోడ్డు పైకి సైడ్ డ్రైనేజ్ నిరు వచ్చి.. సిసి రోడ్డు పైనే నీరు నిలవడంతో ఇరువైపులా నివసించే ప్రజలు దుర్వాసనతో,దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని మున్సిపల్ అధికారులకు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని ఎన్నిసార్లు తెలియజేసిన వారి స్పందించడం లేదు అని...ఎలాగైనా తమ సమస్యను తమరే పరిష్కరించాలని కాలనీ వాసులు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి కాలనీ వాసులు తెలియజేశారు..మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లే సిసి రోడ్ మీదకి డ్రైనేజీ నీరు వచ్చి నిలుస్తున్నాయని అన్నారు..సైడ్ డ్రైనేజ్ పోసేటప్పుడు మున్సిపల్ అధికారులు పర్యవేక్షించి సిసి రోడ్ ఎత్తుపల్లాలు చూసుకొని సరైన రీతిలో డ్రైనేజ్ నిర్మిస్తే ఈరోజు మేము ఇంతలా ఇబ్బంది పడే వాళ్ళు కాదు అని..గత కొన్ని సంవత్సరాలుగా ఆ మురికి నీరులోనే మా ప్రయాణం సాగుతుంది అని కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి ఉందని అన్నారు..ఏ మునిసిపల్ అధికారికి తెలియజేసిన వస్తాం చేస్తాం అని చెప్పడమే జరుగుతుంది కానీ నేటి మా సమస్యకు పరిష్కారం లేదు అని అన్నారు..కావున అధికారులకు తెలియజేసి ఎలాగైనా డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయించాలని మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కి విజ్ఞప్తి చేశారు..ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ..మున్సిపల్ అధికారులు తెలియజేసి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారాన్ని చూపుతానని అని అన్నారు..రోడ్డుకు కిరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపాల్ సిబ్బంది చేత తొలగించడం జరిగింది అని అన్నారు..వర్షాకాలం కారణంగా ప్రతి గల్లీలోని సైడ్ డ్రైనేజీలో బ్లీచింగ్ పౌడర్ చల్లి.. దోమల మందు కొట్టించాలని..ప్రజలకు ఆరోగ్య పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపాల్ అధికారులను కోరారు..మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలోని రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులకు



OFFICE OF THE MUNCIPAL COUNCIL :: NARSAMPETDISTRICT:: WARANGAL

| S.No | W.S.No | Ward No | TUFIDC Name of the Work | Amount (In Lakhs) |
|---|---|---|---|---|
| 1 | 1 | | Laying of CC Road form Boda Dasru House to Kasula Vijaya House in Narsampet Municipality | 15.00 |
| 2 | 2 | | Construction of CC Drain form Boda Dasru House to Kasula Vijaya in Narsampet Municipality | 10.00 |
| 3 | 3 | | Laying of CC Road from Muluka Bhaskar House to Musheke Karunkar in Narsampet Municipality | 5.00 |
| 4 | 4 | | Laying of CC Road Bushanaboina Lxmaiah House to Kalvacherla Madhavachary in Narsampet Municipality | 10.00 |
| 5 | 5 | | Construction of CC Drain Bhusahaboina Lxmaiah House to Kalvacherla Madhavachary in Narsampet Municipality | 5.00 |
| 6 | 6 | | Construction of CC Drain Tenkurla Sudhakar house to Gorre Ramesh Hose + (1 Culvert) in Narsampet Municipality | 5.00 |
| 7 | 7 | | Laying of CC Road Adepu Lakshmi Houe to Banothu Shukya House in Narsampet Municipality | 2.50 |
| 8 | 8 | | Laying of CC Road MD Pasha house to Yadandla Eshwariah House in Narsampet Municipality | 15.00 |
| 9 | 9 | | Construction of CC Drain from MD Pasha house to Yadandla Eshwariah House in Narsampet Municipality | 5.00 |
| 10 | 10 | | Laying of CC Road form Boda Dasru House to Bayaboina Somaiah House in Narsampet Municipality | 5.00 |
| 11 | 11 | | Laying of CC Road form Yadhandla Ewaraiah House to Gaddam Sammakka House Boda Dasru House in Narsampet Municipality | 7.50 |
| 12 | 12 | 1 | Laying of CC Road form Kaluvacherla Lingachary to Kusumba Vinoda House in Narsampet Municipality | 10.00 |
| 13 | 13 | | Laying of CC Road form Kusumana Vinoda House to Kondaparthi Deveder in Narsampet Municipality | 5.00 |
| 14 | 14 | | Construction of CC Drain from Erukala Ramesh House to Merugu Paidi House in Narsampet Municipality 2Sides | 5.00 |
| 15 | 15 | | Construction of CC Drain from Sirikonda Suman House to Kesari Bhaskar Redy House + (1 Culvert) in Narsampet Municipality | 2.50 |
| 16 | 16 | | Construction of CC Drain from Vadluri Kavitha Rani house to Mahila Podupu Sangham in Narsampet Municipality | 2.50 |
| 17 | 17 | | Laying of CC Road from Konga Pullamma House to Danchanadula Suresh House in Narsampet Municipality | 5.00 |
| 18 | 18 | | Construction of CC Drain from Konga Pullamma House to Danchanadula Suresh House in Narsampet Municipality | 2.50 |
| 19 | 19 | | Laying of CC Road from MD Yakub Pasha house to Devoju Rajender House in Narsampet Municipality | 5.00 |
| 20 | 20 | | Laying of CC Road from Gali Mallaiah House to Chinthla Ramesh House in Narsampet Municipality | 5.00 |
| 21 | 21 | | Construction of CC Drain from Gunti Sanjeeva House to Dish Revanthi House in Narsampet Municipality | 2.50 |
| 22 | 22 | | Laying of CC Road from Srirangam Revathi House to Devender House in Narsampet Municipality | 5.00 |
| 23 | 23 | | Laying of CC Road from Kukkala Srinivas House to Chegonda Pandu House in Narsampet Municipality | 15.00 |
| 24 | 24 | | Laying of CC Road from Yadandla Eshwaiah House to Kusumba Vinodha Narsampet Municipality | 10.00 |

గురవుతున్నారని..పట్టణ అభివృద్ధి కోసం 40 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగినది అని అన్నారు..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన 420 హామీల మాయలో పడి..మార్పులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించినారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 1 సంవత్సరం 20 నెలలు కావస్తుంది..పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతో వారికి సంబంధించిన కొని వార్డులో మాత్రమే పనులు చేసుకున్నారు..1వ వార్డు నుండి 9వ వార్డు వరకు మంజూరైన పనులను నేటికీ ఎందుకు ప్రారంభించట్లేదని అన్నారు..మార్పులో భాగంగా 1వ వార్డు నుండి 9వ వార్డు వరకు ఆ వార్డులో నివసిస్తున్న ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేయలేదా అని అన్నారు.కావున ఇప్పటికైనా ఆలోచన చేసి..ప్రజలను ఇబ్బందులను గుర్తించి అట్టి పనులు వెంటనే చేపట్టాలని కోరారు..

## వెల్దుర్తి జెడ్పీ హైస్కూల్ విద్యార్థినికి జిల్లా స్థాయి కామిక్ డ్రాయింగ్ పోటీల్లో ప్రథమ బహుమతి

వెల్దుర్తిమండల (ప్రతినిధి,జులై,11 (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా:జిల్లా స్థాయి కామిక్ అండ్ డ్రాయింగ్ పోటీలో వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఏ. శ్రీకీర్తన ప్రతిభ కనబర్చింది. ఈ పోటీల్లో శ్రీకీర్తన ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయిలో గౌరవనీయమైన బహుమతిని అందుకుంది.ఈ సందర్భంగా ఆమెను జిల్లా మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, కమ్యూనిటీ మొబిలైజర్ నవీన్ మరియు సీఐ మధుసూదన్ లు సన్మానించి బహుమతి నగదు ప్రోత్సాహంతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు.జిల్లా స్థాయిలో ఈ ఘనత సాధించినందుకు మండల విద్యాధికారి ఎ.యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ఉపాధ్యాయ బృందం ఆమెను అభినందించారు. పోటీలో ఆమెను ప్రోత్సహించిన పాఠశాల ఇంచార్జి అమూల్య మేడం గారికి



పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.కామిక్ ఆర్ట్ అనేది ఒక ప్రత్యేక కళారూపం. ఇది కథను చెప్తూ, హాస్యం లేదా సున్నితమైన సందేశాన్ని శైలీకృత డ్రాయింగ్‌ల ద్వారా వ్యక్తపరచే



కళ. ఇలాంటి కళలపట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంచేందుకు నిర్వహించిన ఈ పోటీలో శ్రీకీర్తన మొదటి బహుమతిని సాధించడం గర్వకారణమని అధికారులు పేర్కొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానంపై హర్షం వ్యక్తం

- బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం
- కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా ఉంటారు
- 42 శాతం రిజర్వేషన్ తీర్మానం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి, మంత్రి ఎమ్మెల్యే ఫ్లెక్సీ కి పాలాభిషేకం

కోదాడ : జూలై 11 :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పలువురు బీసీ సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెరిక కల్యాణ మండపంలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం మంత్రివర్గం తీర్మానం చేసి ఆర్డినెన్స్ తీసుకు రావడానికి నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘం డివిజన్



అధ్యక్షులు కాసాని శివ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ సభలో, జోడో యాత్రలో తమ నాయకుడు రాహుల్ గాంధీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని చేసిన డిమాండ్ ప్రకారం తొలిసారిగా తెలంగాణలో అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బీసీల సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. బలహీన వర్గాలు బలోపేతం అయ్యేందుకు ఈ బిల్లు ఎంతో దోహదపడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు అండగా నిలవాలన్నారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు భాషాబోయిన భాస్కర్, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఈదుల కృష్ణయ్య, బీసీ సంఘం నాయకులు కందుల కోటేశ్వరరావు రామినేని శ్రీనివాసరావు చింతలపాటి శ్రీనివాసరావు, పుల్లారి అచ్చయ్య,బడేటి వెంకటేశ్వర్లు, మూసి శ్రీనివాస్, నక్క చంద్రం, బుడిగం నరేష్,చిలక రమేష్, పిట్టల లక్ష్మయ్య, మూసి మట్టయ్య, వీరబాబు, రామయ్య, సైదిబాబు, మైలారి శెట్టి సైదయ్య, అమర గాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత లేకుండా చూసుకోండి

- జూమ్ మీటింగ్ ద్వారా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 11 (తెలంగాణ పత్రిక):ఇందిరమ్మ ఇండ్లకు ఎలాంటి ఇసుక కొరత లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ కే.హైమావతి అదికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గూర్చి అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జిల్లా అధికారులు, ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ లతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ మీటింగ్ లో సమీక్ష నిర్వహించారు. ఈ జూమ్ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్, ఎంపీడీవో కలిసి మండలంలో ఎక్కడ ఇసుక నిల్వలు వెరిఫై చేసుకుని ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక పంపిణీకి టోకెన్స్ జారీ చెయ్యాలని తెలిపారు.
మోయతుమ్మెద వాగు, కూడవెల్లి వాగు మరియు వాటి ఉప



కాలువలలో ఇసుక నిల్వలు ఉన్న మండలాల్లో ఎలాంటి సమస్య లేదని మిగతా దగ్గర మండలాల్లో సైతం వాగులలో ఇసుక తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో లకు తెలిపారు. ఎంపీడీవోలు తహశీల్దార్ లకు ఇసుక కావాలని రిక్వెస్ట్ పెట్టుకోవాలి. ఇసుక స్లిప్ కు తప్పనిసరిగా ట్రాక్టర్ వద్ద ఉండాలని ఎక్కడైనా అక్రమంగా తరలిస్తే సీజ్ చెయ్యాలని ఆదేశించారు.లబ్ధిదారులకు మార్గదర్శకాల ప్రకారం ఇసుక స్లిప్పులు అందజేయాలని తహసిల్దార్ నీ ఆదేశించారు. మీ అధీనంలో ఇసుక నిలువలు ఉన్న యెడల నిరుపేద ఇందిరమ్మ



ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో బేస్మెంట్ స్థాయిలో పూర్తి అయ్యాక ఫోటో క్యాప్చర్ చేసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని లబ్ధిదారులు గ్రామీణ బ్యాంకులలో కాకుండా వాణిజ్య బ్యాంకులలో అకౌంట్ ఉంటే పేమెంట్ లో సాంకేతిక సమస్యలు లేకుండా డబ్బులు అకౌంట్ లోకి వస్తాయని సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్లు కు ఎలాంటి ఇసుక కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.

## పేదోడి జీవితంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ :రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 11 : ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదోడి సొంతిల్లు కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందజేసి వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నింటినీ అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు.శుక్రవారం నిజామాబాద్ రూరల్ నియోజ కవర్గంలోని మల్కాపూర్ (ఏ) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను రూరల్ ఎమ్మె ల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మల్కాపూర్(ఏ) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మె ల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పారదర్శకంగా నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న



అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.
గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయి.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించిందన్నారు. 10సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప అభివృద్ధి ఏమి చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు.ఉచిత కరెంట్ బిల్లు,ఉచిత బస్సు,ఇందిరమ్మ ఇల్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు.ఈ సమా వేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి,మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బాగారెడ్డి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు సీఎంకు పాలాభిషేకం



కామారెడ్డి ,జూలై 11,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను స్థానిక సంస్థల ఎన్నికల్లో కేటాయించినందుకు కృతజ్ఞతగా శుక్రవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద సీఎం చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు చారిత్రాత్మక నిర్ణయాలు ప్రభుత్వం తీసుకుంది . ఈ మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి మాజీ జెడ్పిటిసి తీగల
తిరుమల గౌడ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు అబ్రబోయిన స్వామి మాజీ సర్పంచులు ఐరన్ నరసయ్య నల్ల అంజలి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి సీతారాం మధు తదితర మండల కాంగ్రెస్ నాయకులు టౌన్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు .కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ యువజన వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మంత్రి పొన్నం ను కలిసిన తాజా మాజీ ఎంపీపీ

పరకాల నియోజకవర్గం జులై 11 తెలంగాణ పత్రిక :బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ తీర్మానం చేయటానికి కృషి చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను గాంధీ భవన్ లో శుక్రవారం రోజు తాజా మాజీ గీసుకొండ ఎంపీపీ మాజీ టి పీసీసీ ప్రధాన కార్యదర్శి బిమగాని సౌజన్య .ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సౌజన్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డి,టి పీసీసీ అధ్యక్షుడు
మహేష్ కుమార్ గౌడ్ లకు బీసీ ప్రజలు రుణపడి వుంటారని గుర్తు చేశారు.42 శాతం రిజర్వేషన్ తో అన్ని రంగాల్లో బీసీ లకు సమ న్యాయం జరుగుతుందన్నారు.



## మహబూబాబాద్ డిపో నందు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం



మహబూబాబాద్ జులై 11(తెలంగాణ పత్రిక) :మహబూబాబాద్ డిపో నందు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాంనిర్వహించబడును అని డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసినారు .డయల్ యువర్ డిఎం కార్యక్రమము మధ్యాహ్నం 12 గంటల నుండి 13 గంటల వరకు సెల్ నెంబర్ 8500324880 కాల్ చేసి మీ యొక్క సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమంలోమహబూబాబాద్ పరిసర ప్రజలు ప్రయాణికులు పాల్గొని తమ తమ యొక్క సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా డిపో మేనేజర్ కోరడం జరిగినది .

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం

కామారెడ్డి ,జిల్లా 11,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు వీటిలో భాగంగా ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు...అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ , ఎం.హెచ్.ఎం.ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాధిక , వైద్యాధికారి డా.సాయి ఈశ్వరి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు... డా.చంద్రశేఖర్ ,డి.ఎం.హెచ్.ఓ. మాట్లాడుతూ గర్భ ధారణ సమయ నిర్ణయం , సురక్షిత ప్రసవం గురించి చేపట్టవలసిన చర్యలు వివరించారు... కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు , తాత్కాలిక పద్ధతుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.. కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.అనురాధ ,వైద్యాధికారి డా.సాయి ఈశ్వరి తో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నయీమ్ ఖాన్ , సురేష్, నాగభూషణం , మోనిక ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..



## ఆయిల్ ఫామ్ తో మంచి దిగుబడి





కొల్చారం/తెలంగాణ పత్రిక/ :వరి సాగు చేసే రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని, ఇందుకుగాను ప్రభుత్వం మొక్కలకు, డ్రిప్పుకు 90% రాయితీలు ఇస్తుందని జిల్లా పరిషత్ సి ఓ వో సి హెచ్ ఎల్లయ్య అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి చేతుల మీదుగా ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం రైతు జగదీష్ రాజలింగం భూమిలో శుక్రవారం ప్రారంభించారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ ఈ ఫామ్ సాగుకు మెదక్ మెదక్ జిల్లాలోని నేలలు అనుకూలంగా ఉన్నాయని, ఇప్పటివరకు 1200 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగులో ఉందని ఆసక్తి గల రైతులు ఆయిల్ పామ్ వేసుకోవడానికి ముందుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కౌడిపల్లి వ్యవసాయ ఉప సంచాలకులు వెంకట రాజశేఖర్, కుల్చారం వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఉద్యాన అధికారి సంతోష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు, లివ్ పామ్ రిసోర్సెస్ కంపెనీ మేనేజర్ కృష్ణ రావు ఫినోలెక్స్ కంపెనీ ఏరియా మేనేజర్ మరియు ప్రతినిధులు, మైక్రో ఇరిగేషన్ ప్రతినిధులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీని సందర్శించిన యర్రవరం సొసైటీ అధ్యక్షులు పాలకవర్గం



కోదాడ : జూలై 11 :ఎడ్యుకేషన్ టూర్ , ముల్కనూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యర్రవరం అధ్యక్షులు మరియు పాలకవర్గం సభ్యులు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముల్కనూర్ సొసైటీని సందర్శించడం జరిగింది. రైతులకు మెరుగైన సేవలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని నెంబర్ వన్ గా ముల్కనూరు సొసైటీ పేరొందినటువంటి ముల్కనూర్ సొసైటీలో రైతులకు కావలసిన వరి విత్తనాలను సంఘం పరిధిలోని రైతుల నుండి సేకరించి మేలైన వరి వంగడాలను ముల్కనూరు సొసైటీ వారి యొక్క సొంత వ్యవసాయ శాస్త్రవేత్తలను నియమించి వారి ద్వారా స్వతహాగా సూచనలను సలహాలను ఇస్తూ రైతుల నుండి వారి విత్తనాలను సేకరించడం జరుగుతుంది. వారు పండించిన ధాన్యాన్ని కూడా వారి సొసైటీలోనే కొనుగోలు చేస్తుంది. ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారు అదేవిధంగా యర్రవరం సొసైటీని అభివృద్ధి చేయాలనే కృత నిశ్చయాలతో అధ్యక్షులు వారు సంఘం పాలకవర్గం సభ్యులతో సందర్శించారు.

## బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ హర్షణీయం: బుగ్గ నవీన్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జూలై 11 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు పెద్ద పీఠ వేయాలనే ఉదేశ్యం తో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా దేశంలో ఎక్కడ లేని విధంగా కులగణన చేసి బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి రాష్ట్రపతి కి పంపిన ఇంకా స్పందన లేకపోవడంతో నిన్న జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం అని, దీని ద్వారా బీసీ ల పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతుందని అన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్
అమలు కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ నిర్ణయానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రులకు,ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారికి మరియు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆలేరు నియోజకవర్గ బీసీ ల పక్షాన ధన్యవాదాలు తెలిపారు

## ఘనంగా ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ



పోతంగల్ తెలంగాణ పత్రిక జులై 11 :పోతంగల్ మండలంలోని కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో ఆషాడ మాస బోనాల పండుగను పాఠశాల విద్యార్థినిలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో బోనాల పండుగను నిర్వహించడంతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను గ్రామస్థులకు తెలియజేస్తూ విద్యార్థినిలు నూతన వస్త్రాలను ధరించి గ్రామ ఆడపడుచులకు, గ్రామస్తులకు ఉత్తేజపరిచారు. ఈ కార్యాక్రమంలో పోతంగల్ మండల విద్యాధికారి లోల శంకర్ ఉపాధ్యాయునిరాలు మయూరి మౌనిక ఉపాధ్యాయులు శ్యామ్ గగన్ హనుమాన్లు శరత్ బాబు హనుమాన్లు మహేష్ చంద్రశేఖర్ ఆజాద్ సాయిలు ఉపధ్యాయ బృందం,విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం నాణ్యతలోపిస్తే... ఊరుకునే ప్రసక్తే లేదు

- క్వాలిటీ, క్వాంటిటీ గల కోడిగుడ్లనే ఉపయోగించాలి
- అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 11 (తెలంగాణ పత్రిక): ప్రతి విద్యార్థికి నాణ్యమైన పోషకాహారం అందించడంలో ఏ మాత్రం తేడా వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, అంగన్వాడీలలో విద్యార్థులుకు అందించే గుడ్డు నాణ్యత పైన జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు అంగన్వాడి సెంటర్లలో పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అత్యంత ముఖ్య ఆహార పదార్థం గుడ్డు అని ప్రతి విద్యార్థికి నాణ్యమైన పోషకాహారం అందించడం కోసమే ప్రభుత్వం పౌష్టికారంతోపాటు గుడ్డును విద్యార్థులకు అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలు అనుగుణంగా నాణ్యమైన క్వాలిటీ మరియు క్వాంటిటీ గల కోడిగుడ్లనే ఉపయోగించాలని, ప్రభుత్వ ఆదేశాలమేరకు తరచుగా ఉన్నతాధికారులు హాస్టల్లోనూ, గురుకులాలను మరియు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంను పరిశీలించడం జరుగుతుందని... గుడ్డు నాణ్యతలో కానీ బరువులో గాని తేడా ఉంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాసరెడ్డి, డిబిసిడిఓ నాగరాజమ్మ, డీఎస్సీడిఓ కవిత, వివిధ గురుకురాల డిసిఒలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు





ముస్తాబాద్ ప్రతినిధి జూలై 11(తెలంగాణ పత్రిక) :ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతి ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యుడు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళగడ్డ హనుమాన్ దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి,పీపుల్స్ హాస్పిటల్ లో అరటి పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది

- కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




వరంగల్ జిల్లా జులై 11 తెలంగాణ పత్రిక :ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టరేట్ లో శుక్రవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూపెరుగుతున్న జనాభా అనర్థాలకు కారణం అవుతుందన్నారు. ఈమేరకు జనాభా నియంత్రణ అవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. జనాభా నియంత్రణ అదుపులో ఉండాలని, లేనిచో భావితరాలకు మౌలిక వసతులు, ఆరోగ్య రంగంపై ఒత్తిడి, విద్యా వనరులపై ప్రభావము ,ఉద్యోగ అవకాశాల కొరత ,లింగ అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు వస్తాయని ,వనరులు సరిపోక సమస్యలు ఉద్భవిస్తాయని అన్నారు. జనాభాను నియంత్రణలో ఉంచడానికి బాలికల విద్యను ప్రోత్సహించాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని ,గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించాలని, ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించాలని, సామాజిక అభిప్రాయాలను మార్చడానికి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతోపాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలలో జనాభా పెరుగుదల వలన వచ్చు సమస్యల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జనాభా నియంత్రణలో కృషిచేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని సన్మానించడం, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు వెయ్యి రూపాయల ప్రోత్సాహక బహుమతి కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం జనాభా పెరుగుదలను అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కల్పనకు రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ఈ సంవత్సరం థీమ్ “శరీరము మరియు మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరి అయిన సమయం” పురస్కరించుకొని ఎంజీఎం వరంగల్ నర్సింగ్ స్కూల్ వద్ద నుండి ఎంజీఎం సర్కిల్ వరకు నర్సింగ్ విద్యార్థులు ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ర్యాలీ నిర్వహించడం జరిగింది.డాక్టర్ బి సాంబశివరావు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం జరుపు కోవడం 1989 జులై 11న మొదలైనదని తెలిపినారు. ప్రపంచంలో ఇండియాలోనే జనాభా మొదటి స్థానంలో చేరుకున్నది, దానిని నియంత్రించడానికి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలలో తాత్కాలికమైన , శాశ్వతమైన కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పిస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య ,
ఆర్ఎంఓ డాక్టర్ శశి కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య , డాక్టర్ విజయకుమార్,
డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు ఆరోగ్యశాఖ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు

- పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
- అధైర్య పడద్దు అండగా ఉంటాం
- గత ప్రభుత్వం పేదవారిని మోసం చేసింది
- సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి





ముస్తాబాద్ ప్రతినిధి జూలై 11 (తెలంగాణ పత్రిక) :ముస్తాబాద్ మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్ లో ముస్తాబాద్ మండల కేంద్రం గూడెం మరియు కొండాపూర్ గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టా పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రతి పేదవాడికి ఇస్తామని చెప్పి పేద ప్రజలను మోసం చేసిందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని వాటిని పూర్తి చేసి అర్హులైన పేదవాళ్లకు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రంలో ఆనాడు గత ప్రభుత్వం నిజమైన అర్హులకు కాకుండా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అనర్హులకు ఇచ్చారు అందులో ఆరు ఖాళీగా ఉండటంతో అధికారులు గుర్తించి నిజమైన అర్హులను వారి ఎంపిక చేసి ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ప్రజా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకుంటుంది అనే అక్కస్సుతో ఇక్కడ ప్రాతినిత్యం వహిస్తున్న ఎమ్మెల్యే కేటీఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి పైన ఇష్టానుసారంగా మాట్లాడడం చూస్తుంటే అధికారం కోల్పోయాక ఎంపీ ఎలక్షన్లో డిపాజిట్లు కోల్పోయాక ఆయన మతి పూర్తిగా పోయినట్టు కనిపిస్తుందని, మీరు ఎన్ని పిచ్చి వేషాలు వేసిన ప్రజలు మీ మాట వినే పరిస్థితిలో లేరన్నారు.ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మరియు ఉచిత విద్యుత్తు మరియు మహిళా మణులను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వారి చే పెట్రోల్ బంకులు మరియు ఎలక్ట్రికల్ బస్సులను కొనుగోలు చేపిస్తూ వారి కాళ్లపై నిలబడేలా ఆర్థిక చేతన అందించే ప్రభుత్వం దేశంలో ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీ అన్నారు. దేశానికి వెన్నుముకైన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు భరోసా కింద పెట్టుబడి సహాయాన్ని అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు.రాబోయే మూడు సంవత్సరాలలో కూడా అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు ఇప్పించే బాధ్యత మా పైన ఉందన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇసుక మరియు మట్టి మైనింగ్ గురించి కలెక్టర్ కి చెప్పగా వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే దిశగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అనంతరం గూడెం గ్రామ పరిధిలోని నూతనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ముస్తాబాద్, గూడెం కొండాపూర్ నాయకులు, మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన పసుపు జెండా



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 11 (తెలంగాణ పత్రిక) : అన్నపురెడ్డిపల్లి : తెలుగుదేశం పార్టీ జెండా పండుగ కార్యక్రమం అన్నపురెడ్డిపల్లి మండల అధ్యక్షుడు పానుగంటి రామారావు ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సమయత్వం చేస్తూ పెంట్లం గ్రామం ప్రధాన సెంటర్లో అశ్వరావుపేట నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర టిడిపి కార్యకర్తల సమక్షంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ సందర్భంగా కట్రం స్వామి దొర మాట్లాడుతూ.. పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు శ్రీకారం చుట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ కె దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనదారుణంగా ఉందన్నారు. తెలంగాణకు సంబంధము లేని బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సీఎం చంద్రబాబుపై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ విమర్శలు తగదని, ఇరు పార్టీలు స్పష్టత లేని విధంగా మాట్లాడటం మంచిదికాదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గం లో ప్రతి గ్రామం నుంచి వార్డు,సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి పదవులకు పోటీకి పార్టీ గెలుపు కై ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, అశ్వారావుపేట నియోజకవర్గంలో టిడిపి పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావాలని, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి ఐదు మండలాల మండల అధ్యక్షులు అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి,
చంద్రుగొండ, నార్లపాటి శ్రీను, వలీ పాషా, తెల్ల చెన్నయ్య, పానుగంటి రామారావు, వారధి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ్ కృష్ణ, నర్సింగ్ సుధాకర్, మద్ది వెంకటేశ్వర్లు, నాగుల రమేష్, నాగళ్ల నాగేష్, వల్లపు ఆదిబాబు, బత్తుల శ్రీను, గౌరవ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ తినబోయిన వెంకన్న, నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి , లాల మధు, నాగుల మీరా, చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ జవ్వజి భద్రం, కొండేటి వెంకన్న, షేక్ సుభాని, గంధం పుల్లయ్య, పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటే అరికట్టడం చాలా సులువు

- గోల్డెన్ అవర్, సైబర్ బారిన పడిన గంటలోపు సంప్రదిస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం ఎక్కువ.
- ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, క్రెడిట్ కార్డ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్ ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు
- భవిష్యత్తు సైబర్ నేరాల తో మాత్రమే ఉంటుందని, ప్రజలు జాగ్రత్తలు ఉండాలి
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 11 (తెలంగాణ పత్రిక):సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నంబర్కు కాల్ చేసి వివరాలు తెలియపరచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజల ప్రముఖంగా ఉంటే అరికట్టడం చాలా సులువు అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ తెలిపారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రానున్న రోజులలో సైబర్ నేరాలకు గురై ప్రజలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలకు ప్రజలు గురైన వెంటనే 1930 నెంబర్ కి సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు. ముఖ్యంగా సైబర్ నేరాలకు బారిన పడిన గంటలోపు ఫిర్యాదు చేసిన ఎడల ఆర్థిక నష్టం జరిగిన వాటిని తిరిగి రప్పించే అవకాశం ఎక్కువగా ఉన్నందున గోల్డెన్ ఆవర్ లో ఫిర్యాదు చేయడం చాలా ముఖ్యమైనదని తెలిపారు. సమాజంలో ప్రజలకు జిల్లా పోలీసు యంత్రాంగం తరఫున మరింత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రస్తుత సమాజంలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, సోషల్ మీడియా ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్, లాటరీ ఫ్రాడ్, క్రెడిట్ కార్డు ఫ్రాడ్ లాంటివి ఎక్కువగా జరుగుతున్నదని ప్రజలకు వాటిపై పూర్తి అవగాహన కల్పించి, ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండడం ఉత్తమ మార్గమని తెలియజేశారు. వాట్సాప్ గ్రూపుల నందు ఎలాంటి ఏపీకే ఫైల్స్ లను డౌన్లోడ్ చేసుకోకుండా ఉండాలని, వాటి ద్వారా మొబైల్ ఫోను సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళుతుందని ఇలాంటి వాటికి గురైనప్పుడు వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు. ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ లలో ప్రజలు అత్యాశతో డబ్బులను వారికి విడతల వారీగా అందజేస్తూ చివరికి మోసపోయామనే విషయాన్ని గ్రహిస్తున్నారని తెలిపారు. అనవసరంగా ఇతరుల వ్యక్తులకు క్రెడిట్ కార్డు ఓటిపి నంబర్లను తెలియజేయడం వల్ల డబ్బు నష్టపోతున్నారనే విషయాన్ని తెలిపారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ నేరాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు.

## తెలిసి తెలియని వయసులో ప్రేమ పెళ్లి అని మోసపోవద్దు

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- పి లక్ష్మారెడ్డి,ఎస్సై హుస్నాబాద్

హుస్నాబాద్ జులై 11 (తెలంగాణ పత్రిక) :హుస్నాబాద్ పట్టణంలోని కేరళ హై స్కూల్ హుస్నాబాద్ విద్యార్థిని, విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్,సైబర్ నేరాల గురించి పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ ఎస్ఐ లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడుతూ అందరు కలిసిమెలిసి ఉండాలని ఒకరికొకరు చదువులో సహాయం చేసుకుంటూ ఒక లక్ష్యం, గోల్ ఏర్పాటు చేసుకుని దాని కనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. ఎవరు కూడా బాల్య వివాహాలు చేసుకొని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బాల్య వివాహాలు, మానవ అక్రమా రవాణా గురించి సమాచారం ఉంటె మాకు తెలియజేయాలని సూచించారు. సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దు అని, తెలియని వ్యక్తులు నుండీ వచ్చే మెసేజ్ లకు రెస్పాండ్ కావద్దని, బ్యాంక్ అధికారులము అంటు ఎవరైన ఫోన్ చేసి అకౌంట్ వివరాలూ అడిగితే చెప్పవద్దు విద్యార్థులను ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని




తెలిపారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేయాలని సూచించారు. మహిళల రక్షణకు ఎల్లప్పుడు షీటీమ్ అండగా ఉంటుందని తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మవద్దని ఈ వయసులో ప్రేమ పెళ్లి అంటూ చెప్పే వారి మాటలు నమ్మవద్దని సూచించారు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి చదువుకోవాలని మనిషి జీవితాన్ని మార్చేది చదువు ఒక్కటేనని చదువు ఉంటే ఎక్కడైనా బతుకుచ్చని తెలిపారు. ఇష్టపడి చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజేందర్, మరియు ఉపాధ్యాయులు, షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలే టార్గెట్ పుస్తెలతాడులను మాయం చేస్తున్న సోదరులు

- నిందితుల వద్ద నుండి 19 లక్షల విలువగల బంగారం, 02 సెల్ ఫోన్లు,04 మోటారు సైకిళ్ళ ను స్వాధీనం
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్





**తెలంగాణ పత్రిక,నల్లగొండ జూలై 11:**చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసిన నల్గొండ పోలీసులు. జిల్లా ఎస్పీ శర చంద్ర పవర్ వెల్లడించిన ప్రకారం:జూలై 4వ తేదీన చండూర్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన మారగోని బుచ్చమ్మ/బాదితురాలు మధ్యాహ్నం అందాజ 02 గంటల సమయంలో తన చెల్క దగ్గరినుండి ఇంటికి నద్చుకుంటూ వస్తుండగా గొల్లగూడెం గ్రామంలో బాదితురాలి దగ్గరికి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి, వెనుక కూర్చున్న వ్యక్తి బైక్ దిగి బాదితురాలితో ఇడికుడకు దారి ఎటు అని అడుగుతూ మాటల్లో పెట్టి బాదితురాలి మెడలో ఉన్న 03 తులాల పుస్తేల తాడును లాక్కొని వెళ్ళినాడు. ఇట్టి విషయం పై చండూర్ పోలీసు స్టేషన్ లో బాధితురాలి పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ సూచనల మేరకు డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో నాలుగు టీమ్ లుగా ఏర్పడి చైన్ స్నాచింగ్ కేసు దర్యాప్తులో భాగంగా జూలై 11వ తేదీన ఉదయం 07.30 గంటల సమయంలో నిందితులను తాస్కానిగూడెం శివారులో వాహనాలు తనికి చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించగా వారిని పట్టుబడి చేసి విచారించగ నేరస్తులు, చెడు వ్యసనాలకు బానిసై మరియు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వలన చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడుతున్నారు. ఆ క్రమంలోనే గొల్లగూడెం,వాడపల్లి ,కల్లేపల్లి,పెన్ పహాడ్,అనాజీపురం, లింగాల, దోసపహాడ్,వేములపల్లి, బీరెల్లిగూడెం ,నకిరేకల్, చందుపట్ల,మర్రూరు గ్రామంలో నేరస్తులు అయిన ఏ-1 రావిరాల పవన్, ఏ-2 రావిరాల రాజు లు ఒక్కోసారి ఒక్కో బైక్ మారుస్తూ మొత్తం 04 మోటార్ సైకిళ్ళ లను ఉపయోగించి ఒంటరిగా వెళ్ళే మహిళలనే టార్గెట్ చేస్తూ వారితో మాటలు కలిపి వారి మెడలో ఉన్న బంగారం పూస్తేల తాడు/గొలుసులు లాక్కొని బైక్ పై పారిపోయేవారు, వారి ఒప్పుకోలు ప్రకారంగా వారి నుండి 19.5 తులాల 08 బంగారు పూస్తేల తాడులు (విలువ 19 లక్షలు), 02 సెల్ ఫోన్లు మరియు దొంగతనం చేయడానికి ఉపయోగించిన 04 మోటార్ సైకిళ్ళ లను పోలీస్ వారు స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరములు : ఏ-1 రావిరాల పవన్(28)గ్రామము నీలాయిగూడెం గ్రామం, త్రిపురారం మండలము,ఏ-2. రావిరాల రాజు(26) నీలాయిగూడెం గ్రామం, త్రిపురారం మండలము,ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు.గతంలో నిందితులపై వాడపల్లి, పెన్ పహాడ్, వేములపల్లి, చండూరు, నకిరేకల్ పోలీస్ స్టేషన్లో గతంలో వివిధ శిక్షణ కింద కేసు నమోదు.నేరస్తుల వద్ద నుండి 08 బంగారు పూస్తేల తాడులు, బరువు 19.5 తులాలు, వాటి మొత్తం విలువ 19 లక్షలు,04 మోటారు సైకిళ్లు,02 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.ఇట్టి కేసును త్వరితగతిన చేదించిన నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, చండూర్ సీఐ కె. అది రెడ్డి,చండూర్ ఎస్ఐ యన్. వెంకన్న, కనగల్ యస్.ఐ విష్ణు మూర్తి, స్టేషన్ సిబ్బంది ఉపేంద్ర చారి, శ్రీకాంత్, కార్తీక్, హరున్, నగేష్, అనిల్, ఖలీల్, రమేష్, నరేందర్ లను నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అభినందించారు.

# జగిత్యాల జిల్లా కొంచెం కూడా బాధ్యత లేని ఆర్టీసి

- ప్రజల ప్రాణాలతో రేస్ గేమ్
- పోటీపడి మరి నేనంటే నేనని ముందుకు దూసుకుపోతున్న ఎలక్ట్రానిక్ ఆర్టిసి
- పట్టణాల పరిధిలో ఉన్న ఇరుకు రోడ్లను చూస్తూ కూడా అదే దూకుడు
- ఆగని ఎలక్ట్రానిక్ బస్సు అసలేంటో అంత తొందర





**(తెలంగాణ దినపత్రిక ప్రతినిధి )11-07-2025 :**జగిత్యాల నుడి కరీంనగర్ నగర్ రహదారి చాలా ఇరుకుగా ఒక పెద్ద వాహనం పోతే ఇంకో వాహనానికి సైడ్ కొట్టెంత స్పెస్ లేకుండా ఉంటుంది ఈ చిన్న చిన్న రోడ్లని దృష్టిలో పెట్టుకోకుండా తమ ఇష్ట రాజ్యాంగ ఎటు పడితే అటు ఎక్కడ పడితే అక్కడ ఒకరినిమించి మరొక బస్సు ఓవర్ టేక్ చేస్తూ వెనకాల వచ్చే వాహనాల యాక్సిడెంట్ కు కారణమవుతున్నారు ముక్యంగా ఎలక్ట్రికాల్ బస్సుల దూకుడికి బ్రేకులే లేవు ఆర్టిసి బస్సులో ప్రయాణం సురక్షితం అనే పదం పక్కన వచ్చే వాహనదారులకు శాపంగా ఎన్నో కుటుంబలకు ఆవేదన మిగిలేలా చేస్తున్నాయి మీరు క్షేమంగా వెళ్లడం కాదు మమ్ములని కూడా క్షేమ%శీ%గా వెళ్లానివండి అని వాహనదారులు బోరు మంటూన్నారు.
బస్సులో ఉన్న వారి బాధ్యత తో పాటు జరా మా ప్రాణాల బాధ్యత కూడా అలోచించి ముందుకు సాగాలని ఆర్టిసి కి నేటిజన్లు విన్నవించుకుంటున్నారు

# మేడిగడ్డకు భారీ వరద

**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో ప్రాణహిత నది పరవళ్లు తొక్కుతోంది. దీంతో గోదావరి నది నిండుకుండలా ప్రవహిస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద గురువారం సాయంత్రం 6.65 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో 85 గేట్లను ఎత్తి అంతే నీటిని వదులుతున్నారు. కాళేశ్వరం వద్ద గోదావరి 10.6 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం గోదావరి నీటి మట్టం 25.8 అడుగులకు చేరింది. గద్వాల జిల్లాలో కృష్ణా నదిపై ఉన్న జూరాల జలాశయానికి 1.07 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. 12 గేట్లు ఎత్తి, విద్యుత్ ఉత్పత్తి చేస్తూ, కాల్వల ద్వారా 1.13 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. 9 టీఎంసీల సామర్థ్యానికిగాను ప్రాజెక్టులో 7.4 టీఎంసీల నీరు ఉంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు 1.75 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. మూడు గేట్లను పది ఫీట్ల మేర ఎత్తడంతో పాటు విద్యుదుత్పత్తి చేస్తూ, పోతిరెడ్డిపాడు, ఎంజీకేఎల్ఐ ద్వారా 1,70,347 క్యూసెక్కులను వదులుతున్నారు. ప్రాజెక్టులో 203.4 టీఎంసీల నీరు ఉంది. నాగార్జున సాగర్‌కు 1,20,191 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. వరద ఇలాగే కొనసాగితే శుక్రవారం సాయంత్రం ప్రాజెక్టు నీటి మట్టం (546 అడుగులు)



గేట్లనజూరాల జలాశయాం తాకనుంది. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు(312టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 541.20 అడుగులు(190.8 టీఎంసీలు)గా ఉంది. ఎడమ కాల్వ ద్వారా 3,202 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,500 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4,204 క్యూసెక్కులు.. మొత్తంగా 8,906 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కృష్ణాకు వరద పోటెత్తుతుండటంతో ఆ నదిపై ఉన్న జలవిద్యుత్ కేంద్రాల్లో గురువారం 26 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది.ఆదిలాబాద్ జిల్లాలో జోరు వాన..ఆదిలాబాద్ జిల్లాలో నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం ముసురు వాన పడింది. అత్యధికంగా భీంపూర్ మండలంలో 76.8 మి.మీ, జైనథ్‌లో 76.1, సాత్నాలలో 68.3, ఇంద్రవెల్లిలో 52.1, బోరజ్‌లో 51.0, నార్నూర్‌లో 47.4, బేలలో 45.4, ఆదిలాబాద్ అర్బన్‌లో 38.5 మి.మీ వర్షం కురిసింది. గాదిగూడ మండలంలో ఖడ్కి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాణహితకు వరద పోటెత్తడంతో నది సరిహద్దున ఉన్న సిర్పూర్(టి), కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, పెంచికల్‌పేట, దహెగాం మండలాల్లో బ్యాక్‌వాటర్ ముంచెత్తడంతో వాగులు, ఒర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో బెజ్జూరు మండలంలోని 11 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రాణహిత తీరంలో సుమారు 1,500 ఎకరాల్లో పత్తి, ఇతర పంటలు నీట మునిగాయి. కుమరంభీం ప్రాజెక్టులోకి 850 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో రెండు గేట్లు ఎత్తి 880 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

# చంగూర్ బాబా అకౌంట్లలో 106 కోట్లు దర్యాప్తు చేపడుతున్న ఈడీ

**లక్నో:** జమాలుద్దీన్ అలియాస్ చంగూర్ బాబాపై .. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. అక్రమంగా మత మార్పిడు లకు పాల్పడినట్లు చంగూర్ బాబాపై ఆరోపణలు ఉన్నాయి. విదేశీ నిధులను కూడా భారీగా సేకరించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్ర దేశ్‌కు చెందిన యాంటీ టెర్రర్ స్క్వాడ్ 2024లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. చంగూర్ బాబాను కరీముల్లా షా అని కూడా పిలుస్తున్నారు. బలరాంపూర్‌లో ఉన్న చాంద్ ఔలియా దర్గాలో అధిక సంఖ్యలో మతమార్పిడులకు పాల్పడినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి.సైకాలజికల్ వ్యూహాలు, మతపరమైన చర్చలు, విదేశీ నిధులతో .. ఆర్థికంగా వెనుకబడిన వారిని మార్చే ప్రయత్నం చేశాడు. ఎక్కువగా ఎస్సీలను ఇస్లాంలోకి మళ్లించినట్లు తెలుస్తోంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈడీ దర్యాప్తు మొదలుపెట్టింది. చంగూర్ బాబాతో పాటు అతని అనుచరులకు చెందిన 40 బ్యాంకు అకౌంట్లలో 106 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఎక్కువ శాతం డబ్బు పశ్చిమాసియా నుంచి అందినట్లు తెలుస్తోంది.చంగూర్ బాబా, నీతూ అలియాస్ నస్రీన్‌ను.. జూలై 5వ తేదీన లక్నోలో ఏటీఎస్ అదికారులు అరెస్టు చేశారు.

# భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా

**పహల్గాం:** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సమయంలో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో భారత్‌వైపు భారీగా నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా అని సివాల్ విసిరారు.చెన్నైలో జరిగిన ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవ కార్యక్రమంలో అజిత్ ధోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 23 నిమిషాల పాటూ జరిగిన ఈ ఆపరేషన్‌లో సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసినట్లు చెప్పారు. అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని.. నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించినట్లు వివరించారు.'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పాక్ అలా దాడి చేసింది. ఇంత నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది. కానీ భారత్‌కు ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నష్టం జరగలేదు. ఏ ఒక్కటీ ధ్వంసం కాలేదు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా..? దాడి తర్వాత పాక్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి.

# నానో ఎరువులతో మెరుగైన దిగుబడి : ఇఫ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్

**అనంతగిరి, జులై 11 :** నానో ఎరువుల వినియోగంతో మెరుగైన దిగుబడి సాధించవచ్చునని ఇఫ్కో సూర్యాపేట జిల్లా మేనేజర్ ఏ.వెకటేశ్, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లికి చెందిన శాస్త్రవేత్త కిరణ్, ఎంఈ మార్క్‌ఫెడ్ దేవేందర్ అన్నారు. అనంతగిరి మండల కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీ వినియోగంపై శుక్రవారం మునగాల, హుజూర్‌నగర్, మేళ్లచెర్వు, కోదాడ బ్రాంచ్‌ల సెక్రటరీలు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత దేశానికి గర్వకారణం అన్నారు.సత్వర ప్రయోజనం నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, నానో యూరియాను ఎలా ఉపయోగించాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నా రు. నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, అధిక దిగుబడి సాధ్యమౌతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఏఓ అందె సతీశ్ పాల్గొన్నారు.

# పట్టణంలో డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తే అధికారులపై చర్యలు : కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్ నగర్ జిల్లా :** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఏ ఒక్క డెంగ్యూ కేసు నమోదైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి హెచ్చరించారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రతిరోజు ఓపీ రోగులు ఎంతమంది వస్తున్నారు. వివరాలు డాక్టర్ శరత్ చంద్రను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించి ఇంటి సమీపంలో విపరీతంగా మొక్కలు, చెత్తచెదారాలు ఉండటంతో కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే సంబంధిత ఇంటి యాజ మాన్లతో మాట్లాడి వారి ప్రాంగణంలో ముళ్ళ చెట్లను,పొదలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కాలంలో పర్యటించి డ్రైనేజీలో చెత్తాచెదారం పారవేయవద్దని ఇంటి యజమానులకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా



పాల్గొనాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండటంపై ఆగ్రహం మీనుగువాని పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 29 మంది విద్యార్థులు ఉండటంపై పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, ఒకే గది ఉండడంతో చాలామంది విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతు న్నారని వివరించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు వెంటనే పూర్తి అయ్యే విధంగాచర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం మండల పరిధిలోని డోకూర్ గ్రామ సమీపంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలి ంచారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఉన్నారు.

# ఒక్కసారిగా పోలీస్ స్టేషన్‌కు 70 మంది విద్యార్థులు



**సూర్యాపేట జిల్లా :** సాధారణంగా నేరాలు , గొడవలు జరిగితే పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతారు. సమస్యల సాధన కోసం పాఠశాల విద్యార్థులు నిరసన ప్రదర్శనలు చేస్తారు. అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తారు. కానీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లే సమస్యలు పాఠశాల విద్యార్థులకు ఉండవు. కానీ ఇక్కడి విద్యార్థులు మాత్రం పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కారు. తమ సమస్యపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ విద్యార్థులకు వచ్చిన సమస్య ఏంటి. ఎవరిపై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారో.. తెలుసుకోవాలంటే ఏ స్టోరీ చదవాల్సిందే.ఆత్మకూరులో సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఉంది. ఈ హాస్టల్‌లో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5 నుంచి 10 తరగతి చదువుకునే 70 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు సరిపడ భోజనాన్ని హాస్టల్ సిబ్బంది సిద్ధం చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని రోజులుగా హాస్టల్ సిబ్బంది కేవలం 50 మంది విద్యార్థులకు సరిపడే భోజనాలు మాత్రమే సిద్ధం చేస్తున్నారు. దీంతో పాఠశాల నుంచి త్వరగా వచ్చిన మొదటి 50 మంది విద్యార్థులకు మాత్రమే భోజనం సరిపోతోంది. మిగిలిన 20 మంది విద్యార్థులు భోజనం లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులకు ఏం చేయాలో అర్థం కాలేదు. చివరికి హాస్టల్ వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకుపోయే ప్రయత్నం చేశారు. అయినా హాస్టల్లోనే 70 మంది విద్యార్థులకు సరిపడా భోజనం మాత్రం సిబ్బంది వండడం లేదు. దీనిపై తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు సిబ్బందిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా మాట్లాడారు. హాస్టల్ వార్డెన్ రవికుమార్‌ను సంప్రదించే ప్రయత్నం చేశారు. ఆయన అందుబాటులోకి రాకపోవడంతో విసిగిపోయి హాస్టల్‌లో భోజనం పెట్టకపోవడంతో హాస్టల్ విద్యార్థులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు.హాస్టల్‌లో తమకు సరిపడా భోజనం పెట్టడం లేదంటూ వార్డెన్ రవికుమార్‌పై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థులతో కలిసి హాస్టల్‌కు వెళ్లారు. హాస్టల్ పరిస్థితిని పరిశీలించిన ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థుల ఫిర్యాదును వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసుల సమాచారంతో హాస్టల్‌కు చేరుకున్న వార్డెన్.. విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశాడు. అయితే వార్డెన్ స్థానికంగా అందుబాటులో ఉండకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని విద్యార్థులు స్పష్టం చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై, హాస్టల్ వార్డెన్‌పై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పోలీసులు వార్డెన్‌ను హెచ్చరించారు.ఈ ఘటనపై విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దయారాణి తెలిపారు విద్యార్థులు కడుపు నింపుకోవడానికి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి, హాస్టల్ వార్డెన్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. భోజన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత గల అధికారులు, నిర్లక్ష్యం వహిస్తే, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉంటూ విద్యార్థుల బాధ్యత చూడాల్సిన వార్డెన్‌పై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించి , హాస్టల్ నిర్వహణలో పారదర్శకతను, బాధ్యతాయుతమైన విధానాలను తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఫ్రీడమ్ ఫైటర్స్‌ను ఉగ్రవాదులుగా బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

**పశ్చిమబెంగాల్ :** రాష్ట్రంలోని ఓ ప్రభుత్వ యూనివర్సిటీ నిర్వహించిన పరీక్షల్లో హిస్టరీ ప్రశ్న పత్రంలో ఫ్రీడమ్ ఫైటర్స్‌ను అవమానించేలా ఓ ప్రశ్న అడిగారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆ ప్రశ్నలో ఉగ్రవాదులు గా పేర్కొన్నారు. దీనిపై బెంగాల్‌లోని ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. తృణమూల్ సర్కారు ఫ్రీడమ్ ఫైటర్స్‌ను అవమానిం చిందని బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేంధు అధికారిమండిపడ్డారు.పశ్చిమ మిడ్నాపూర్‌లోని విద్యాసాగర్ యూనివర్సిటీ మరోసారి స్వాతంత్ర్య సమరయోధులను అవమానించేలా ప్రశ్న ఇచ్చిందని సువేందు విమర్శించారు. ఈ మేరకు ఆ ప్రశ్నపత్రాన్ని ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో.. 'స్వాతంత్ర్య సమరయోధుల దాడిలో మరణించిన ముగ్గురు మిడ్నాపూర్ జిల్లా మెజిస్ట్రేట్‌ల పేర్లను తెలుపండి' అని అడగడానికి బదులుగా.. 'తిరుగుబాటుదారుల/ఉగ్రవాదుల దాడిలో మరణించిన ముగ్గురు మిడ్నాపూర్ జిల్లా మెజిస్టేట్‌ల పేర్లను తెలుపండి' అని అడిగారు.అయితే ఈ ప్రశ్నపై యూనివర్సిటీ వీసీ దీపక్ కుమార్ కార్ స్పందించారు. టైపికల్ తప్పదం వల్ల తప్పుడు ప్రశ్న వచ్చిందని తెలిపారు. అయితే జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన విషయం కావడంతో తాము దీన్ని తేలిగ్గా తీసుకోవడం లేదని అన్నారు. ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ నుంచి తాను నివేదిక కోరానని, దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటానని చెప్పారు.

# తలలో త్రిశూలం దిగి బాలుడు మృతి

**మహారాష్ట్ర** భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ అభం శుభం తెలియని ఓ చిన్నారి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తమ్ముడు, మరదలు గొడవ పడుతుండటంతో అడ్డుకోవడానికి వచ్చిన బావపైకి మరదలు త్రిశూలం విసిరింది. ఆ త్రిశూలం తలలో గుచ్చుకుని బావ కొడుకు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మహారాష్ట్ర లోని అహ్మద్‌నగర్ జిల్లా లో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. అహ్మద్‌నగర్ జిల్లాలోని కేడ్‌గావ్ గ్రామం అంబెగావ్ రిహాబిలిటేషన్ కాలనీకి చెందిన సచిన్ మెంగ్వాడే, పల్లవి



మెంగ్వాడే ఇద్దరూ భార్యాభర్తలు. గురువారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవను ఆపేందుకు సచిన్ మెంగ్వాడే అన్న నితిన్ మెంగ్వాడే, అతడి భార్య భాగ్యశ్రీ ప్రయత్నించారు. ఈ క్రమంలో అప్పటికే ఆగ్రహంతో ఊగిపోతున్న పల్లవి మెంగ్వాడే తన బావ నితిన్ మెంగ్వాడే పైకి త్రిశూలం విసిరింది.దాంతో ఆ త్రిశూలం నుంచి తప్పించుకునేందుకు నితిన్ మెంగ్వాడే పక్కకు జరిగాడు. అయితే నితిన్ వెనుకాలే తన తల్లి భాగ్యశ్రీ చంకలో ఉన్న 11 నెలల బాలుడు అవదూత్ మెంగ్వాడే తలలోకి ఆ త్రిశూలం దూసు కెళ్లింది.